# పల్లె వెలుగు

తెలుగు జాతీయ దిన పత్రిక

అవినీతిపై నిఘా

RNI-APTEL/2012/46499

GST No.37ACDFM5465G1Z1





ఎడిటర్: మహేష్ యాదవ్ | తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ | సంపుటి : 14 | సంచిక : 125 | ఆదివారం 04 -05 -2025 | పేజీలు : 12 | వెల - 3


## అట్టడుగున 74,530 కుటుంబాలు

- అట్టడుగున 74,530 కుటుంబాలు
- పీ4 సర్వేలో గుర్తింపు
- ప్రభుత్వం నుంచి గ్రామాలవారీగా జిల్లా అధికారులకు జాబితా
- బంగారు కుటుంబాలుగా ప్రకటించి ఆర్థికాభివృద్ధి చర్యలకు ఆదేశం




## బుగ్గమఠం భూముల్లో రుబాబు

- సర్వే జరక్కుండా పెద్దిరెడ్డి అనుచరుల దౌర్జన్యం
- మాజీ మంత్రి ఇంటి వద్ద అధికారులతో ఘర్షణ
- బైక్ తాళం లాక్కుని పోలీసుల ఎదుటే వీరంగం
- బుగ్గమఠం భూముల్లో 14.49 ఎకరాలు కబ్జా
- మఠం ఫిర్యాదుతో పెద్దిరెడ్డి సహా పలువురికి నోటీసు
- తాఖీదులకు స్పందించని మాజీ మంత్రి
- పైగా సర్వేకు వెళ్లిన అధికారులపై అరాచకం
- ఎట్టకేలకు అతికష్టం మీద సర్వే పూర్తిచేసిన వైనం





## నిండు ప్రాణాలు తీసిన నిర్లక్ష్యం

- సింహగిరిపై ప్రమాదానికి దారితీసిన కారణాలెన్నో
- ఆలయ పరిపాలనలో అనుభవం లేని అధికారికి ఇన్‌చార్జి ఈఓ బాధ్యతలు
- పనులు పూర్తికాని మార్గంలో రూ.300 క్యూలైన్
- డిప్యుటేషన్‌పై వచ్చిన దేవదాయ సిబ్బందికి విధుల కేటాయింపులో వైఫల్యం
- చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్‌ను కార్యాలయానికి పరిమితం చేసిన వైనం

- దేశంలోనే తొలి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ
- 10 వేల కోట్ల పెట్టుబడులు..
- 1.50 లక్షల ఉద్యోగాలు
- క్రియేటివ్ ల్యాండ్ ఆసియాతో ప్రభుత్వం ఒప్పందం
- ముంబై వేవ్స్ సదస్సులో ఎంవోయూపై సంతకాలు
- థీమ్ పార్క్‌లు, గ్లోబల్ సినిమా కో-ప్రొడక్షన్ జోన్‌లు
- ఏఐ ఆధారిత వర్చువల్ స్టూడియో కాంప్లెక్స్ ఏర్పాటు
- సినిమా, వినోద, పర్యాటక అభివృద్ధికి దోహదం



## రాష్ట్రానికి మరో భారీ ప్రాజెక్టు



## వైసీపీకి లిక్కర్ ఫండ్

- అందుకనుగుణంగా మద్యం పాలసీ
- డబ్బులు బాగా రావాలని జగన్ చెప్పారు
- విజయ సాయిరెడ్డి, మిథున్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి కలిసి చర్చించాం
- వ్యాపారుల్ని 12%కమీషన్ అడిగాం
- ముడుపులు ఇవ్వనివారికి ఆర్డర్ బంద్
- కొన్ని డిస్టిలరీలను లాక్కునే బాధ్యత సాయిరెడ్డి, మిథున్ రెడ్డి తీసుకున్నారు

- సిట్ కస్టడీలో రాజ్ కసిరెడ్డి వెల్లడి
- చాణక్యతో కలిపి ప్రశ్నించిన అధికారులు
- మద్యం స్కామ్‌లో నేడూ సిట్ విచారణ

'పార్టీకి బాగా ఫండ్ వచ్చేలా లిక్కర్ పాలసీ రూపొందించాలని జగన్ రెడ్డి ఆదేశించారు. విజయసాయి రెడ్డి ఇల్లు, స్టార్ హోటళ్లు, మా ఆఫీసులో పలుమార్లు సమావేశమై అందుకు అనుగుణంగా పాలసీ రూపొందించాం. సాయిరెడ్డి, మిథున్ రెడ్డి, శ్రీధర్ రెడ్డి కలిసి చర్చలు జరిపాం. కమీషన్ల పర్సెంటేజీపైనా చర్చించి డిస్టిలరీలకు చెప్పేశాం' అని వేల కోట్ల మద్యం స్కాంలో ప్రధాన నిందితుడు కసిరెడ్డి రాజశేఖర్ రెడ్డి సిట్ విచారణలో సంచలన విషయాలు వెల్లడించినట్లు




## క్వాంటమ్ తో కొత్త శకం

- దేశంలో తొలి క్వాంటమ్ వ్యాలీ అమరావతిలోనే
- అతిపెద్ద, అత్యాధునిక ఐబీఎం సిస్టం-2 ఏర్పాటు
- టెక్ వరల్డ్‌లో సంచలనంగా ప్రభుత్వ ఒప్పందం
- రాష్ట్రంవైపు అంతర్జాతీయ టెక్ నిపుణుల చూపు
- నాలెడ్జ్ ఎకానమీకి కేరాఫ్‌గా మారనున్న ఏపీ రాజధాని
- 10 వేల కోట్ల నుంచి 15 వేల కోట్ల దాకా పెట్టుబడులు
- క్వాంటమ్ టెక్నాలజీతో ప్రయోజనాలెన్నో..
- అత్యంత వేగంగా సమాచారం, డేటా విశ్లేషణ

క్వాంటమ్ టెక్నాలజీతో త్వరలో మరో సాంకేతిక విప్లవం రాబోతోంది. దేశంలో ఆ టెక్నాలజీకి అమరావతి తొలి వేదిక కాబోతోంది. శుక్రవారం అమరావతి పనుల పునఃప్రారంభ సమయంలోనే దీనికి కూడా ముందడుగు పడింది. 2026 జనవరి ఒకటో తేదీన క్వాంటమ్ వ్యాలీని ప్రారంభించేందుకు ప్రపంచ టెక్ దిగ్గజాలు ఐబీఎం, టీసీఎస్‌తో పాటు ఇంజనీరింగ్ దిగ్గజం ఎల్అండ్‌టీతో రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. అత్యాధునిక 156 క్యూబిట్ హెరాన్ క్వాంటమ్ ప్రాసెసర్ కలిగిన అతిభారీ క్వాంటమ్ సిస్టమ్ 2ను దేశంలోనే తొలిసారిగా ఐబీఎం సంస్థ అమరావతిలో ఏర్పాటు చేయబోతోంది. దీంతో నాలెడ్జి ఎకానమీకి కేరాఫ్ గా అమరావతి మారబోతోందంటూ విశ్లేషణలు వెలువడ్డాయి. విజ్ఞాన, వాణిజ్య కేంద్రంగా అమరావతి క్వాంటమ్ వ్యాలీ రూపుదిద్దుకోబోదని టెక్ పండితులు భావిస్తున్నారు. రూ.10వేల కోట్ల నుంచి రూ.15వేల కోట్ల వరకు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందని లెక్కలు వేస్తున్నారు. ఒకప్పుడు హైదరాబాద్‌లో జీనోమ్ వ్యాలీకి రూపకల్పన

# క్వాంటమ్ తో కొత్త శకం

చేసిన చంద్రబాబు... ఇప్పుడు క్వాంటమ్ వ్యాలీతో అమరావతిని కొత్త 'టెక్' రెక్కలు తొడుగుతున్నారని పేర్కొంటున్నారు. అమరావతి క్వాంటమ్ వ్యాలీ డిజైన్ ప్రత్యేకంగా ఉండబోతోందని రాష్ట్ర ఐటీ శాఖ ఉన్నతాధికారులు వివరించారు.

**క్వాంటమ్ టెక్నాలజీ అంటే..** భౌతిక శాస్త్ర ప్రకారం క్వాంటమ్ అంటే అతి సూక్ష్మ పరిమాణం. క్వాంటమ్ ఫిజిక్స్‌లో ఉన్న సిద్ధాంతాలు, లక్షణాలు ఉపయోగించి రూపొందించిన ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం క్వాంటమ్ కంప్యూటింగ్ టెక్నాలజీ. సాంకేతిక విప్లవంలో క్వాంటమ్ కంప్యూటింగ్ ఇప్పుడిప్పుడే తొలి అడుగులు వేస్తోంది. అభివ ృద్ధి చెందుతున్న ఈ టెక్నాలజీ భవిష్యత్‌లో అద్భుతాలు స ృష్టించబోతోంది. అత్యంత శక్తివంతమైన ప్రస్తుత కంప్యూటర్ల సామర్థ్యానికి మించి క్వాంటమ్ టెక్నాలజీ కంప్యూటర్లు పనిచేస్తాయి. సంప్రదాయ కంప్యూటర్లు పరిష్కరించలేని సంక్లిష్ట సమస్యలను క్వాంటమ్ మెకానిక్స్‌ను ఉపయోగించి పరిష్కరించవచ్చు. క్వాంటమ్ కంప్యూటింగ్ టెక్నాలజీలో క్వాంటమ్ హార్డ్‌వేర్, క్వాంటమ్ ఆల్గోరిథమ్స్‌తో పాటు వివిధ శ్రేణులు ఉంటాయి. క్వాంటమ్ ఫిజిక్స్ ప్రయోజనాలను పుణికిపుచ్చుకున్న క్వాంటమ్ కంప్యూటర్స్.... ప్రస్తుతమున్న అత్యాధునిక కంప్యూటర్లకంటే వేగంగా, సులువుగా జటిలమైన సమస్యలను పరిష్కరించగలవు. ఇవి ఎంత పెద్ద డేటా అయినా చిటికెలో విశ్లేషిస్తాయి. ఒక క్లాసికల్ కంప్యూటర్ ఏదైనా సమస్య పరిష్కరించడానికి రోజులకొద్దీ సమయం తీసుకుంటే... అదే సమస్యను క్వాంటమ్ కంప్యూటర్లు నిమిషాల్లో సాల్వ్ చేయగలవు.

**నాలుగు సూత్రాలు...** సబ్ ఆటమిక్ పార్టికల్స్ అధ్యయనాన్ని క్వాంటమ్ మెకానిక్స్ అని కూడా పిలుస్తారు. ఇది ప్రత్యేకమైన, ప్రాథమిక సహజమైన సూత్రాలను వెల్లడిస్తుంది. సూపర్ పొజిషన్, ఎన్‌టాంగిల్‌మెంట్, డీకొహెరెన్స్, ఇంటర్‌ఫియరెన్స్ అనే ముఖ్యమైన నాలుగు సూత్రాల ఆధారంగా క్వాంటమ్ కంప్యూటింగ్ పనిచేస్తుంది.

1. సూపర్ పొజిషన్: ఒక క్వాంటమ్ పార్టికల్ లేదా వ్యవస్థ ఒకే స్థితిలో ఉండటం కాకుండా, బహుళ అవకాశాల కలయిక స్థితిలో ఉంటుంది. 2. ఎన్‌టాంగిల్‌మెంట్: సాధారణ సంభావ్యత అనుమతించేవాటి కన్నా ఎన్‌టాంగిల్‌మెంట్ ప్రాసెసలో పలు క్వాంటమ్ పార్టికల్స్ అనుసంధానమై బలంగా రూపొందుతాయి. 3. డీకొహెరెన్స్: ఈ స్థితిలో క్వాంటమ్ పార్టికల్స్, సిస్టం క్షయం అయ్యి, నశించి లేదా మారి క్లాసికల్ ఫిజిక్స్ ద్వారా కొలవదగ్గ ఏక స్థితిలోకి వస్తాయి. 4. ఇంటర్‌ఫియరెన్స్: అనుసంధానమైన క్వాంటమ్ స్థితులు ఒకదానిపై ఒకటి ప్రభావం చూపుతాయి. అంతేగాక ఎక్కువ లేదా తక్కువ సంభావ్యతను నిర్మిస్తాయి.

**క్యూబిట్ అంటే..** ప్రస్తుతం మనం ఉపయోగించే క్లాసికల్ కంప్యూటర్లు 0, 1 అనే బైనరీ బిట్స్‌పై ఆధారపడి పనిచేస్తాయి. ఈ రూపంలోనే సమాచారాన్ని నిల్వ చేయడం లేదా విశ్లేషించడం చేస్తాయి. ఇక్కడ బిట్ విలువ సున్నా లేదా ఒకటి!. క్వాంటమ్ టెక్నాలజీలో ఇలాంటి బిట్‌ను క్యూబిట్ అని పిలుస్తారు. ఈ క్యూబిట్ సాధారణ బిట్‌కు భిన్నంగా ఒకే సమయంలో సున్నా లేదా ఒకటిగా వ్యవహరించగలదు. అదే విధంగా డేటాను నిల్వ చేయగలదు. సూపర్ పొజిషన్‌లో క్యూబిట్స్ అనుసంధానమైనపుడు క్వాంటమ్ టెక్నాలజీ విపరీతమైన వేగంతో పనిచేస్తుంది. ఒకేసారి రెండు క్యూబిట్లు నాలుగు రకాల సమాచారాన్ని లెక్కించగలవు. అలాగే నాలుగు క్యూబిట్లు 16 రకాల అంశాలను విశ్లేషించగలవు. అందుకే ఇది ఊహాతీమైన వేగంతో పనిచేస్తుంది. ఈ కంప్యూటర్లలో మరో విశేషం కూడా ఉంది. క్లాసికల్ కంప్యూటర్ల డేటాను క్వాంటమ్ సిస్టమ్‌లు విశ్లేషించగలవు కానీ, క్వాంటమ్ డేటాను క్లాసికల్ కంప్యూటర్లు యాక్సెస్ చేయలేవు. సమస్యలను పరిష్కరించడానికి ఈ టెక్నాలజీని అభివ ృద్ధి చేయడానికి ప్రపంచ దిగ్గజ సంస్థలు ముందుకొస్తున్నాయి. ఐబీఎం, మైక్రోసాఫ్ట్, గూగుల్, అమెజాన్ లాంటి సంస్థలు క్వాంటమ్ టెక్నాలజీపై భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి. 2035 కల్లా క్వాంటమ్ కంప్యూటింగ్ ఇండస్ట్రీ 1.3 ట్రిలియన్ డాలర్లకు చేరుతుందని అంచనా.

**మరో హైటెక్ సిటీగా అమరావతి**

బయో డైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయకుమార్ ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీతో క్వాంటమ్ వ్యాలీ ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకోవడం ప్రజారాజధాని పునఃనిర్మాణానికి శుభసూచకమని ఏపీ బయో డైవర్సిటీ బోర్డు ఛైర్మన్ నీలాయపాలెం విజయకుమార్ హర్షం వ్యక్తం చేశారు. దీంతో అమరావతి మరో హైటెక్ సిటీగా మారేందుకు అవకాశం ఉందన్నారు. శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. 2026 జనవరి నుంచి యావత్ ప్రపంచం అమరావతి వైపు చూస్తుందన్నారు. ఇప్పటికే గూగుల్, నాసా లాంటి ప్రఖ్యాత సంస్థల్లో క్వాంటమ్ కంప్యూటింగ్‌ను వినియోగిస్తున్నారని చెప్పారు. ప్రపంచవ్యాప్తంగా క్వాంటమ్ టెక్నాలజీ హబ్‌లు ఏడు మాత్రమే ఉన్నాయని, ఆసియాలో ఇంతవరకు ఆ టెక్నాలజీపై పరిశోధనే చేయలేదన్నారు. అలాంటిది దేశంలోనే తొలిసారిగా అమరావతి ద్వారా ఆసియాకు క్వాంటమ్ టెక్నాలజీని చంద్రబాబు పరిచయం చేస్తున్నారని చెప్పారు. దేశంలో ఏ సీఎం కూడా క్వాంటమ్ టెక్నాలజీపై మాట్లాడిన దాఖలాలు లేవన్నారు. దూరద ృష్టి కల సీఎం కాబట్టే చంద్రబాబు క్వాంటమ్ టెక్నాలజీపై మాట్లాడటమే కాదు రాజధానిని క్వాంటమ్ వ్యాలీగా తీర్చిదిద్దనున్నారని కొనియాడారు. 17 రాష్ట్రాల్లో 43 పరిశోధనా కేంద్రాల ద్వారా దీనిని అనుసంధానం చేస్తారని తెలిపారు. అమరావతిలో 50 ఎకరాల విస్తీర?ంలో క్వాంటమ్ వ్యాలీని ప్రారంభిస్తున్నారని వెల్లడించారు.

**క్వాంటమ్ టెక్నాలజీ ఉపయోగాలు**

విస్త ృత శ్రేణిలో క్వాంటమ్ టెక్నాలజీ వినియోగంతో వివిధ రంగాల్లో విప్లవాత్మకమైన మార్పులు వస్తాయి. ఏఐ, సైబర్ సెక్యూరిటీ, ఔషధరంగం, ఆర్థిక సేవలు, మెటీరియల్ సైన్స్ తదితర రంగాల్లో అనూహ్య పురోగతి కనిపిస్తుంది. క్లాసికల్ కంప్యూటర్ టెక్నాలజీకి లేని సామర్థ్యం దీనికి ఉండటంతో ఆప్టిమైజేషన్, క్రిప్టోగ్రఫీ, మెషీన్ లెర్నింగ్ మరింత మెరుగవుతుంది. దీనివల్ల ఏఐ పనులు మరింత వేగంగా, సమర్థవంతంగా నిర్వహించవచ్చు. క్వాంటమ్ కీ డిస్ట్రిబ్యూషన్ ద్వారా సమాచారం హ్యాక్ చేయలేని విధంగా మారుతుంది. అత్యంత భద్రంగా సమాచార నిల్వ, మార్పిడి జరుగుతుంది. అణు స్థాయిలో రసాయన చర్యలను విశ్లేషించడం ద్వారా కొత్త మందులను వేగంగా అభివ ృద్ధి చేయవచ్చు. మార్కెట్ అంచనా, పోర్ట్‌ఫోలియో ఆప్టిమైజేషన్ వంటి క్లిష్టమైన సమస్యలను వేగంగా పరిష్కరించవచ్చు. వాతావరణ మార్పులు, వాటి అంచనాలు మరింత కచ్చితంగా విశ్లేషించవచ్చు.

క్వాంటమ్ టెక్నాలజీతో విస్త ృత డేటా విశ్లేషణలో పెరిగే వేగం కారణంగా పాలనలో కూడా వేగం పెరుగుతుంది. ఉదాహరణకు.. రాష్ట్రాన్ని ఒక యూనిట్‌గా తీసుకుని ఎంతమందికి క్యాన్సర్ వ్యాధి వచ్చే అవకాశాలు ఉన్నాయి, ఎంతమందిలో రోగ నిరోధక శక్తి ఉంది అనే విషయం క్షణాల్లో తెలుసుకోవచ్చు. పంటలకు సోకే క్రిమికీటకాలు, వాటి ప్రభావం, నివారణపైనా రాష్ట్రస్థాయిలో అధ్యయనం చేసేందుకు వీలు కలుగుతుంది. భారీ బహిరంగ సభల్లో పది లక్షల మంది హాజరైనా ఒక్కొక్కరినీ గుర్తించవచ్చు. ట్రాఫిక్ నియంత్రణ కూడా సులువు అవుతుంది.

# బుగ్గమఠం భూముల్లో రుబాబు

తిరుపతిలో ఆక్రమణలకు గురైన బుగ్గమఠం భూముల సర్వేకు వెళ్లిన అధికారులపై మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుచరులు రెచ్చిపోయారు. శనివారం ఉదయం 10.45 గంటల నుంచి మధ్యాహ్నం 12.45 గంటల వరకు.. సర్వే జరిగినంత సేపూ అధికారులతో ఘర్షణ పడటమో, వారితో వాగ్వాదానికి దిగడమో చేస్తూ ఉద్రిక్త పరిస్థితులు స ృష్టించారు. పెద్దిరెడ్డి ఇంటి ఆవరణలో సర్వే జరపకుండా పలుసార్లు అడ్డుకున్నారు. సర్వే ముగించి వెనుదిరిగిన అధికారులను మరోసారి అడ్డగించి, బైక్ తాళాలు లాక్కొని దౌర్జన్యం చేశారు. సర్వే అధికారులకు రక్షణగా నిలవాల్సిన పోలీసులు ప్రేక్షక పాత్రనే పోషించారు. చివరికి డీఎస్పీ గట్టిగా ఆదేశించడంతో కదిలి ఆందోళనకారులను నియంత్రించారు. ఇక భూదందా విషయానికి వస్తే.. తిరుపతి అర్బన్ మండలం ముత్యాలరెడ్డిపల్లె ప్రాంతంలోని 261-1, 261-2, 314-1బి, 314-2, 314-3ఏ, 315-1 తదితర ఆరు సర్వే నంబర్లలో 14.49 ఎకరాల బుగ్గమఠం భూములు అన్యాక్రాంతమయ్యాయని మఠం అధికారులు గుర్తించారు. ఆక్రమణదారుల్లో మాజీ మంత్రి పెద్దిరెడ్డి కూడా ఉన్నారని గుర్తించి ఆక్రమణలు తొలగింపునకు నోటీసులు ఇచ్చారు. దానిపై మాజీ మంత్రి హైకోర్టును ఆశ్రయించారు. అప్పటి నుంచి మఠం భూముల సర్వే కోసం అధికారులు ప్రయత్నిస్తుండగా, శనివారం ఎట్టకేలకు ఆ ప్రక్రియ మొదలైంది. అంతకు మునుపే మఠం అధికారులు సర్వే కోసం మరోసారి పెద్దిరెడ్డితో పాటు మరో నలుగురికి నోటీసులు జారీచేశారు. అయితే ఆ భూములతో తనకు సంబంధం లేదని, వాటిని తన సోదరుడు ద్వారకానా?థరెడ్డి కొనుగోలు చేశారని తెలిపారు. ఈ క్రమంలో శనివారం ఉదయం 10.45 గంటలకు బుగ్గమఠం ఏసీ వెంకటేశ్వర్లు, జిల్లా దేవదాయ శాఖ ఏసీ రామక ృషా?రెడ్డి, మఠం సిబ్బంది, జిల్లా సర్వేయర్ చిట్టిబాబు, తిరుపతి అర్బన్ మండల సర్వేయర్, సిబ్బంది పెద్దిరెడ్డి ఇంటి సమీపానికి చేరుకున్నారు. పోలీసులు కూడా బందోబస్తు నిమిత్తం అక్కడే ఉన్నారు. మఠం అధికారులను చూడగానే ఆక్రమణదారులు సర్వే చేయడానికి లేదంటూ అడ్డుకున్నారు. వారం పది రోజులు ముందుగా నోటీసులు ఇవ్వకుండా ముందు రోజు సాయంత్రం నోటీసులు ఇచ్చి వెంటనే సర్వేకు ఎలా వస్తారని ప్రశ్నించారు. తమ వద్ద భూముల పత్రాలు, రిజిస్ట్రేషన్ డాక్యుమెంట్లు, మార్కెట్ ధర ప్రకారం డబ్బు చెల్లించిన రశీదులు ఉన్నాయని దబాయించారు. ఇప్పటి మార్కెట్ ధర చెప్పినా చెల్లించడానికి సిద్ధంగా ఉన్నామని, ఇవి తమ భూములని తేల్చిచెప్పారు. తమ భూముల్లోకి అడుగుపెట్టడానికి వీల్లేదంటూ అడ్డుపడ్డారు. పోలీసులు ప్రేక్షకపాత్ర వహించారు. మఠం, దేవాదాయశాఖ అధికారులు నోరు మెదపకుండా మౌనంగా ఉండిపోవడంతో ఆక్రమణదారులు రెచ్చిపోయారు.

**గంట ఆలస్యంగా..** పెద్దిరెడ్డి అనుచరులు అడ్డుపడటంతో గంట పాటు సర్వే ప్రారంభం కాలేదు. సమాచారం అందుకున్న తిరుపతి డీఎస్పీ భక్తవత్సలం ఎస్వీయూ, అలిపిరి, ఈస్ట్ సీఐలు, టాస్క్‌ఫోర్స్ బలగాలతో 11.45కు అక్కడికి చేరుకున్నారు. పోలీసులు జోక్యం చేసుకోకుండా మౌనంగా ఉండడంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. తనే స్వయంగా ఆక్రమణదారులను పక్కకు నెట్టేశారు. దీంతో పోలీసులు వారిని అదుపు చేయడంతో సర్వే ప్రారంభమైంది. రెవెన్యూ అధికారులు రోవర్ పరికరంతో సర్వే చేపట్టారు. దీనికి పదేపదే ఆక్రమణదారులు అడ్డుపడుతూ వచ్చారు. సుధహా స్కూలు సమీపంలో సర్వే నిర్వహిస్తుండగా అక్కడ కూడా అంతరాయం కలిగించారు. వెస్ట్ రైల్వే గేటు వద్ద కూడా ఆటంకం కలిగించారు. కొబ్బరి కాయల మండీ వెనుకవైపు కూడా సర్వే సిబ్బందిని అడ్డుకున్నారు. ప్రతిచోటా డీఎస్పీ, సీఐలు జోక్యం చేసుకుని వారికి పక్కకు నెట్టేసి సర్వే జరిగేలా చూశారు.

**పెద్దిరెడ్డి ఇంటి వద్ద హల్‌చల్** పెద్దిరెడ్డి నివాసానికి తూర్పు గేటు నుంచి ఆవరణలోకి ప్రవేశించేందుకు యత్నించిన మఠం, దేవదాయ, రెవెన్యూ సర్వే అధికారులు, సిబ్బందిని పెద్దిరెడ్డి అనుచరులు అడ్డుకున్నారు. తమ ఇళ్లలోకి ఎలా వస్తారని ప్రశ్నించారు. సర్వేకు ఎవరు అనుమతి ఇచ్చారు? అనుమతులు చూపండి అంటూ దబాయించారు. ఇంటికి ఇరువైపులా సర్వే చేసే సమయంలో పెద్దిరెడ్డి అనుచరులు అడ్డుపడ్డారు. పోలీసులు జోక్యం చేసుకుని వారిని అక్కడ నుంచి పంపేశారు. 12.45 గంటలకు సర్వే ముగించి అధికారులు వెనుదిరగ్గా.. బుగ్గమఠం అకౌంటెంట్ బాలాజీ బైక్‌కు అడ్డుపడ్డ ఆక్రమణదారులు బైక్ తాళాలు లాక్కున్నారు. కాగా, రూ.వందల కోట్ల విలువైన భూముల సర్వే వ్యవహారమని తెలిసినా కనీసం అర్బన్ మండల తహసీల్దారు గానీ, ఆర్డీవో గానీ అక్కడికి రాకపోవడం విమర్శలకు దారి తీసింది.

# వైసీపీకి లిక్కర్ ఫండ్

తెలిసింది. ముడుపులు ఇచ్చిన వారి లిక్కర్ ఆర్డర్ బాధ్యతలు మాజీ ఎండీ వాసుదేవ రెడ్డి (ఏ2), బేవరేజెస్ కార్పొరేషన్ ఓఎస్డీ సత్యప్రసాద్ (ఏ3)చూసుకున్నారని, ముడుపులు ఎవరికి చేరాయో తనకు తెలీదని చెప్పారు. శనివారం ప్రత్యేక దర్యాప్తు బ ృందం(సిట్) కస్టడీలో అధికారులు సుమారు 90కి పైగా ప్రశ్నలు సంధించారు. మొదట్లో రాజ్ కసిరెడ్డి(ఏ1) సరిగా సహకరించలేదు. అధికారులు ఉదయం ఏది అడిగానా.. 'లిక్కర్ స్కామ్ గురించి నాకెలా తెలుస్తుంది? నేను ఐటీ అడ్వైజర్‌గా ఉన్నాను. నాకు సంబంధం లేని వాటి గురించి మీరు అడిగితే నేను చెప్పలేను' అంటూ బుకాయించాడు. సిట్ అధికారులు కొన్ని ఆధారాలు ముందు పెట్టి ప్రశ్నించడంతో నీళ్లు నమిలిన రాజ్ కసిరెడ్డి అసలు గుట్టు విప్పాడు. 'వైసీపీ విజయం సాధించిన తర్వాత జగన్ రెడ్డి పిలిచి లిక్కర్ పాలసీ తయారు చేయాలి.. అందులో మన పార్టీకి బాగా ఫండ్ రావాలి.. సాయన్న, మిథున్‌తో మాట్లాడు అని చెప్పారు అప్పట్లో వైసీపీలో కీలకంగా ఉన్న ఆ ఇద్దరు నేతలకు ఈ విషయం చెప్పా. అప్పటికే వారికి జగన్ రెడ్డి ఆదేశాలున్నాయి. హైదరాబాద్‌లో 2019 అక్టోబరు 13న సాయిరెడ్డి ఇంట్లో ఫస్ట్ మీటింగ్ జరిపాం. మద్యం వ్యాపారులు కిక్ బ్యాక్స్ ఇస్తారని తెలిసి డిస్టిలరీల యజమానుల్ని ఒక హోటల్‌కు పిలిచి 12 శాతం ఇస్తేనే ఏపీలో మీ ప్రొడక్ట్‌ను అనుమతిస్తామని చెప్పాం. కొందరు సరే అన్నారు. మరికొందరు ఆలోచిస్తామని వెళ్లిపోయారు. స్పందన లేని మద్యం కంపెనీల సరుకు ఆర్డర్ ఆపేయాలని వాసుదేవ రెడ్డి, సత్యప్రసాద్‌కు ఆ తర్వాతి సమావేశంలో చెప్పాం. కొన్ని డిస్టిలరీలను బలవంతంగా లాక్కునే బాధ్యత విజయసాయి రెడ్డి, మిథున్ రెడ్డి తీసుకున్నారు. సజ్జల శ్రీధర్ రెడ్డి భాగస్వామి అయ్యాడు' అని మద్యం కుంభకోణంలో కర్త, కర్మ, క్రియగా భావిస్తున్న రాజ్ కసిరెడ్డి సిట్ అధికారులకు వివరించినట్లు తెలిసింది.

**ఎదురెదురుగా కూర్చోబెట్టి...** ముడుపుల డబ్బులు ఎవరు వసూలు చేశారో? ఎక్కడికి చేరాయో తనకు తెలియదని రాజ్ కసిరెడ్డి తొలుత బుకాయించాడు. పలువురు నిందితుల స్టేట్‌మెంట్లతో పాటు ఫోన్ డేటా, వసూళ్లకు ఏర్పాటు చేసుకున్న నెట్‌వర్క్, లిక్కర్ వ్యాపారులు చెప్పిన వివరాలను సిట్ అధికారులు ముందుంచారు. 'నన్ను ఇబ్బంది పెట్టొద్దు.. ఎవరు ఇచ్చారో, ఎవరికి చేరాయో నాకు తెలీదు' అంటూ కసిరెడ్డి బిక్కమొహం వేసినట్లు సమాచారం. అదే సమయంలో మరో నిందితుడు రాజ్ కసిరెడ్డి ముఖ్య అనుచరుడు బూనేటి చాణక్యను ఎదురుగా కూర్చోబెట్టి అధికారులు ప్రశ్నించారు. ఇద్దరి నుంచి పొంతన లేని సమాధానాలు వచ్చాయి. విజయసాయి రెడ్డి, అనిల్ రెడ్డి, జగన్ ఓఎస్డీకి డబ్బులు అందజేశారా అని ప్రశ్నించగా, ఇద్దరూ వేర్వేరు సమాధానం ఇచ్చినట్లు తెలిసింది. అప్పటికే సమయం పూర్తికావడంతో సిట్ అధికారులు వారిని విజయవాడ జైలుకు తరలించారు.

**నేడూ విచారణ** ఆదివారం నాడు రాజ్ కసిరెడ్డి, చాణక్యను వేర్వేరుగా, ఇద్దరిని కలిపి విచారించి మరింత కీలక సమాచారాన్ని సేకరించేందుకు అధికారులు సిద్ధమవుతున్నారు. మూడో రోజు కస్టడీలో రాజ్ కసిరెడ్డిని ఏమి అడగాలి? అతడి ముఖ్య అనుచరుడు చాణక్యను ఏం విచారించాలి? అనే దానిపై సీఐడీ ఉన్నతాధికారులు సిట్ బ ృందానికి కీలక సూచనలు చేసినట్లు తెలిసింది. అందుకు అనుగుణంగా ప్రశ్నావళి సిద్ధం చేసుకుని మరిన్ని గుట్టుమట్లు నిందితుల నోటి నుంచి రాబట్టనున్నారు. ఏసీబీ కోర్టు రాజ్ కసిరెడ్డిని వారం రోజుల పాటు కస్టడీకి ఇవ్వగా, చాణక్యను శనివారం నుంచి ఐదు రోజుల పాటు కస్టడీకి ఇచ్చింది. దీంతో శనివారం ఇద్దరిని ఒకేసారి కస్టడీకి తీసుకుని సిట్ కార్యాలయానికి తరలించారు. అంతకుముందు ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించారు. విచారణ అనంతరం ప్రభుత్వాసుపత్రిలో వైద్య పరీక్షలు చేయించి తిరిగి జైలు అధికారులకు అప్పగించారు.

# రాష్ట్రానికి మరో భారీ ప్రాజెక్టు

రాష్ట్రానికి మరో భారీ ప్రాజెక్టు రాబోతోంది. దేశంలోనే మొట్టమొదటి ట్రాన్స్‌మీడియా ఎంటర్‌టైన్‌మెంట్ సిటీని రాష్ట్రంలో ఏర్పాటు చేయనున్నారు. దీన్ని క్రియేటర్‌ల్యాండ్‌గా పిలుస్తారు. ముంబైలో జరుగుతున్న వేవ్స్ సదస్సు-2025లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, క్రియేటివ్‌ల్యాండ్ ఆసియా ఈ మేరకు ఒప్పందం చేసుకున్నాయి. శనివారం పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేశ్ ఒక ప్రకటనలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఎంవోయూ ప్రకారం క్రియేటివ్‌ల్యాండ్ ఐదారేళ్లలో రూ.8 వేల నుంచి రూ.10 వేల కోట్ల పెట్టుబడులు ఆకర్షిస్తుందని అంచనా. 1.50 లక్షల ఉద్యోగాలు వచ్చే అవకాశముంది. మంత్రి దుర్గేశ్ ప్రస్తుతం వియత్నాంలో ఉండటంతో పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి, క్రియేటివ్‌ల్యాండ్ స్టూడియోస్ వ్యవస్థాపకులు సాజన్‌రాజ్ కురుప్, హాలీవుడ్ నుంచి గ్లోబల్ అడ్వైజరీ బోర్డు ప్రతినిధులు డేవిడ్ ఉంగర్, సీఈవో ఆర్టిస్ట్స్ ఇంటర్నేషనల్, గ్లోబల్ గేట్ మేనేజింగ్ డైరెక్టర్ విలియం ఫైఫర్, నికోలస్ గ్రానాటినో ఛైర్మన్ నోవాక్వార్క్‌లు ఎంవోయూపై సంతకాలు చేశారు. ఇటీవల క్రియేటివ్‌ల్యాండ్ ఆసియా ప్రతినిధులు అమరావతి సచివాలయంలో మంత్రి దుర్గేశ్‌ను కలిసి ఈ విషయంపై చర్చించారు. అప్పుడే మంత్రి సమక్షంలో ఎంటర్‌టైన్‌మెంట్ సిటీ ఏర్పాటుకు అంగీకరించారు. సందర్శకులు లీనమయ్యేలా థీమ్ పార్క్‌లు, గేమింగ్ జోన్‌లు, గ్లోబల్ సినిమా కో-ప్రొడక్షన్ జోన్‌లు ఏర్పాటు చేయనున్నారు. యువతకు నైపుణ్యం కల్పించడానికి క్రియేటివ్‌ల్యాండ్ అకాడమీ ద్వారా ఆర్టిఫిషియల్ ఆధారిత వర్చువల్ స్టూడియో కాంప్లెక్స్‌కు రూపకల్పన చేస్తారు. ఏఐ, ఆర్ అండ్ డీ, వీఎఫ్ఎక్స్, గేమింగ్, వినోదం, టెక్, పర్యాటక రంగాల్లో 1.50 లక్షలకు పైగా ఉద్యోగాలు కల్పించేందుకు అవకాశముంది. ఉద్యోగాల స ృష్టి, నైపుణ్యాభివ ృద్ధి, పర్యాటకం, డిజిటల్ ఆవిష్కరణలను ప్రోత్సహించేందుకు ఈ ఎంవోయూ దోహదం చేస్తుందని మంత్రి దుర్గేశ్ వివరించారు. క్రియేటివ్‌ల్యాండ్ ఆసియాతో భాగస్వామ్యం రాష్ట్రంలో చలనచిత్ర, వినోద పర్యాటకం అభివ ృద్ధికి మైలురాయి వంటిదని అన్నారు. క్రియేటర్‌ల్యాండ్ ఏర్పాటు చేస్తే ప్రపంచ స్థాయి ప్రొడక్షన్ హబ్ ద్వారా వినోదంతో పాటు ఆర్థిక వ్యవస్థ మెరుగవుతుందని మంత్రి పేర్కొన్నారు. క్రియేటర్‌ల్యాండ్ ప్రాజెక్ట్ ఆవిష్కరణలతో పర్యాటక రంగానికి మరింత ప్రోత్సాహం లభిస్తుందని పర్యాటక శాఖ ఎండీ ఆమ్రపాలి తెలిపారు. ప్రపంచ స ృజనాత్మక పటంలో ఏపీ కీర్తిని పెంచడానికి దోహదం చేస్తుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంతో తాము చేతులు కలపడం వినోదం, విద్య, ఆవిష్కరణల భవిష్యత్తుకు మరింత ప్రోత్సాహం లభిస్తుందని క్రియేటివ్ ల్యాండ్ ఆసియా వ్యవస్థాపకులు సాజన్‌రాజ్ కురుప్ అన్నారు.




# అట్టడుగున 74,530 కుటుంబాలు

రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించిన పీ4 సర్వేలో అట్టడుగు స్థాయిలో జిల్లాలోని 74,530 కుటుంబాలు ఉన్నట్లు గుర్తించారు. వాటి ఆర్థికాభివ ృద్ధికి దాతల సాయంతో జిల్లా యంత్రాంగం చర్యలు చేపట్టాల్సి ఉంది. పేదరిక నిర్మూలనే ప్రధాన లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం పీ4 కార్యక్రమాన్ని చేపట్టిన విషయం విదితమే. వివిధ సామాజిక, ఆర్థిక అంశాల ఆధారంగా రాష్ట్రవ్యాప్తంగా సచివాలయం యూనిట్‌గా పీ4 సర్వేను నిర్వహించింది. అందులో మొత్తం 27 అంశాలపై ఇంటింటికీ తిరిగి వివరాలు సేకరించి వాటి ఆధారంగా ఆ కుటుంబాల ఆర్థిక స్థితిగతులను అంచనా వేశారు. అందులో అట్టడుగు స్థాయిలో ఉన్న 20శాతం కుటుంబాలను పీ4 కార్యక్రమంలో భాగంగా అభివ ృద్ధి చేయాలన్నది ప్రభుత్వ లక్ష్యం. ఉగాది పర్వదినం రోజున అమరావతిలో ఈ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్‌లు ప్రారంభించారు. పేదరికంలో అట్టడుగున ఉన్న కుటుంబాల అభివ ృద్ధి లక్ష్యంతో చేపట్టిన ఈ కార్యక్రమంలో లబ్ధిదారులైన పేద కుటుంబాలను బంగారు కుటుంబంగా, అందుకు సహకరించే దాతలను మార్గదర్శిగా నామకరణం చేశారు.

**వచ్చే ఉగాదికి పూర్తి**

ఈ ఏడాది ఆగస్టు 15 నాటికి ఒకస్థాయికి ఈ కార్యక్రమాన్ని చేర్చి వచ్చే ఏడాది ఉగాది నాటికి పూర్తిస్థాయి ఫలితాలు అందేలా చేయాలన్నది ప్రభుత్వ సంకల్పం. పీ4 సర్వే ఆధారంగా ఆయా జిల్లా, మండలం, సచివాలయం వారీగా పేదరికంలో అట్టడుగున ఉన్న కుటుంబాల జాబితాలను ప్రకటించింది.

ఆ ప్రకారం జిల్లాలో 74,530 కుటుంబాలను పీ4 కార్యక్రమం కింద ఆర్థికంగా అభివ ృద్ధి చేయాలి. అందుకు సంబంధించిన జాబితాలు జిల్లా యంత్రాంగానికి అందాయి. జిల్లాలోని 38 మండలాల్లోని సచివాలయాల పరిధిలో 5.89 లక్షల కుటుంబాలను యంత్రాంగం సర్వే చేసి ప్రభుత్వానికి నివేదించింది. ఆ ప్రకారం ఆర్థికంగా వెనుకబడి ఉన్న 20శాతం చూస్తే సుమారు లక్షా 20వేల కుటుంబాలు ఆర్థిక సహకారం అందించాలి. అయితే 74,550 కుటుంబాల జాబితాలను పంపించారు.

**గరిష'ంగా టంగుటూరు మండలంలో..** ప్రభుత్వం నుంచి సమగ్రంగా వివరాలు అందడంతో తదుపరి చర్యలపై అధికార యంత్రాంగం ద ృష్టి సారించింది. పట్టణాల్లో గరిష'ంగా ఒంగోలు అర్బన్‌లో 7,809 కుటుంబాలు అట్టడుగున ఉన్నాయి. కనిష'ంగా దర్శిలో 610 ఉన్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో చూస్తే గరిష'ంగా టంగుటూరు మండలంలో 3,037 కుటుంబాలు, కనిష'ంగా పొదిలి మండలంలో 601 కుటుం బాలు ఉన్నట్లు ప్రభుత్వం పంపిన జాబితాలో పేర్కొంది.


# నిండు ప్రాణాలు తీసిన నిర్లక్ష్యం

సింహాచలం చందనోత్సవం రోజున ప్రమాదం జరగడానికి, భక్తులకు భద్రత కల్పించడంలో వైఫల్యం చెందడానికి కారణాలు ఏమిటి?, బాధ్యులు ఎవరు? అనే దానిపై ఇప్పుడు చర్చ జరుగుతోంది. గోడ కూలి ఏడుగురు మరణించిన ఘటనపై త్రిసభ్య కమిటీ ప్రాథమిక విచారణ పూర్తిచేసింది. ఆ కమిటీ కొండపై తొలిరోజు (గురువారం) ఎనిమిది మందిని, రెండో రోజు శుక్రవారం నగరంలోని ప్రభుత్వ అతిథి గ ృహంలో 11 మందిని విచారించింది. మొత్తం 19 మందిలో 15 మంది వివిధ శాఖల అధికారులు కాగా మిగిలిన నలుగురు ప్రైవేటు వ్యక్తులు. వారిలో వైజాగ్ వలంటీర్స్ అనే స్వఛ్ఛంద సంస్థ సభ్యులు కూడా ఉన్నారు. చందనోత్సవంలో ఈ సంస్థ సభ్యులే పెద్ద సంఖ్యలో సేవలు అందించారు.

**అనుభవం లేని వ్యక్తికి బాధ్యతలు** ప్రస్తుతం సింహాచలం ఇన్‌చార్జి ఈఓగా వ్యవహరిస్తున్న కె.సుబ్బారావు రెవెన్యూ అధికారి. గత ఏడాది మే నెలలో తొలిసారిగా దేవదాయ శాఖకు డిప్యుటేషన్‌పై వచ్చారు. రాజమండ్రి రీజనల్ జాయింట్ కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఏడాదికి రూ.50 లక్షల నుంచి రూ.2 కోట్లు ఆదాయం వచ్చే ఆలయాలకు బడ్జెట్ కేటాయింపు, సిబ్బందికి సెలవులు ఇవ్వడం వంటివి ఆయన చూస్తారు. ఆయనకు ఏ ఆలయంలోను ప్రధాన ఉత్సవాలు నిర్వహించిన అనుభవం లేదు. ఆలయ పరిపాలనలో కనీస పరిజ్ఞానం లేదు. అటువంటి అధికారిని తీసుకువచ్చి సింహాచలంలో చందనోత్సవం జరుగుతున్న సమయాన ఇన్‌చార్జి ఈఓగా బాధ్యతలు అప్పగించారు. ఈ ఉత్తర్వులు ఇచ్చింది ఎవరు?, అందుకు కారణాలు ఏమిటి?...అనే దానిపై కమిటీ ఆరా తీసింది.

**పనులు పూర్తి కాని మార్గంలో రూ.300 క్యూలైన్** ఉత్సవానికి వచ్చే భక్తుల సంఖ్యను బట్టి ఏర్పాట్లు దేవస్థానం అధికారులే చేయాలి. ఏటా మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఉచిత, రూ.300, రూ.1,000, రూ.1,500 క్యూలైన్లు ఏర్పాటుచేశారు. అయితే రూ.300 క్యూలైన్ ఏటా జోడుభద్రాలు వద్ద నేరుగా పైకి ఉండే మెట్ల మీదుగా వెళుతుంది. కానీ అక్కడ ఇప్పుడు 'ప్రసాద్' పనులు జరుగుతున్నందున నేరుగా పైకి వెళ్లే అవకాశం లేదు. అందువల్ల దానిని వేరే మార్గంలోకి మళ్లించాల్సి ఉంది. కానీ ఆలయ అధికారులు ఆ పని చేయలేదు. దేవదాయ శాఖ ఇన్‌చార్జి కమిషనర్ రామచంద్రమోహన్, దేవస్థానం ఇంజనీరింగ్ అధికారులు రూ.300 క్యూలైన్‌ను అక్కడి నుంచే పక్క మెట్ల మీదుగా మళ్లించారు. ఆ ప్రాంతంలో నిర్మించిన గోడే వర్షానికి కూలిపోయింది. కమిటీ విచారణలో ఇదే విషయం తేటతెల్లమైంది.

**విధుల కేటాయింపులో వైఫల్యం** చందనోత్సవంలో సేవలు అందించానికి అటు అమలాపురం నుంచి ఇటు శ్రీకాకుళం వరకు ఉన్న ఆలయాల నుంచి వందలాది మందిని డిప్యుటేషన్‌పై సింహాచలం రప్పించారు. వారంతా చందనోత్సవానికి రెండు రోజుల ముందే ఇక్కడకు చేరుకున్నారు. అందరికీ డ్యూటీ పాయింట్లు వేశారు. అయితే అక్కడ ఎటువంటి విధులు నిర్వహించాలనే దానిపై ఎవరూ మార్గదర్శనం చేయలేదు. ఇలాంటి సందరాల్లో ఆలయ ఈఓ, చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్, విజయవాడ కమిషనర్ కార్యాలయం నుంచి వచ్చిన అధికారులు...ఓ సమావేశం ఏర్పాటు చేసి, ఆయా ఉద్యోగులకు ఎవరు ఏయే పనులు చేయాలో వివరించాలి. గతంలో అలాగే చేసేవారు. కానీ ఈసారి సమావేశం నిర్వహించలేదు. ఏ పనులు చేయాలో ఎవరికీ చెప్పలేదు. చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్ తనకు బాధ్యతలు ఏమీ ఇవ్వలేదని కార్యాలయానికే పరిమితమయ్యారు. కమిషనర్, ఈఓలు ఇద్దరూ ఉత్సవం ముందురోజు ఎవరికీ అందుబాటులో లేరు. దాంతో డిప్యుటేషన్‌పై వచ్చిన వందలాది మంది ఉద్యోగులు వారికి కేటాయించిన ప్రాంతాల్లో దిష్టిబొమ్మల్లా నిల్చోవలసి వచ్చింది. ఇది కూడా ఓ వైఫల్యంగా కమిటీ ద ృష్టికి వచ్చింది. ఎటువంటి బాధ్యతలు అప్పగించనప్పుడు చీఫ్ ఫెస్టివల్ ఆఫీసర్‌ను ఎందుకు నియమిస్తున్నట్టు? అని కూడా ప్రశ్నించినట్టు సమాచారం.



# పదవ తరగతిలో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను అభినందించిన జిల్లా కలెక్టర్





**-తల్లిదండ్రులు గర్వపడే స్థాయికి పిల్లలు ఎదగాలి**

**-జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల (ప్రతినిధి. మే 03. పల్లె వెలుగు):** పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించి రాయలసీమ జోన్ లో జిల్లాను మొదటి స్థానంలో ఉంచడానికి క ృషి చేసిన విద్యార్థులను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అభినందించారు. శనివారం కలెక్టరేట్ లోని పిజిఆర్ఎస్ హాలులో పదవ తరగతి పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను అభినందించేందుకు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కలెక్టర్ పాల్గొన్నారు. డిఈఓ జనార్ధన్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ అధికారి చింతామణి, డిసిఓ శ్రీదేవి, విద్యార్థినీవిద్యార్థులు, తల్లిదండ్రులు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఈ ఏడాది మార్చి మాసంలో జరిగిన పదవ తరగతి పరీక్షల్లో 81 శాతం ఉత్తీర?త సాధించి రాయలసీమ జోన్ లోనే జిల్లాను ప్రథమ స్థానంలో నిలబెట్టేందుకు క ృషి చేసిన విద్యార్థులను అభినందిస్తూ ప్రశంసించారు. పదవ తరగతి పరీక్షలు ఏ ఉత్సాహంతో చదివి ఉత్తీరు?లయ్యారో అదే ఉత్సాహం, తపనతో జీవితంలో ఆఖరి మెట్టు వరకు కొనసాగించాలని విద్యార్థులకు ఉద్బోధించారు. పదవ తరగతి ఉత్తీర?తతోనే మురిసిపోకుండా భవిష్యత్తులో రాబోయే పోటీ పరీక్షలలో విజయాలు సాధించేందుకు నిరంతర సాధన చేపట్టాలన్నారు. మన దేశంలో నిర్వహించే రాష్ట్ర, జాతీయ పరీక్షలపై విద్యార్థులపై అవగాహన కలిగి ఉండాలన్నారు. మీ చుట్టుపక్కల పరిసర ప్రాంతాలతో పాటు, రాష్ట్రం, దేశంలో జరుగుతున్న అన్ని అంశాలపై అవగాహన కలిగి వుంటూ ఎప్పటికప్పుడు అప్డేట్ చేసుకుంటూ ఉండాలన్నారు. పదవ తరగతిలో ఉత్తీరు?లైన విద్యార్థుల తల్లిదండ్రులు చాలా సంతోషంగా ఉన్నారని... తల్లిదండ్రులు గర్వపడే స్థాయికి పిల్లలు ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. తల్లిదండ్రులు, గురువులు చెప్పిన విషయాలు తప్పనిసరిగా వింటే ఉత్తమ ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని కలెక్టర్ చెప్పారు. పెద్దలు ఎంతో అనుభవ పూర్వకంగా చెప్పే మాటలే భవిష్యత్తులో ఉత్తమ పౌరులుగా ఎదగడానికి దోహద పడతాయని జిల్లా కలెక్టర్ విద్యార్థులకు హితవు పలికారు. పిల్లలకు అవసరమయ్యే వస్తువులు, పాఠ్యపుస్తకాలు తల్లిదండ్రులే సమకూరుస్తారని... ఆడంబర వస్తువులు కావాలని తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టవద్దని పిల్లలకు బోధించారు. జిల్లాలో ఇంకా 19 శాతం విద్యార్థులు 10వ తరగతి పరీక్షలు ఉత్తీర?త సాధించలేకపోయారని... కారణాలు విశ్లేషించుకుని త్వరలో రాబోయే సప్లిమెంటరీ పరీక్షలో పాస్ అయ్యే విధంగా చదివించి మెలకువలు నేర్పించాలని ఉపాధ్యాయులను తల్లిదండ్రులను ఈ సందర్భంగా కలెక్టర్ కోరారు. విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర?త సాధిస్తే వచ్చే ఆనందం అధికంగా ఉంటుందని ఉంటుందని అందుకు విద్యార్థులు సహకరించాలన్నారు. అనంతరం పదవ తరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాల విద్యార్థులను జిల్లా కలెక్టర్ బహుమతులను అందజేసి అభినందించారు. అదే విధంగా వారి అభ్యున్నతి కోసం క ృషి చేసిన ఉపాధ్యాయులను కూడా కలెక్టర్ శాలువాతో సత్కరించారు.

# అభివృద్ధి పనులకు భూమి పూజ చేసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి










**బనగానపల్లె. మే 03 .పల్లె వెలుగు ):** బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కాలేజీలో మౌలిక వసతుల కల్పన పునరుద్ధరణ పనులకు నేడు భూమి పూజ చేసిన రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి.బనగానపల్లె డిగ్రీ కళాశాలలో మౌలిక వసతుల కల్పనపై గత 5 ఏళ్లుగా పట్టించుకునే నాథుడే లేక విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారు.దీంతో మా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రూ. 4 కోట్ల వ్యయంతో కనీస మౌలిక సదుపాయాలు మరియు మరమ్మతులు చేపట్టి డిగ్రీ కళాశాలకు సరికొత్త రూపు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నాం.ఇప్పటికే కూటమి ప్రభుత్వంలో యువనేత విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో విద్యకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, విద్యారంగంలో విప్లవాత్మక మార్పులకు శ్రీకారం చుట్టారు..కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలోని ప్రదాన్ మంత్రి ఉఛతేర్ శిక్ష అభియాన్ పథకం కింద రూ. 4 కోట్లు నిధుల కేటాయింపులతో బనగానపల్లె ప్రభుత్వ డిగ్రీ కళాశాల మౌలిక సదుపాయాల సౌకర్యాల అభివ ృద్ధి పనులు చేపట్టనున్నాం.ముఖ్యంగా విద్యార్థులు సంఖ్యకు అనుగుణంగా తరగతి గదులు లేక ఇబ్బంది పడుతున్నారు.. దీంతో గ్రౌండ్ ఫ్లోర్ 6 గదులతో (జీం1) డిజైన్లతో ఈ నిర్మాణం చేపట్టడం జరుగుతోంది.ప్రస్తుతం టాయిలెట్లు ఉన్నప్పటికీ సరిపోకపోవడం, నీటి కొరత కూడా వేధిస్తోన్న పరిస్థితిని ద ృష్టిలో పెట్టుకుని, విద్యార్ధిని విద్యార్థులకు అదనంగా చెరో ఒక టాయిలెట్స్ నిర్మాణం చేపట్టనున్నాం.కాంపౌండ్ వాల్ లేకపోవడంతో కళాశాలలో పలుమార్లు దొంగతనాలు జరిగిన పరిస్థితి ఉన్న నేపథ్యంలో.. 500 మీటర్ల కాంపౌండ్ వాల్ నిర్మాణం కూడా చేపడుతున్నాం..డిగ్రీ కాలేజీలో మౌలిక సదుపాయాల కల్పనలో భాగంగా బిల్డింగ్ పునరుద్ధరణ పనులతో పాటు, ఫర్నీచర్ కూడా అందజేయనున్నాం.ఈ ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివ ృద్ధి పనులను సాధ్యమైనంత వేగంగా పూర్తి చేయడానికి క ృత నిశ్చయంతో ఉన్నాం.ఖచ్చితంగా వచ్చే ఏడాది సంక్రాంతి నాటికి పూర్తి చేయడమే లక్ష్యంగా పనులు చేపట్టడం జరుగుతోంది.

## యాగంటి పల్లెలో శ్రీ చౌడేశ్వరిదేవి నూతన విగ్రహా ప్రతిష్ట మహోత్సవానికి విచ్చేసిన మంత్రి బీసీ జనార్ధన్ రెడ్డి



**బనగానపల్లె. మే 03 . పల్లె వెలుగు):** బనగానపల్లెలో యాగంటి పల్లెలో శ్రీ చౌడేశ్వరి అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు, పెట్టుబడులు, మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి - బీసీ ఇందిరమ్మ దంపతులు పాల్గొన్నారు.విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమానికి యాగంటి పల్లెకు విచ్చేసిన మంత్రి దంపతులకు ఘన స్వాగతం పలికిన గ్రామస్తులు, ఆలయ నిర్వాహకులు.శ్రీ చౌడేశ్వరిదేవి అమ్మవారిని దర్శించుకుని, ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి దంపతులు.అనంతరం మంత్రి కుటుంబ సభ్యులకు.. అమ్మవారి తీర్థప్రసాదాలు అందించి.. ఆశీర్వచనం అందించిన పురోహితులు.ఈ సందర్భంగా యాగంటిపల్లి గ్రామస్తులను ఆప్యాయంగా పలకరించి మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు.



## ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి..



**ఏలూరుచీఫ్ బ్యూరో ,మే,3: పల్లె వెలుగు** జిల్లాలో ధరల నియంత్రణ కొరకు కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకోవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం స్థానిక కలెక్టరేట్ జాయింట్ కలెక్టర్ ఛాంబర్ లో జెసి పి. ధాత్రిరెడ్డి అధ్యక్షతన ధరల నియంత్రణ కమిటీ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిత్యవసర వస్తువులు, కూరగాయల ధరల నియంత్రణకు చర్యలు తీసుకోవాలన్నారు. హెూల్ సేల్ , రిటైల్ రంగంలో ధరలను విశ్లేషించాల్సిన అవసరం ఉందన్నారు. వినియోగదారులకు కూరగారయలు, నిత్యవసరాల ధరలు అందుబాటులో ఉండేలా పర్యవేక్షించాలని అధికారులకు స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరపరాల శాఖ అధికారి వై. ప్రతాప్ రెడ్డి, జిల్లా ఉద్యనవాన శాఖ అధికారి ఎస్. రామ్మోహన్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి హబీబ్ భాషా, జిల్లా వ్యవసాయ వాణిజ్య, మార్కెటింగ్ అధికారి వి. మహేంద్రనాద్, జిల్లా డిప్యూటీ కంట్రోలర్ (లీగల్ మెట్రాలజీ) అధికారి బి.వి. హరిప్రసాద్, ఎపిఎంఐపి ప్రాజెక్టు డైరెక్టర్ రవికుమార్, జిల్లా లోని రైతు బజారులోని ఎస్టేట్ అధికారులు, రైతులు, వ్యాపారస్తులు పాల్గొన్నారు.

## వీధిలైట్లను మరమ్మత్తులు చేయించాలి



**కొత్తపలి పల్లె వెలుగు** పాడైపోయి వీధిలైట్లను మరమ్మత్తు చేయించాలని గ్రామస్థుడు మహబూబ్ భాషా కోరారు. శనివారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఎంపీడీఓ మేరికి వీధిలైట్లు ఏర్పాటు చేయాలని వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల కేంద్రంలోని ముస్లీం కాలనీలో వీధిలైట్లు పాడై పడడం లేదని తెలిపారు. దీంతో రాత్రివేల. సాయంత్ర వేళలో పాములు ఇళ్లల్లోకి వస్తున్నాయని వెల్లడించారు. నేలరోజులు గడుస్తున్న, పంచాయతీ అధికారులకు ఎన్నీ సార్లు విన్నవించుకున్న కనీసం పట్టించుకోవడంలేదని తెలిపారు. ఈ సమస్యలను తీర్చాలని ఎంపీడీఓను కోరానన్నారు. స్పందించిన ఆమె సమస్య పరిష్కారానికి క ృషి చేస్తామని చెప్పారన్నారు.

## వేసవి ఉపశమనానికి తాటిముంజలు అమోఘం



**మంత్రాలయం మే02 పల్లె వెలుగు (ప్రతినిధి)** పెందలకాడే లేచి, అన్నేసి తాటికాయలను కొడవలితో కొట్టి, ముంజెలు తీసి గంపలోకేస్కొని, పల్లె బస్సెక్కి, పట్నం కొచ్చి ఇంత ఎండలో కూకొని, డజన్ నూరు రూపాయల లెక్కన అమ్ముదామంటే, 60/- కి, 70/- ఇస్తావా అని జనాలు బేరమాడితే, మాకేంది మిగిలేది? మేమేమైనా మిద్దెలు మేడలు కడ్తుండామా ఈ కాయలమ్మిన లాభాలతో! ఇది ఆమె వాదన! ఇది వాళ్ల నిత్య జీవన పోరాటం. ఇలా ఈ ఎండాకాలంలో రోజూ ఇలాంటి 42 డిగ్రీల ఎండలో , (చాలా మంది గొడుగు కూడా లేకుండా) , కూర్చొని అయినకాడికి అమ్మి, సాయంత్రం పల్లెకెడితే వాళ్లకు మిగిలేదెంత? ఇలా గంపలలో పెట్టుకొని వీధి మోటులో కూర్చొని అమ్మే వారితో , బేరం చేయకండి. మీకు వీలైనన్నే కొనండి . ఏ సీజన్లో పండే పండ్లు ఆ సీజన్లో తింటేనే శరీరానికి మంచిది. తాటిముంజెలు ఎండాకాలంలోనే లభిస్తాయి . ఇందులో మన శరీరానికి కావలసిన మినరల్స్ కూడా ఉన్నాయి. ఇదొక చలువ చేసే , ప్రక ృతి సహజమైన పానీయంతో కూడిన జెల్లీ లాంటి పండు! మిస్ చేయకండి ! ధరెంతైనా, మీకు వీలైనంతే కొనండి

## మందు కొడితే మా కన్నా గొప్పోడు లేడని ఫీలౌతారు మందు బాబులు.

**-ఆల్కహాల్ అధికంగా తీసుకునేందుకు కారణమిదే.**



**మంత్రాలయం మే03 పల్లె వెలుగు (ప్రతినిధి)** మద్యపానం మెదడులో డోపమైన్ రిలీజ్ చేస్తుంది. దీనిద్వారా ఏర్పడే ఉల్లాసమైన ప్రభావంతో రిలాక్స్ గా అనిపిస్తుంది. ఆత్మవిశ్వాసం పొందడమే కాదు జీవితం పట్ల సానుకూల అనుభూతిని పొందుతారు. దీనివల్ల తాగుడుకు బానిస అవుతారు. అయితే ఇలాంటి వ్యసన పరులను సాధారణం చేసేందుకు, మందు మాన్పించేందుకు నాల్ట్రెక్సోన్ అని పిలవబడే మాత్ర బాగా పని చేస్తుందని చెప్తున్నారు నిపుణులు. ఈపిల్ మద్యపానంతో ముడిపడి ఉన్న ఆనందం అనుభూతిని నిరోధించడం ద్వారా పనిచేస్తుంది. తాగాలనే కోరికలను తగ్గించడంలో సహాయపడుతుంది. మద్యంపై తక్కువ ఆధారపడేలా చేస్తుంది. దీంతో డ్రింకర్స్ అనారోగ్య వ్యసనం నుండి బయటపడవచ్చు. కాలక్రమేణా పూర్తిగా మానేయొచ్చు. ఆల్కహాల్ కోరికలను తగ్గించడానికి మెదడును రివైర్ చేసే మాత్ర ఒక గేమ్ఛేంజర్గా ఉంటుంది. ఎందుకంటే మితంగా లేదా ఎక్కువగా తాగే వ్యక్తులు, చేయని వారి కంటే ఎక్కువ క్యాన్సర్ ప్రమాదాన్ని ఎదుర్కొంటారు. సీడీసీ ప్రకారం. రోజుకు మూడు లేదా అంతకంటే ఎక్కువ ఆల్కహాలిక్ డ్రింక్స్ తాగడం వల్ల స్టమక్, ప్యాంక్రియాటిక్ క్యాన్సర్ వచ్చే ప్రమాదం ఉంది. మితమైన, భారీ ఆల్కహాల్ వినియోగం పెద్దప్రేగు, పురీషనాళం క్యాన్సర్ల ప్రమాదం ఉందని హెచ్చరిస్తున్నారు నిపుణులు.

## ఎవరికైనా ఒక్కసారి రెండు సార్లు కన్నా ఎక్కువ కాల్ చేయొద్దు.

**-ప్రతి ఒక్కరితో అవసరం కంటే ఎక్కువగా ఫ్రెండ్లీగా ఉండొద్దు.**

**మంత్రాలయం మే03 పల్లె వెలుగు (ప్రతినిధి)** ఎవరు అడగకపోయినా జ్ఞానం పంచొద్దు. తక్కువగా మాట్లాడండి, కొంచెం రహస్యంగా ఉండండి. మీతదుపరి అడుగు ఎవరూ ఊహించలేకుండా ఉంచండి. డబ్బు సంపాదించే విభిన్న మార్గాలను అన్వేషించండి మరియు విరివిగా డబ్బు సంపాదించండి. ఎవకైనా అవసరం కాకండి, వారి ఇష్టమైనవారిగా మారండి. ప్రతి ఒక్కరిని సంతోష పెట్టాల్సిన అవసరం లేదు. మీకు సరైంది అనిపించిన దానినే చేయండి, జనాలు ఏమన్నా సరే ఎవరైనా మీరు జీవితంలో విలువను పెంచేలా మార్పు -చేయగలిగితే, వారికి క ృతజ్ఞత చెప్పడం మరచిపోవద్దు!

## ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులకు అవార్డులు, అభినందనలు

**ఉపాధ్యాయులకు సన్మానము**




**దొర్నిపాడు మే 3 పల్లె వెలుగు** మండల కేంద్రమైన దొర్నిపాడు జడ్పీ పాఠశాలలో మార్చి ,2025 10వ తరగతి పబ్లిక్ పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన మహేశ్వరి తల్లిదండ్రులకు జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గనియాచేతులమీదుగా అవార్డులను అభినందనలు అందుకున్నారు, అదేవిధంగా కస్తూర్బా పాఠశాలలో 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో 100% ఉత్తీర?త సాధించడానికి క ృషి చేసిన ఎస్,ఓ జయమని , జడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీనివాసరావులకుకలెక్టర్ చేతులమీదుగా అవార్డు తోపాటు సన్మానం చేసినట్లువారు తెలిపారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల పట్టుదల ఉపాధ్యాయుల క ృషితో ఉత్తీర?త శాతం సాధించామన్నారు వారికి మా పాఠశాలతరపున విద్యార్థుల తరపున అభినందనలు తెలుపుతున్నామని వారన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు



## గ్రంధాలయ వారోత్సవ కార్యక్రమాలలో భాగంగా స్పోకెన్ ఇంగ్లీష్ స్టోరీస్.



**బేతంచెర్ల మే 3 ( పల్లె వెలుగు)** నంద్యాల జిల్లా బేతంచర్ల శాఖా గ్రంథాలయంలో సమ్మర్ ఒరింటేషన్ ప్రోగ్రాం భాగంలో 3-5-2025 శనివారం నాడు స్పోకెన్ ఇంగ్లీషు మరియు స్టోరీస్ చెప్పడం జరిగింది. ఇందులో గ్రంథాలయ అధికారి ఇ. మధుశేఖర్ మరియు టీచర్ క ృష? ప్రియ మరియు 22 మంది విద్యార్థులు పాల్గొనడం జరిగింది. అనంతరం వేసవి ఎండను ద ృష్టిలో ఉంచుకొని మజ్జిగ పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

## ఈ నెల 8,9 తేదీల్లో తుడా టవర్స్ వాణిజ్య గదుల వేలం క్రమపద్ధతిలో నిర్వహించండి.

### ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య



**తిరుపతి చీఫ్ బ్యూరో మే 3 పల్లె వెలుగు** మే 8,9, తేదీల్లో ఈ-వేలం ద్వారా తుడా టవర్స్ వాణిజ్య గదుల విక్రయాన్ని క్రమపద్ధతిలో నిర్వహించాలని తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. నగరంలోని అన్నమయ్య కూడలి వద్ద నిర్మాణంలో ఉన్న తుడా టవర్స్ ను శనివారం ఉదయం అధికారులతో కలసి పరిశీలించారు. ఈ సందరరేగా ఉపాధ్యక్షులు మాట్లాడుతూ తిరుపతిలోని అన్నమయ్య కూడలి వద్ద 3.60 ఎకరాల స్థలంలో %+%ం13 అంతస్తులతో ప్రతిష్టాత్మకంగా "తుడా టవర్స్" నిర్మిస్తున్నామని అన్నారు. ఇందులో నివాసయోగ్యమైన గదులకు ఈ-వేలం నిర్వహించి విక్రయించడం జరిగిందని తెలిపారు. తుడా టవర్స్ గ్రౌండ్ ఫ్లోర్ (10 గదులు), మొదటి అంతస్తు (21 గదులు)లోని వాణిజ్య గదులను మే 8, 9 తేదిలలో ఈ-వేలం ద్వారా విక్రయించనున్నామని అన్నారు. ఇందుకోసం అన్ని ఏర్పాట్లు చేశామని తెలిపారు. వాణిజ్యపు గదులు 2000 నుండి 9000 చదరపు అడుగుల విస్తీర?ముతో నగర వాణిజ్య సముదాయములకు అత్యంత అనువైనదిగా నిర్మించమని అన్నారు. వివరముల కొరకు తుడా కార్యాలయము, తుడా టవర్స్ వెబ్సైట్లు సంప్రదించాలని తెలిపారు. కమిషనర్ వెంట సూపరింటెండెంట్ ఇంజినీర్ క ృషా?రెడ్డి, ఈ.ఈ.రవీంద్ర, డి.ఈ. భాషా, ఉన్నారు.


## వీధి కుక్కల దాడిలో మృతి చెందిన బాలుడు కుటుంబానికి 5 లక్షల ఎక్స్ గ్రేషియో - డోన్ ఎంఎల్ఎ.

**బేతంచెర్ల మే 3 పల్లె వెలుగు).** బేతంచెర్ల పట్టణంలోని హనుమాన్ నగర్ రైల్వే బ్రిడ్జి సమీపంలో శుక్రవారంసయ్యద్ భాష, ఆశా దంపతుల, మూడవ కుమారుడు సయ్యద్ మోదీన్ (4సంలు ) వీధి కుక్కల దాడిలో శుక్రవారం ప్రమాదవశాత్తు గాయపడి తుది శ్వాస విడిచిన సంగతి పాఠకులకు తెలిసిన విషయమే. ఈ విషయం తెలుసుకున్న , డోన్ ఎమ్మెల్యే, కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి,టిడిపి నాయకులను, చనిపోయిన బాలుడు ఇంటి దగ్గరికి వెళ్లి విషయం తెలుసుకోవాలని ఆదేశించారు.జరిగిన సంఘటన స్థానిక టిడిపి నాయకులు ఎమ్మెల్యే కు వివరించగా, ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాశ్ రెడ్డి, వీడియో కాల్ లో మాట్లాడుతూ,మ ృతుని కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ, బాలుడు కుటుంబానికి తక్షణ సహాయం కింద 5 లక్షల రూపాయలు,బేతంచెర్ల నగర పంచాయితి కౌన్సిల్ తరఫున 2 లక్షలు, నంద్యాల జిల్లా కలెక్టర్ ప్రభుత్వం తరఫున 3 లక్షలు మొత్తం 5 లక్షల ఎక్స్ గ్రేసియా ప్రకటిస్తున్నట్లు తెలియజేశారు.

ఎమ్మెల్యే మాట్లాడుతూ, ఇటువంటి సంఘటనలు పునరావ ృతం కాకుండా,చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.స్థానిక టిడిపి నాయకులు మాట్లాడుతూ,ఎమ్మెల్యే సమయానికి అందుబాటులో లేనందున, బాధిత కుటుంబ సభ్యులతో వీడియో కాల్ మాట్లాడించడం జరిగిందని, త్వరలోనే ఎమ్మెల్యే కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి మ ృతుని కుటుంబసభ్యులనుపరామర్శించడం జరుగుతుందని వారు అన్నారు.మ ృతుని కుటుంబ సభ్యులకు,టిడిపి యువ నాయకురాలు కోట్ల చిత్రమ్మ ఆదేశాల మేరకు,క ృష? వర్ధన్ రెడ్డి ఒక వెయ్యి రూపాయలు ఆర్థిక సాయం అందజేశారు.నగర పంచాయితి కమిషనర్ హరిప్రసాద్, లేబర్ కమిషనర్ నసీర్ ఉన్నిసా బేగం టిడిపి నాయకులు, టిడిపి కౌన్సిలర్స్, మ ృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.



## చల్లా రాజగోపాల్ యాదవ్ స్వచ్ఛంధ సేవలను అభినందించిన పలువురు నాయకులు ...!



**ప్రొద్దుటూరు పల్లె వెలుగు ప్రతినిధి మే 3** ప్రొద్దుటూరు పట్టణంలో గత 3సంవత్సరాలుగా అన్నదానం తదితర స్వఛరేధ సేవలు చేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న బిసి నాయకులు చల్లా రాజగోపాల్ యాదవ్ ను అభినందించి నేడు వారి ఆధ్వర్యంలో స్థానిక మైదుకూరురోడ్డులో జరుగుతున్న అన్నదాన శిబిరం నందు అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ,తెదేపా రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి డాక్టర్ బచ్చల పుల్లయ్య , మున్సిపల్ మాజీ చైర్మన్లు ఆసం రఘురామిరెడ్డి ,వియస్ ముక్తియార్ ,తెదేపా పట్టణ అధ్యక్షుడు ఇవి సుధాకర్ రెడ్డి , నాయకులు ఆనంద భార్గవ రెడ్డి , పలువురు నాయకులు



# కలసికట్టుగా పనిచేద్దాం.. గంగజాతరను వైభవంగా నిర్వహిద్దాం.



### మే 5లోపు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి.

### కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో మే 3 పల్లె వెలుగు** తిరుపతి తాతయ్యగుంట గంగమ్మ జాతరను అంగరంగ వైభవంగా నిర్వహించేందుకు అందరూ కలసికట్టుగా పనిచేయాలని, మే 5 లోపు అన్ని ఏర్పాట్లు పక్కగా చేపట్టాలని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అధికారులను ఆదేశించారు. ఈ నెల ఆరు నుండి 14 వరకు నిర్వహించనున్న గంగజాతర ఏర్పాట్లపై టిటిడి, నగరపాలక సంస్థ, తుడా, పోలీసు, ఫైర్, హెల్త్, రెవెన్యూ, ఆర్ అండ్ బి విభాగాల అధికారులతో శనివారం సాయంత్రం కమిషనర్ సమన్వయ సమావేశం నిర్వహించారు. జాతర సందరరేగా చేయాల్సిన ఏర్పాట్లపై ఆయా విభాగాల అధికారులతో సమీక్షించారు. ఈ సందరరేగా టిటిడి అధికారులు ఆలయ పరిసరాల్లో పందిళ్ళు, పుష్పాలంకరణ, అమ్మవారికి ప్రతి రోజు పుష్పాలంకరణలు చేయాలని అన్నారు. జాతర విశిష్టతను తెలిపే సాంస్క ృతిక కళాబ ృంధాలు ఎక్కువ మంది ఉండేలా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. భక్తులు, విఐపి లు ఎలా వెళ్ళాలి అనే విధంగా ఒక రూట్ మ్యాప్ సిద్ధం చేయాలని పోలీస్, రెవెన్యూ అధికారులకు సూచించారు. ఫుట్ ఓవర్ బ్రిడ్జి, బారికేడ్లను ఆర్ అండ్ బి అధికారులు పరిశీలించాలని అన్నారు. ఆలయ ప్రాంగణం అంతా వెలుగులు ఉండేలా విద్యుత్ సరసరా చేయాలని, జనరేటర్లను కూడా అందుబాటులో ఉంచుకోవాలని విద్యుత్ అధికారులను ఆదేశించారు. నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో నీటి సరఫరా, పారిశుద్ధ్యం మెరుగ్గా చేపట్టాలని ఇంజినీరింగ్, హెల్త్ అధికారులను ఆదేశించారు. భక్తులు పొంగళ్ళు పెట్టుకునే మార్కెట్ లో అన్ని ఏర్పాట్లు చేయాలని అన్నారు. ఇందిరా మైదానంలో సాంస్క ృతిక కార్యక్రమాలకు అన్ని ఏర్పాట్లు చేయాలని తుడా అధికారులను ఆదేశించారు. భక్తుల కొరకు ప్రథమ చికిత్స కేంద్రాలు ఏర్పాటు చేయాలని ఆరోగ్య శాఖ అధికారులను ఆదేశించారు. వాహనాల పార్కింగ్ ప్రాంతాలను గుర్తించి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. ఆలయంతో పాటు పరిసర ప్రాంతాల్లో సి.సి.కెమెరాలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అందరూ వారి వారి విధులను సక్రమంగా నిర్వహించి విజయవంతం చేయాలని అన్నారు.

ఈ సమావేశంలో అదనపు కమిషనర్ చరణ్ తేజ్ రెడ్డి, సూపరింటెండెంట్ ఇంజినీర్ శ్యాంసుందర్, తుడా సూపరింటెండెంట్ ఇంజినీర్ క ృషా?రెడ్డి, ఆర్డీఓ రామ్మోహన్, డీఎస్పీలు రామక ృషా?చారి, భక్తవత్సల నాయుడు, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, డీసీపీ మహాపాత్ర, తహసీల్దార్ భాగ్యలక్ష్మి, గంగమ్మ ఆలయ ఈఓ జయకుమార్, ఈ.ఈ.లు రవీంద్ర, తులసి కుమార్, గోమతి, టిటిడి, ఆర్ అండ్ బి, ఫైర్, రెవెన్యూ తదితర విభాగాల అధికారులు పాల్గొన్నారు.



## కాళికాంబ చంద్రశేఖర స్వామి దేవస్థానం నందు అన్నదాన వితరణ కార్యక్రమాన్ని ప్రారంభించిన తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్





**నంద్యాల ప్రతినిధి:: మే 03 పల్లె వెలుగు** నంద్యాల స్థానిక గాంధీ చౌక్ లో ఉన్న శ్రీ కాళికాంబ చంద్రశేఖర్ స్వామి దేవస్థాప్రాంగణంలో కాళీమాత సేవాసమాజ ఆధ్వర్యంలో ప్రతి శుక్రవారం మధ్యాహ్నం భక్తులకు అన్న వితరణ కార్యక్రమం ఏర్పాటు చేశారు ఈ శుక్రవారం ఈ కార్యక్రమాన్ని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర యువ నాయకుడు ఎన్ఎండి ఫయాజ్ చేతులమీదుగా ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు, వాసవి జాగ ృతి ఇంటర్నేషనల్ ఉమ్మడి జిల్లాల చార్టర్ గవర్నర్ బింగుమళ్ళ శ్యాంసుందర్ గుప్త, కాళీమాత సేవా సమాజ అధ్యక్షులు ఆరవేటి వాసు, సభ్యులు విజయ్, రమేష్, తిమ్మయ్య, హరి, రామచంద్రయ్య, తెలుగుదేశం పార్టీ నాయకులు కిరణ్, ఉప్పరీ సురేష్, మల్లిపెద్ది నాగరాజు తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ మద్దతు ధరతో జొన్నలు కొనుగోలు

### -జాయింట్ కలెక్టర్ సి. విష్ణుచరణ్

**నంద్యాల ప్రతినిధి. మే 03 . పల్లె వెలుగు):**ప్రభుత్వ మద్దతు ధరతో జొన్నలు కొనుగోలు చేసే నేపథ్యంలో నంద్యాల జిల్లాలో 30 వేల టన్నుల జొన్నల కొనుగోలుకు అనుమతి వుందని జాయింట్ కలెక్టర్ సి. విష?చరణ్ అన్నారు. శనివారం కలెక్టరేట్ లోని వీడియో కానారేన్స్ హాలులో జొన్నల కొనుగోలు అంశాలపై సంబంధిత అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా జాయింట్ కలెక్టర్ సి. విష?చరణ్ మాట్లాడుతూ జిల్లాలో 30 వేల టన్నుల జొన్నల కొనుగోలుకు గాను ఇప్పటివరకు 5000 మెట్రిక్ టన్నుల జొన్నలు మాత్రమే కొనుగోలు చేయడం జరిగిందన్నారు. ఇంకా 25 వేల టన్నుల జొన్నలు కొనుగోలు చేసేందుకు అవకాశం ఉందన్నారు. రైతు సేవా కేంద్ర పరిధిలో వ్యవసాయ సిబ్బంది ద్వారా షెడ్యూలింగ్ చేసుకున్న తర్వాతనే జొన్నలు అన్లోడింగ్ కి తీసుకొచ్చేలా రైతులకు తెలియజేయాలని సంబంధిత అధికారులను సూచించారు. ఎలాంటి షెడ్యూల్ చేయకుండా జొన్నలు తీసుకొస్తే సంబంధిత రైతుల జొన్నలు కొనుగోలు చేయబడవని తెలిపారు. షెడ్యూల్ చేయించుకున్న ప్రతి రైతు తమ పత్రాలు అనగా ఆధార్, బ్యాంకు పాస్ బుక్ మరియు పొలం పాస్ బుక్ ను కచ్చితంగా తీసుకురావడంతో పాటు అపాయింట్ చేసిన ఏజెన్సీ వారికి ఇచ్చి ఆన్లైన్లో ట్రక్ షీట్ జనరేట్ చేయించుకొనేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు తమ జొన్నల వెహికల్స్ ని అన్లోడింగ్ గోడౌన్ కి తీసుకొని వచ్చి రెండు మూడు రోజులు నిరీక్షించవద్దని జేసీ తెలిపారు. రైతులెవ్వరు అపోహాలకు గురికావద్దని, నాణ్యతా ప్రమాణాల ప్రకారము ఉన్న ప్రతి రైతు జొన్నలను కొనుగోలు చేస్తామని జేసీ వివరించారు.



## శ్రీ నిమిషాంభికాదేవి అమ్మవారిని దర్శించుకున్న ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి

**నంద్యాల ప్రతినిధి. మే 03 .పల్లె వెలుగు ):**కరా?టక రాష్ట్రం బెంగళూరు - మైసూర్ నగరాల మధ్య శ్రీ రంగపట్నం మేజర్ గ్రామ పంచాయతీలో వెలసిన శ్రీ నిమిషాంభికదేవి అమ్మవారికి నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి ప్రత్యేక పూజలు చేశారు. శనివారం మైసూర్ కు వెల్లుతూ మార్గ మధ్యలో ఉన్న పురాతన, ప్రఖ్యాతిగాంచిన శ్రీ నిమిషాంబదేవి అమ్మవారి ఆలయంకు ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి చేరుకోగానే అమ్మవారి ఆలయ అధికారులు, పూజారులు స్వాగతం పలికి అమ్మవారికి విశేష పూజలు చేయించారు. అనంతరం ఆలయ మర్యాదలతో ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరిని సన్మానం చేసి తీర్థ ప్రసాదం అందించి శ్రీ నిమిషాంభ అమ్మవారి చిత్రపటం అందించారు.



# ఘనంగా ఏఐవైఎఫ్ 66వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు



**బేతంచెర్ల మే 3 పల్లె వెలుగు).** బేతంచెర్ల పట్టణంలోని సీపీఐ కార్యాలయ నందు ఏఐవైఎఫ్ 66వ ఆవిరావే దినోత్సవం వేడుకలను నిర్వహించారు ఈ కార్యక్రమానికి ఏఐవైఎఫ్ మండల నాయకులు మధు అధ్యక్షత వహిం చారు. ఏఐవైఎఫ్ మాజీ రాష్ట్ర సమితి సభ్యులు భార్గవ్ జెండా ఆవిష్కరణ చేసి మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న నరేంద్ర మోడీ ప్రభుత్వం దాదాపు 12 సంవత్సరాలు పైబడి అధికారంలో ఉన్నా అధికారంలోకి వస్తే, ప్రతి సంవత్సరం 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని దేశంలో యువతకు ఇచ్చిన మాటను గాలికి వదిలేసి, తన మిత్రులైన అంబానీ అదానిలకు ఈ దేశంలో ఉన్నటువంటి ప్రభుత్వ ఆస్తులన్నీ కట్టబెడుతున్నారని మండిపడ్డారు, రాష్ట్రంలో అధికారంలో ఉన్న తెలుగుదేశం, జనసేన, బిజెపి ప్రభుత్వం, ఎన్నికల సమయంలో యువతకు అనేక హామీలు ఇచ్చి, రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2 లక్షల 38 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తామని మాట ఇచ్చి, ఎనిమిది నెలలు గడుస్తున్న నూ,దాని ఊసే ఎత్తడం లేదని, మరోపక్క నిరుద్యోగులందరికి, నిరుద్యోగ భ ృతి ఇస్తామని, యువతకు ఎన్నికలలో ఇచ్చిన హామీలను తక్షణమే రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల అవలంబిస్తున్న నిరుద్యోగ వ్యతిరేక విధానాలపైన పోరాటాలకు యువత సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. భగత్ సింగ్ నేషనల్ ఎంప్లాయిమెంట్ గ్యారెంటీ ఆక్ట్ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఉదయ్, ఏఐవైఎఫ్ మండల నాయకులు ప్రదీప్ సాయి, సూర్య తేజ రాజు, విజయ్, నాగరాజు, మధుసూదన్, మధు, దుస్వంతు మద్దిలేటి,కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## దీర్ఘకాలిక షుగర్ వ్యాధితో బాధపడుతున్న పేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు .



**ములుగు జిల్లా ప్రతినిధి మే 3 పల్లె వెలుగు** ములుగుజిల్లా గవర్నమెంట్ హాస్పిటల్లో మంగపేట మండలం బోరునర్సాపుర్ గ్రామానికి చెందిన ఈగ ఏడుకొండలు గారి భార్య అయిన ఈగ భారతి గారు షుగర్ వ్యాధితో బాధపడుతూ కాలివేలు తీసివేయబడి చికిత్స పొందుతున్నారని తన దృష్టికి రావడంతో తన పుట్టినరోజు సందర్భంగా మాజీ గ్రంథాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్ గారి ఆధ్వర్యంలో ఈరోజు ఆ పేద కుటుంబానికి 5.000 రూపాయల ఆర్థిక సహాయం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో వారి వెంట మాజీ ఎం పీ పీ మాగ్రగాని వినయ్ కుమార్ మల్లంపల్లి మండల అధ్యక్షులు పాలెపు శ్రీనివాస్ మాజీ సర్పంచ్ సానికొమ్ము ఆదిరెడ్డి మాజీ ఎం పీ పీ సి ముడతన పెల్లి మోహన్ ములుగు మండల మాజీ ఆత్మ చైర్మన్ బుల్లెట్ ఓదెలు ములుగు మండల ఉపాధ్యక్షులు కవ్వంపల్లి బాబు మమ్మద్ గౌస్ పల్లి మాజీ ఎంపీటీసీ జన్నారపు శ్రీనివాస్ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ కార్యకర్త గజ్జి నగేష్ తదితరులు పాల్గొని వారికి ధైర్యం చెప్పి వారి బాగోగులు తెలుసుకోవడం జరిగింది

## ములుగు జిల్లా మోడల్ బస్టాండ్ నిర్మాణానికి భూమి పూజ చేయడానికి విచ్చేయుచున్న రాష్ట్ర మంత్రులుపొన్నం ప్రభాకర్ సీతక్క ..



**ములుగు జిల్లా ప్రతినిధి మే 3 పల్లె వెలుగు** ఆదివారం ఉదయం 9 గంటలకు ములుగు జిల్లా కేంద్రంలోనీ ఆధునిక మోడల్ బస్ స్టాండ్ నిర్మాణానికి భూమి పూజ చేయడానికి రాష్ట్ర రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ గారు, రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి %డ% స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి వర్యులు శ్రీమతి దనసరి అనసూయ సీతక్క గారు వస్తున్న సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడకుల అశోకన్న గారి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రం లోని గట్టమ్మ తల్లి దేవాలయం నుండి డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించనున్న సందర్భంగా వచ్చే మంత్రులకు ఘన స్వాగతం పలకాలని అనంతరం డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ లో మీటింగ్ ఏర్పాటు చేయడం జరిగింది కావున ఈ కార్యక్రమానికి మండల%శీ% లోని... జిల్లా నాయకులు, నియోజకవర్గ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు,మండల సీనియర్ నాయకులు, అన్ని అనుబంధ సంఘాల నాయకులు, తదితరులు పాల్గొని విజయవంతం చేయాలని కోరుకుంటు. మీలి పల్లెబోయిన సురేష్ యూత్ కాంగ్రెస్ జిల్లా నాయకులు

## జాతీయ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల సంస్థ ఉద్యోగ ప్రకటన



**ములుగు జిల్లా బ్యూరో : మే 3 పల్లె వెలుగు** ములుగు జిల్లాలోని ఆర్ ఏ ఎం పి ( రైసింగ్ అండ్ ఆక్సిలీరేటింగ్ అఫ్ ఎం ఎస్ ఎం ఈ పెరార్మెన్స్ ) అనేది ప్రపంచ బ్యాంక్ మద్దతుతో కూడిన ఒక కేంద్ర ప్రభుత్వ పథకం, ఇది ఎం ఎస్ ఎం ఈ (సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమలు) రంగం యొక్క పనితీరును మెరుగుపరిచేందుకు మరియు వేగవంతం చేసేందుకు ఉద్దేశించబడింది. ఈ పథకం ద్వారా,( ఎం ఎస్ ఎం ఈ )లు మార్కెట్, ఫైనాన్స్ మరియు టెక్నాలజీ అప్‌గ్రేడేషన్‌కు ప్రాప్యతను పొందడానికి సహాయపడుతుంది. ఈ స్కీం మన రాష్ట్రము లో అమలు చేయడానికి ప్రతి జిల్లా పరిశ్రమల కేంద్రం లో సంస్థాభివృద్ధి కేంద్రం ( ఈ డి సి ) ను ఏర్పాటు చేసి అందులో మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్ పోస్టులను సృష్టించడం జరిగింది. దీనిలో భాగంగా జాతీయ సూక్ష్మ, చిన్న మరియు మధ్య తరహా పరిశ్రమల సంస్థ వారు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 66 ( ప్రతి జిల్లా కు 2 (మేనేజర్, అసిస్టెంట్ మేనేజర్) పోస్టుల చొప్పున ) పోస్టులను కాంట్రాక్టు పద్ధతిన భర్తీచేయడానికి ఏప్రిల్ 11 నాడు నోటిఫికేషన్ ను జారీ చేయడమైనది. దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ 10.05.2025 నోటిఫికేషన్ మరియు విద్యార్హతల కు సంబంధించిన వివరాల కొరకు డబ్ల్యూ డబ్ల్యూ . ఎన్ ఐ ఎం ఎస్ ఎం ఈ .గవర్నమెంట్.ఇన్ వెబ్ సైట్ ను సంప్రదించగలరు. ఇట్టి విషయాన్నీ జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. శుక్రవారం ఒక ప్రకటనలో తెలియ జేయడమైనది.

## దొంగల బారిన పడకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి.... ఎస్సై వరప్రసాద్.






**రుద్రవరం ప్రతినిధి మే 03 పల్లె వెలుగు** ప్రజలు వేసవి కాలంలో అప్రమత్తంగా ఉండాలని ఎస్సై వరప్రసాద్ తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ వేసవి కాలం లో ప్రజలు ఊర్లకు వెళ్ళడం, ఆరుబయట లేదా మేడ మీద నిద్రించడం జరుగుతుంది కావున దొంగతనాలు జరిగే అవకాశం ఎక్కువగా ఉన్నందున ప్రజలు అందరూ ఇంటి లో డబ్బులు, బంగారం మరియు విలువైన వస్తువులను ఉంచకుండా బ్యాంక్ లో కానీ,మరే ఇతర చోట కానీ భద్రంగా ఉంచుకోవలెను. అలాగే దేవాలయాల్లో విలువైన వస్తువులు, హుండీ లో నగదు ఉంచకుండా ప్రతి రోజు గుడి నుండి తీసి భద్రపరుచుకోవలెను. ఇలా చేయడం వల్ల దొంగతనాలు దోపిడీల నుంచి రక్షణ ఉంటుందని ఎస్ఐ తెలిపారు

## కేంద్ర ప్రభుత్వం జనగణనలో కులగనన చేయాల నిర్ణయించడం చారిత్రాత్మకం-బీసీ సంఘం



**పాములపాడు మే 3 పల్లె వెలుగు) –** :కేంద్ర ప్రభుత్వం వచ్చే జనగణలో కులగన చేయాలని నిర?యం తీసుకోవడం పట్ల జాతీయ బీసీ సంక్షేమ సంఘం నంద్యాల జిల్లా కార్యదర్శి ఆర్ ఎస్ ఆర్ గోపాల్ హర్షం వ్యక్తం చేశారు.. 75 కోట్లకు పైగా ఉన్న బీసీ వర్గాల చిరకాల డిమాండ్ ను కేంద్రం గౌరవించినట్లుగా ఆయన పేర్కొన్నారు,. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోడీ గారికి అలాగే ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రివర్యులు మాన్యశ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, రాజ్యసభ సభ్యులు జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష?య్య గారికి ధన్యవాదాలు తెలిపారు,.. 1931 లో బ్రిటిష్ ప్రభుత్వం తీసిన లెక్కల తర్వాత నరేంద్ర మోడీ ప్రభుత్వం సాహసభ్యత నిర?యం తీసుకుందని ప్రశంసించారు. కులగనణ తర్వాత బీసీలకు చట్టసభలలో 50% రిజర్వేషన్లు కేంద్రంలో ప్రత్యేక మంత్రిత్వ శాఖ జనాభా ప్రకారం విద్య ఉద్యోగ ఉపాధి రాజకీయ రంగాలలో రిజర్వేషన్ల పెంపు వంటి నిర?యాలు కూడా తీసుకుంటారని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు... బీసీల ఆశలకు ఆశయాలకు అలాగే డిమాండ్లకు అనుగుణంగా ప్రధానమంత్రి నిర?యాలు తీసుకోవడం పట్ల హర్ష వ్యక్తం చేశారు.. బీసీలకు రిజర్వేషన్లను జనాభా గ్రూపులుగా వర్గీకరణ చేయడానికి ప్రత్యేక సంక్షేమ పథకాలు రూపకల్పన అవసరమైన కేటాయింపులు కార్యచరణ ప్రణాళిక అమలులో ముందడుగు వంటి వాటికి మార్గం స్పష్టం అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు... స్థానిక సంస్థలలో రిజర్వేషన్ల స్థానాలను కేటాయించడానికి ఉపయోగపడుతుందన్నారు.. ఇది సామాజిక న్యాయ వ్యవస్థలో ముందడుగు అవుతుందని వ్యాఖ్యానించారు దీంతో బీసీలు లెక్కలు ఎక్కువ ఖచ్చితమైన సంఖ్య తెలుపుతుందన్నారు.. దేశవ్యాప్తంగా కుల గణన జన గణన చేపట్టడం శుభపరిణామం అన్నారు విద్యార్థులకు బీసీ వర్గాల కుటుంబ బావి తరాలకు ఎంతో ఉపయుక్తంగా ఉంటుందన్నారు, నీ మీదకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలకు బీసీ సంక్షేమ సంఘం హర్షం వ్యక్తం చేశారు

## ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోండి:చంద్రశేఖర్ రెడ్డి



**హిందూపురం సత్యసాయి జిల్లా మే 3 పల్లె వెలుగు** హిందూపురం పట్టణంలో మండల విద్యాశాఖ అధికారి గంగప్పకి ఏఐఎస్బి ఆధ్వర్యంలో శనివారం వినతి పత్రం అందజేత. ఏఐఎస్బి జిల్లా అధ్యక్షులు చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ హిందూపురం పట్టణంలో ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా ముందస్తు అడ్మిషన్లు, ప్రచారాలు చేస్తున్న కార్పొరేట్, ప్రైవేటు విద్యాసంస్థలు పైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే అధిక ఫీజుల వసూలు, పాఠశాల ఆవరణలోనే పాఠ్యపుస్తకాలు, నోటుబుక్కులు యూనిఫామ్ తదితర వాటిని కొనాలని నిబంధన పెట్టి అధిక ఫీజు వసూలు చేస్తున్నా విద్యా సంస్థల పై చర్యలు తీసుకోవాలన్నారు.

## సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేసిన ఎమ్మెల్యే పరిటాల సునీత



**రాప్తాడు అనంతపురం జిల్లా మే 3 పల్లె వెలుగు ప్రతినిధి** అనంతపురం క్యాంప్ కార్యాలయంలో, రాప్తాడు నియోజకవర్గంలోని 54మంది లబ్ధిదారులకు 53 లక్షల రూపాయల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణి ఎంఎల్ఎ పరిటాల సునీత శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ పరిటాల సునీత మాట్లాడుతూ ఎన్ని ఇబ్బందులు ఉన్నా కూటమి ప్రభుత్వం పేద ప్రజలకు సహాయం చేస్తుందన్నారు.

## షాదీఖానాలో ఉచిత వైద్య శిబిరం



**పామిడి అనంతపురం జిల్లా మే 3 పల్లె వెలుగు ప్రతినిధి** హమారా ఇస్లాం డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో అభయ కిడ్నీ కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ వారి తరుపున ఉచిత వైద్య శిబిరం పామిడి షాదీ ఖానా యందు శనివారం నిర్వహించారు. ఇందులో వివిధ రోగాల వైద్యులు పాల్గొని పరీక్షలు చేశారు. దాదాపు 200 కు పైగా ప్రజలు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సబ్యులు యు. జీలన్ (అధ్యక్షుడు), కె. సాదక్ వలి (వైస్ ప్రెసిడెంట్) తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రిని కలిసిన కుప్పం టిడిపి కౌన్సిలర్లు



**చిత్తూరు జిల్లా బ్యూరో, ( పల్లె వెలుగు మే 3 :** కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని టిడిపికి చెందిన కౌన్సిలర్లు , కుప్పం మున్సిపల్ చైర్మన్ సెల్వరాజ్ లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను విజయవాడలోని శనివారం టిడిపి కార్యాలయంలో కలిశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కుప్పం అభివృద్ధికి టిడిపి నేతలు అందరూ కృషి చేయాలని సూచించారని టిడిపి నేతలు తెలిపారు. టిడిపి నేతల వెంట ప్రభుత్వ విప్ ఎమ్మెల్సీ శ్రీకాంత్ ఉన్నారు.

## మల్లారెడ్డిని అభినందించిన జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్



**బెంగుప్ప అనంతపురం జిల్లా పల్లె వెలుగు** పదో తరగతి పరీక్ష ఫలితాల్లో 550కి పైగా%అ% మార్కులు తెచ్చుకున్న ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు బెలుగుప్ప %వీజూ% మల్లారెడ్డి ఇచ్చిన మాట మేరకు విమాన ప్రయాణం చేయించిన విషయం తెలిసిందే. ఈ సందర్భంగా మల్లారెడ్డిని అనంతపురం జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్ అభినందించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఇలాంటి కార్యక్రమం చేపట్టడం గొప్పవిషయమని ప్రశంసించారు.

## కుట్టుమిషన్ల శిక్షణ కార్యక్రమాన్ని పరిశీలించిన ఎంపీడీఓ: సీ. శివ మల్లేశ్వరప్ప.



**శిరివెళ్ళ:–పల్లె వెలుగు** సిరివెళ్ల మండల కేంద్రంలోని మహమ్మదీయ పేటలో గల ప్రభుత్వ పాఠశాలలో కొనసాగుతున్న మహిళా కుట్టుమిషన్ల శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీఓ సి. శివమల్లేశ్వరప్ప శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా మొదటి విడత కుట్టుమిషన్ల శిక్షణ కార్యక్రమానికి 61 మంది ఎంపిక అయ్యారని 30 మందికి ఉదయం మరో 31 మందికి మధ్యాహ్నం నుండి కుట్టుమిషన్ల శిక్షణ ఇస్తున్నట్లు నిర్వాహకురాలు ఎంపీడీవో కు తెలిపారు. ఈ సందర్భంగా కుట్టుమిషన్ల శిక్షణ కేంద్రంలో వసతులను ఏర్పాటు చేసుకోవాలని శిక్షణ కేంద్రం యొక్క బోర్డు ఉండాలని హాజరు శాతం మరియు ఆన్లైన్ వివరాలు స్పష్టంగా ఉంటూ శిక్షణ ఇచ్చి ఉపాధి అవకాశాలను మెరుగుపరిచే విధంగా తీర్చిదిద్దాలని ఎంపీడీఓ శివమల్లేశ్వరప్ప సూచించారు.

## జిల్లా స్థాయి సభ్యులుగా శేషం.సుదర్శన్

### జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ చేతుల మీదగా నియామక పత్రం అందుకున్న శేషం సుదర్శన్



**నెల్లూరు మే 03 పల్లె వెలుగు :** జిల్లా విజిలెన్స్ అండ్ మోనిటరింగ్ వెట్టి చాకిరీ నిర్మూలన చట్టంకమిటీ సభ్యులుగా మర్రిపాడు మండలం, రాంపల్లి గ్రామానికి చెందిన శేషం సుదర్శన్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా శనివారం కలెక్టరేట్లో జిల్లా జాయింట్ కలెక్టర్ కార్తీక్ ఐఎఎస్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ మేరకు శేషం సుదర్శన్ గతంలో జిల్లా విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులుగా అనేక అంశాలు మరియు కేసులపై జిల్లా అధికారులను సమన్వయం చేసుకొని సేవలు అందించిన ఆయన మరోసారి జిల్లా విజిలెన్స్ కమిటీలో అవకాశం లభించడం విశేషం. ఈ సందర్భంగా శేషం సుదర్శన్ మాట్లాడుతూ కార్మికుల హక్కులు, బడిబాట పట్టే చిన్న పిల్లలచే వెట్టి చాకిరి చేయించే పారిశ్రామిక రంగాలు వివిధ సంస్థల్లో పనిచేస్తున్న వారిని గుర్తించి ఆ యొక్క సమస్యలను జిల్లా అన్నతస్థాయి అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేస్తానని తెలిపారు. ఈ కమిటీలో నాకు చోటు కల్పించిన జిల్లా కలెక్టర్ ఓ ఆనంద్ ఐఎఎస్ వారికి, జాయింట్ కలెక్టర్ కార్తీక్ మరియు జిల్లా ఎస్పీ కృష? కాంత్ ఐపీఎస్ వారికి అదేవిధంగా సోషల్ వెలేర్ డిడికి ధన్యవాదాలు తెలియజేశారు.

## ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థి



**చిత్తూరు జిల్లా బ్యూరో, (పల్లె వెలుగు** కుప్పం మే 3 : కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని మాంట్ ఫోర్ట్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో చదువుతున్న 1వ తరగతి విద్యార్థి ఇమ్మానుయేల్ దాస్ వార్షికోత్సవ సంవత్సర పరీక్ష ఫలితాలలో అతి ఉత్తమ ప్రతిభ కనబరిచారు. ఉత్తమ ప్రతిభ కనబరచడం పట్ల పలువురి ప్రశంసలు వెల్లువెత్తాయి. ఇమ్మానియేల్ దాస్ ను తల్లిదండ్రులు సన్మానించారు. అనంతరం విద్యార్థి ఇమ్మానియేల్ దాస్ ను విద్యాధికారులు అభినందించారు.

## పకృతి వ్యవసాయం పై ప్రజలలో అవగాహన..

**మర్రిపాడు మే 03 పల్లె వెలుగు :** నేటి సమాజంలో రైతులు వివిధ పంటలను పండించేందుకు పడే అగచాట్లు అన్నీ ఇన్నీ కాదు..రసాయనికి ఎరువులకు ఎక్కువ మక్కువ చూపుతూ.. సేంద్రియ ఎరువులను ప్రోత్సహించుటలో రైతుల యొక్క విఫలం తరచూ కనబడుతూనే ఉంది. రసాయనిక ఎరువులతో పండించే పంటలలో వచ్చే ధాన్యాలు తినటంద్వారా వచ్చే దీర్ఘ కాలిక వ్యాధులు పలు సమస్యలపై మర్రిపాడు మండలం వ్యాప్తంగా గ్రామాల వారీగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగున్నవి.. అందులో భాగంగా మర్రిపాడు మండల పరిధిలోని ఖాదర్పూర్ పంచాయతీ ఆర్.బి.కె భవనం నందు పకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అవగాహన కల్పించేందుకు విచ్చేసిన యూనిట్ ఇంచార్జ్ బాలకిషోర్ రైతులతో ముఖాముఖిగా మాట్లాడుతూ ఇదివరకు రైతులు సేంద్రియ వ్యవసాయంతో అధిక దిగుబడులను లబ్ధి పొందుతూ స్వఛమైన దినుసులను మరియు పండ్లను పండించి ఆరోగ్యకరమైన జీవనం సాగించేవారని ప్రస్తుత సమాజంలో అధిక మొత్తంలో రైతులు రసాయన ఎరువులను ప్రోత్సహిస్తూ లేని పోని రోగాలను తెచ్చుకుంటున్నారని రైతులందరూ అప్రమత్తమై సేంద్రియ, ప్రకృతి వ్యవసాయం పై అధిక దృష్టి సాధించి జీవన శైలిని మెరుగుపరుచుకునే దిశగా అడుగులు వేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐ సి ఆర్ పి కిరాయిపాటినవ్య, సర్పంచ్ అన్నవరపు కృషా? రెడ్డి, గువ్వల పెంచలరెడ్డి,గ్రామ ప్రజలు రైతులు పాల్గొన్నారు.



# పాములపాడులో ఘనంగా ప్రపంచపత్రిక దినోత్సవ వేడుకలు.





**పాములపాడు మే 3 పల్లె వెలుగు** -పాములపాడులోని, సేవా భారతి (వై ఆర్ డి ఎస్) కార్యాలయం దగ్గర ప్రపంచ పత్రికా దినోత్సవ సందరరేగా మండలంలోని విలేకరులందరికి రాయలసీమ జర్నలిస్టు వెలేరే అసోసియేషన్ (ఆర్జె డబ్ల్యూఏ) అధ్యక్షుడు కే.శ్రీనివాసులు(కందరవోలు దినపత్రిక ఎడిటర్), అసోసియేషన్ కార్యవర్గ ప్రతినిధులు దేశ పోరాటం తెలుగు దినపత్రిక ఎడిటర్-తుపాకుల.రమేష్, సీమ సింహం తెలుగు దినపత్రిక ఎడిటర్ భూపాల్, దిశ దినపత్రిక జిల్లా ఇన్చార్జ్-యమ్మని.శివన్న లు వేసవి కాలాన్ని ద ృష్టిలో ఉంచుకొని టోపీలు పంపిణీ చేయడం జరిగింది. ప్రపంచ పత్రిక దినోత్సవం సందరరేగా మాల మహానాడు రాయలసీమ అధ్యక్షుడు కలబంది.అంకన్న ఆధ్వర్యంలో ఆర్జెడబ్ల్యూఏ ప్రతినిధులు, మండల విలేకరులతో కలిసి భారీ కేకులు కట్ చేసి, ఒకరికి ఒకరు తినిపించుకొని సంబరాలు చేసుకున్నారు. అనంతరం కందనవోలు దినపత్రిక ఎడిటర్ అధ్యక్షుడు-కె.శ్రీనివాసులు, శివ సింహం దినపత్రిక భూపాల్ కు పాములపాడు మండల విలేకరులు శాలువాలు కప్పి, బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు లు ప్రధానం చేయడం జరిగింది. ఆర్ జె డబ్ల్యూఏ ప్రతినిధులు తెలుగు ప్రభ విలేకరి-బి.స్వాములు, దేశ పోరాటం తెలుగు దినపత్రిక జిల్లా ఇంచార్జ్- ఎస్.షరాద్దీన్ అలి, ప్రజాశక్తి విలేఖరి- గోవిందు, యువతరం విలేఖరి-కే.మోసే, మీ సాక్షి విలేఖరి- డి.శ్రీకాంత్, దేశ పోరాటం విలేఖరి ఎం.వెంకట రమేష్, రిపబ్లిక్ న్యూస్ విలేఖరి- ముద్రగడ.శ్రీనివాసరావు, స్మరణ న్యూస్ విలేఖరి-ఎస్.మహబూబ్ భాష, ప్రభ న్యూస్ విలేఖరి-కే. అంకన్న, ఆంధ్రజ్యోతి, సాక్షి, ఆంధ్రప్రభ, వార్త విలేఖరులందరివి సూర్య విలేఖరి షఫీ కి టోపీలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందరరేగా రాయలసీమ జర్నలిస్టు వెలేరే అసోసియేషన్ అధ్యక్షుడు %ఽ% కందనవోలు దినపత్రిక ఎడిటర్-కే.శ్రీనివాసులు, దేశ పోరాటం తెలుగు దినపత్రిక ఎడిటర్-తుపాకుల.రమేష్, సీమ సింహం దినపత్రిక ఎడిటర్-భూపాల్, సీనియర్ జర్నలిస్టులు బి.స్వాములు, ఎస్.షరాద్దీన్ అలి లు మాట్లాడుతూ ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా విలేకరులందరికీ ప్రపంచ పత్రిక దినోత్సవం శుభాకాంక్షలు పేరుపేరునా తెలియజేస్తున్నామన్నారు. ప్రజాస్వామ్యం, అతిపెద్ద ప్రజాస్వామ్యం అనే చెప్పే, చెప్పుకునే భారత దేశం పత్రికా స్వేఛ లో దారుణమైన స్థానంలో అధఃపాతళంలో ఉందన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజల గొంతు, బాధితుల గొంతు, ప్రతిపక్ష పాత్ర పత్రికలదేనన్న విషయం తెలిసిందే అయితే.2024 మే 3న జరిగిన ప్రపంచ పత్రికా స్వేచ్ఛా దినోత్సవ సమావేశంలో, ఐక్యరాజ్యసమితి విద్యా , శాస్త్రీయ మరియు సాంస్క ృతిక సంస్థ (యునెస్కో) ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ జర్నలిస్టులపై హింస పెరుగుతున్నట్లు సూచిస్తూ ఒక కొత్త నివేదికను విడుదల చేసిందన్నారు. ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ జర్నలిస్టులపై పెరుగుతున్న హింసను ఇది హైలైట్ చేసింది , గత 15 సంవత్సరాలలో 44 మంది జర్నలిస్టులు చంపబడ్డారు. ఇది ఆసియా మరియు పసిఫిక్ ప్రాంతంలో అత్యధిక హత్యల సంఖ్యను చూపిస్తుంది . ప్రపంచ పత్రికా స్వేచ్ఛాసూచిక అంటే ఏమిటి? దీని గురించి ఇది గ్లోబల్ మీడియా వాచ్డాగ్ రిపోర్టర్స్ విత్అవుట్ బోర్డర్స్ (ఆర్ఎస్ఎఫ్) విడుదల చేసే వార్షిక నివేదిక ప్రకారం.

**2024లో భారతదేశం స్కోరు:** 2023లో 161వ స్థానంలో ఉన్న భారతదేశం 2024 నాటికి 180 దేశాలలో 159వ స్థానానికి చేరుకుంది. ర్యాంకింగ్లో ఈ పైకి మార్పు ఉన్నప్పటికీ, భారతదేశం యొక్క స్కోరు 36.62 నుండి 31.28కి పడిపోయింది మరియు భద్రతా సూచిక మినహా అన్ని విభాగాలలో స్కోర్లు తగ్గాయన్నారు. ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంలో పత్రికా స్వేఛ ముప్పు పొంచి ఉందని ఆర్ఎస్ఎఫ్ తెలిపింది. జనవరి- 2024 నుండి, భారతదేశంలో 9 మంది జర్నలిస్టులు మరియు 1 మీడియా కార్యకర్త నిర్బంధించబడ్డారు. టెలికమ్యూనికేషన్స్ చట్టం 2023 , డ్రాఫ్ట్ బ్రాడ్కాస్టింగ్ సర్వీసెస్ (నియంత్రణ) బిల్లు 2023 మరియు డిజిటల్ పర్సనల్ డేటా ప్రొటెక్షన్ చట్టం 2023 వంటి అనేక చట్టాలు మీడియాను విస్త ృతంగా నియంత్రిస్తాయి మరియు వార్తలను సెన్సార్ చేస్తాయి. ఆర్థిక మరియు రాజకీయ ఒత్తిళ్లు మీడియా స్వాతంత్ర్యాన్ని పరిమితం చేస్తాయని ఈ నివేదిక హైలైట్ చేసింది.

**గ్లోబల్ స్కోర్:** 2024 నివేదికలో నార్వే, డెన్మార్క్ మరియు స్వీడన్ వరుసగా 1 , 2 మరియు 3 స్థానాలను కొనసాగించాయి . ఎరిత్రియా జాబితాలో అట్టడుగున ఉంది, సిరియా దానికంటే కొంచెం ముందుందన్నారు. పత్రికా స్వేఛకు సంకెళ్లు ప్రజాస్వామ్యానికి ప్రమాదం అని అన్నారు 1993 నుంచి ప్రతియేటా మే-3 వ తేదీన ఐక్యరాజ్య సమితి అనుబంధ సంస్థ యునెస్కో "ప్రపంచ పత్రికా స్వేఛదినోత్సవం (వరల్డ్ పిరెస్ ఫ్రీడం డే)" నిర్వహిస్తున్నదన్నారు. 1991లో పత్రికా స్వేచ్ఛ, స్వాతంత్ర్యం, బహువచన పత్రికారంగం కోసం "విండ్హక్ డిక్లరేషన్" చేసిన సందరానికి గుర్తుగా ఈ రోజున నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందన్నారు. పత్రికారంగ సంక్లిష్ట సమస్యలు, జర్నలిస్టులను ఏకతాటిపైకి తీసుకురావడం, పత్రికారంగానికి చెందిన పాలసీలు తీసుకురావడం, మీడియా వ్యక్తులు, పౌర సమాజ పాత్రలను చర్చించడానికి ఈ వేదికలను వినియోగించడం జరుగుతోందన్నారు. క ృత్రిమ మేధ కొత్త పుంతలు తొక్కడంతో పత్రికా స్వేఛ, ప్రజాస్వామ్య విలువలు కూడా ప్రభావితం కావడం చూస్తున్నాం. ఇదే వేదికగా విధి నిర్వహణలో అమరత్వం పొందిన జర్నలిస్టుల సేవలను గుర్తు చేసుకోవడం, పత్రికా స్వేఛకాపాడటంలో ప్రభుత్వాల పాత్రను గుర్తు చేయడం కూడా జరుగుతుందన్నారు.ప్రపంచ పత్రికా స్వేఛదినోత్సవం-2025 ఇతివ ృత్తంగా "డిజిటల్ యుగంలో రిపోర్టింగ్ : పత్రికా స్వేఛపై ఏఐ ప్రభావం" అనబడే అంశాన్ని తీసుకొని అవగాహన కల్పిస్తున్నదన్నారు. నవ్య సాంకేతిక విప్లవ తుఫానులో జర్నలిస్టుల విధులు కూడా పునర్నిర్వచించబడడం, అన్వేషణాత్మక రిపోర్టింగ్లో కొత్తదారులు తెరుచుకోవడం, సమాచారం సులభంగా అందుబాటులోకి రావడం, నిజనిర్ధారణకు నవ్య మార్గాలు ఏర్పడడం, బహు భాషల సమాచారం అందుబాటులోకి రావడం కనిపిస్తున్నదన్నారు. డాటా విశ్లేషణ తేలిక కావడం లాంటి ప్రధాన ప్రయోజనాలే కాకుండా ఏఐతో తప్పుడు సమాచారాలు, సమాచారం అందకపోవడం, డీప్ఫేక్ టెక్నాలజీ తిప్పలు లాంటివి కూడా ఉన్నాయి. పక్షపాత సమాచారం, జర్నలిస్టులపై నిఘా పెరగడం, పని సమానమైన వేతనాలు అందకపోవడం, ప్రింట్ ఎలక్ట్రానిక్ మీడియా స్వార్థపర రాజకీయ నాయకుల చేతుల్లోకి వెళ్లడం, పత్రికా రంగ విలువలు పలుచబడడం ఈ దశాబ్దకాలంగా పెరిగిందన్నారు. ఎల్లో జర్నలిజం పురుడు పోసుకోవడం, జర్నలిస్టులపై హత్యాప్రయత్నాలు జరగడం, విలేకరుల కలం నోళ్లు నొక్కడం, జర్నలిజంలో రాజకీయాలు ప్రవేశించడం లాంటి అవలక్షణాలు కూడా ఈ కాలంలోనే బాగా పుట్టుకొచ్చాయి.పెట్టుబడిదారులు సైతం మీడియాలోకి ప్రవేశించడం అతిపెద్ద సమస్యగా పరిణమించిందన్నారు. ఇలాంటి ధోరణులు, సమస్యల మధ్య పత్రికా స్వేఛను కాపాడుకోవడమంటే కత్తిమీద సామే? అన్నారు. ప్రపంచ పత్రికా స్వేఛ దినోత్సవం వేదికగా మీడియా స్వేఛకు సంబంధించిన మౌలిక సూత్రాలపై ద ృష్టి సారించడం, నిష్పక్షపాతంగా రిపోర్టింగ్ చేయడానికి తగు స్వేఛను కల్పించడం చేయాలి. రాజకీయ ప్రమేయాలను తగ్గించడం, నిజాయితీ కలిగిన జర్నలిస్టులపై జరిగే దాడులను ఖండించడం, అక్రమార్కుల భరతం పట్టడం, పారదర్శకత పాటించడం, జవాబుదారీతనాన్ని ప్రోత్సహించడం జరగాలన్నారు. ప్రపంచ స్థాయి ఐక్యత సాధించడం, వివిధ మీడియా గ్రూపులను ఐక్యంగా కలుపకోవడం, పత్రికా స్వేఛను పరిరక్షించే అంతర్జాతీయ వేదికలను ఏర్పాటు చేయడం, ప్రజల్లో అవగాహన కల్పించడం లాంటి అంశాలను చర్చించడం ఇప్పుడున్న పరిస్థితుల్లో చాలా అవసరం అన్నారు.

రాజకీయ, చట్టపరమైన, ఆర్థిక, సామాజిక అంశాలు పత్రికాస్వేఛను ప్రభావితం చేస్తున్నాయన్నారు. పత్రికా స్వేఛకు సంకెళ్లు పడితే అన్యాయమే రాజ్యమేలుతుంది, పేదరికం వెక్కిరిస్తుందన్నారు. సమన్యాయం, అభివ ృద్ధి, రాజ్యాంగ విలువల పరిరక్షణ ఆందోళనకరంగా మారుతుందన్నారు. అందుకే పత్రికాస్వేఛ ద్వారా ప్రజాస్వామ్యానికి ఎంతగానో దోహదపడుతుందన్నారు. ప్రజలకు అనేక విషయాల్లో అవగాహనతో పాటు న్యాయం జరిగే విధంగా ఉంటుందన్నారు. నేటి పత్రికా స్వేఛ, జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ, మీడియా మిత్రుల భద్రత లాంటివి రేపటి సమసమాజ స్థాపనకు ఊతమిచ్చే విధంగా ప్రభుత్వాలు ఉండాలే కానీ, గొంతునొక్కేలా వ్యవహరించకూడదన్నారు. అలా నిజాల్ని మరుగున పరిచే విధంగా వ్యవహరిస్తే భవిష్యత్తు తరం పాలకవర్గాలను క్షమించదన్న విషయం గమనించుకోవాలన్నారు.

## ఆర్ డి టీ కోసం 5 నిరసన దీక్షలు



**అనంతపురం అర్బన్ ఏప్రిల్ 3 పల్లె వెలుగు** మే 5 నుండి 12 వరుకు జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు నిరసన దీక్షలు చేపడుతామని జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు సాకే హరి అనంతపురం డి.ఎస్.పి శ్రీనివాసులుకు వినతి పత్రం ఇచ్చారు. ఆర్ డి టీ సంస్థను రక్షించుకోవడానికి కుల ప్రజా సంఘాలతో కలిసి రిలే నిరాహార దీక్షలు చేపడుతున్నట్లు డీఎస్పీకి సాకే హరి వివరించారు. ఈ సందరరేగా ఆంధ్రప్రదేశ్ పూసల సంఘం తరపున జిల్లా అధ్యక్షులు పూసల హనుమంతు దీక్షను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.

## మండల ప్రజా పరిషత్ కార్యాలయ భవన నిర్మాణానికి మంత్రి భూమి పూజ



**బనగానపల్లె మే 3 పల్లె వెలుగు** కోవెలకుంట్లలో మండల ప్రజా పరిషత్ నూతన కార్యాలయం భవన నిర్మాణానికి రాష్ట్ర రోడ్డు భవననాలు మరియు మౌలిక సదుపాయాల శాఖ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి శనివారం భూమి పూజ చేశారు. కోవెలకుంట్లలో 40 ఏళ్ల క్రితం కట్టిన పాత ఎంపీపీ కార్యాలయం శిథిలావస్థకు చేరి పెచ్చులూడుతూ కార్యాలయంలో పనిచేసే సిబ్బంది అధికారులకు భయం కొలిపే విధంగా మారిన నేపథ్యంలో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి నూతన కార్యాలయ భవన నిర్మాణానికి రూ. 1.50 కోట్లు వ్యయం మంజూరు చేశారు. ఈ నేపథ్యంలో భవన నిర్మాణానికి ఆయన భూమి పూజ చేశారు ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ.ఎంపీపీ కార్యాలయం నిర్మాణం పూర్తయితే దీని పరిధిలోని దాదాపు 18 గ్రామ పంచాయితీల ప్రజలకు సేవలు అందించడానికి ఈ కార్యాలయం ఉపయోగకరంగా ఉంటుందని ఈ కార్యాలయం భవన నిర్మాణ పనులను వచ్చే 6 నెలల కాలంలో పూర్తి చేసి, కోవెలకుంట్ల మండల ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చే విధంగా భవన నిర్మాణం పూర్తి చేయాలని కాంట్రాక్టర్ను ఆదేశించినట్లు మంత్రి తెలియజేశారు



# అందరి సహకారంతో పెద్దమ్మ దేవరను ఘనంగా నిర్వహిస్తాం

## ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**దొర్నిపాడుమే3 పల్లె వెలుగు** దొర్నిపాడుమండలంలోని డబ్ల్యూ గోవిందిన్నేగ్రామంలో వెలిసిన మూల పెద్దమ్మ దేవర కార్యక్రమాన్ని అధికారులు ,గ్రామ పెద్దలు, కమిటీ సభ్యుల సహకారంతో దేవరఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తామని ఆర్లగడ్డ నియోజకవర్గం శాసనసభ్యురాలు భూమా అఖిలప్రియ అన్నారు శనివారం మండల కేంద్రమైన దొర్నిపాడు వెలుగు కార్యాలయం నందు ఆర్డీవో విశ్వనాథ్ అధ్యక్షతన అన్ని శాఖల అధికారుల తో దేవర ఉత్సవాల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు ,ఈ సందరరేగా ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ మాట్లాడుతూ అన్ని శాఖల అధికారులు గ్రామ కమిటీ సభ్యులు సహకారం అందించి దేవర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆమె వారికి సూచించారు ,ఎలాంటి పొరపాట్లు జరగకుండా ఏర్పాట్లు పూర్తి చేయాలనిఅన్నారు ముఖ్యంగా తాగునీరు ,విద్యుత్ సౌకర్యం ,పారిశుద్ధ్యము, బస్సు సౌకర్యము, రోడ్ల మరమ్మత్తులు వైద్య శిబిరాలు వైద్య వాహనాలు ఏర్పాట్లు సీసీ కెమెరాలు మహిళల కొరకు ప్రత్యేకంగా తాత్కాలిక బాత్రూంల సౌకర్యము ఒంటి సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు, ముఖ్యమైన వాటిపై అధికారులు ద ృష్టి సారించి జూన్ 8, 9 ,10 తేదీల్లో జరిగే దేవర కార్యక్రమాలను విజయవంతం చేయాలని ఆమె అధికారులను కోరారు ఈనెల 11వ తేదీన అమ్మవారికి ముడుపు కార్యక్రమాన్ని నిర్వహిస్తారని ఆ రోజు నుండి వచ్చేనెల 8 ,9 ,10 తేదీల వరకు అన్ని శాఖల అధికారులు సమిష్టిగా పనిచేసి విజయవంతం చేయాలని ఆమెకోరారు కార్యక్రమాల ఏర్పాట్లపై మరోసారి అధికారులతో సమావేశం నిర్వహిస్తామన్నారు 11 సంవత్సరాల తర్వాత జరిగే దేవర కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో భక్తులు ప్రజలు పాల్గొంటారన్నారు ఈ కార్యక్రమంలో ఎం,పీ,డీవో సావిత్రి ,తాసిల్దార్ సుభద్ర సి,ఐ మురళీధర్ రెడ్డి ,ఎస్సై సత్యనారాయణ ,పెద్దమ్మ కమిటీ సభ్యులు, టి, శీను మిద్దె శంకరయ్య కంపముల పెద్దన్న, మిద్దె చిన్నన్న అదే విధంగా గ్రామ పెద్దలు ఎక్స్ వీఆర్వో మదిలేటి స్వామి ,కరణం ప్రసాద్ రావు, రెహమాన్ వెంకటసుబ్బారెడ్డి ,శివయ్య, అంజి హరి, వాసు ,మధు ,అన్ని శాఖల అధికారులు సిబ్బంది పాల్గొన్నారు

## మెయిన్స్ పరీక్షా కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ వినోదకుమార్



**అనంతపురం అర్బన్ మే 3 పల్లె వెలుగు ప్రతినిధి** అనంతపురంలోని రుద్రంపేటలో ఉన్న శ్రీ బాలాజీ పీ జీ కళాశాలలో శనివారం గ్రూప్ వన్ మెయిన్స్ పరీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ డా. వినోద్ కుమార్ పరీక్షా కేంద్రాన్ని అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈ సందరరేగా ఆయన అన్ని గదులకు వెళ్లి పరీక్ష జరుగుతున్న తీరుపై ఆరా తీశారు. పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలని ఇన్విజిలేటర్లను ఆదేశించారు.

## విష్ణ ఆసుపత్రి వారి ఉచిత ప్రధమ చికిత్స కేంద్రానికి విశేష స్పందన.




**పల్లె వెలుగు వెలుగోడు:** పేదవాడికి ఉచిత వైద్యం అందించాలనే ఉద్దేశ్యంతో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో ఉస్మానియా ముస్లిం కమిటీ సహకారంతో విష? ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ వికాస్, డాక్టర్ క ృష? సాహితి నిర్వహించిన మూడు రోజుల ఉచిత ప్రధమ చికిత్స కేంద్రానికి విశేష స్పందన లభించింది.ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ వెలుగోడు పట్టణంలో రోఖియాబి ఉరుసు సందరరేగా ప్రజలకు ప్రధమ చికిత్స అందించాలనే లక్ష్యంతో ఈ శిబిరం ఏర్పాటు చేశామన్నారు. ఈ శిబిరంలో 300 మంది ప్రజలకి ప్రధమ చికిత్స చేశామన్నారు.దీరెకాలిక వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అందరూ ఆరోగ్యంగా ఉంటేనే సమాజం బాగుంటుందని ఆరోగ్యం పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ప్రతి శనివారం నంద్యాల విష? ఆసుపత్రిలో ఉచిత ఓ.పీ ఉంటుందన్నారు. ఈ శిబిరానికి సహకరించిన ఉస్మానియా ముస్లిం అంజిమన్ కమిటీ అధ్యక్షులు మోమిన్ రసూల్, సెక్రటరీ ముల్లా షబ్బీర్ అహ్మద్, ఉపాధ్యక్షులు టైలర్ సయ్యద్, డా. జాకీర్ కి, పట్టణ ప్రజలకి క ృతజ్ఞతలు తెలిపారు.

# ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో అగ్ని వీర్ వాయు (మ్యూజిషియన్ ట్రేడ్) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**ములుగు జిల్లా బ్యూరో : మే 3 ( పల్లె వెలుగు )** ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో మ్యూజిషియన్ ఉద్యోగ అవకాశాలు 2025 %భారత ప్రభుత్వ రక్షణ శాఖకు చెందిన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో అగ్ని వీర్ వాయు (మ్యూజిషియన్ ట్రేడ్) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.

**రిక్రూట్మెంట్ ర్యాలీ తేదీలు:**

10వ జూన్ నుంచి 18వ జూన్ 2025 వరకు

స్థలం: 2 ఏ ఎస్ సి సి/ఓ రేస్ కోర్స్ క్యాంపు, ఎయిర్ ఫోర్స్ స్టేషన్ న్యూ ఢిల్లీ (న్యూ ఢిల్లీ) మరియు 7 %ూజ%, నంబర్ . 1 క్యూబ్బోన్ రోడ్, బెంగళూరు (కరా?టక)

రిజిస్ట్రేషన్ గడువు 11 మే, 2025న రాత్రి 11 గంటలకు ముగుస్తుంది.

**అర్హతలు:** 17.5 సంవత్సరాలు నుంచి 21 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న అవివాహిత అభ్యర్థులు (జననం తేదీ: 02 జనవరి 2005 %--% 02 జులై 2008 మధ్య). కనీసం 10వ తరగతి ఉత్తీర?త ఉండాలి. ఏదైనా సంగీత వాద్యంపై ప్రావీణ్యత ఉండాలి %--% వీణ, వయలిన్, ఫ్లూట్, డ్రమ్స్, గిటార్, ట్రంపెట్, టేబుల్ తదితరాలలో. మ్యూజిక్ సర్టిఫికెట్ (గమనిక: ఏబీజీమ్, ట్రయినిటీ, %=ావీ% ఆర్ ఎస్ ఎం లేదా తత్సమానమైన గుర్తింపు పొందిన సంస్థల నుంచి) ఉన్నవారు ప్రాధాన్యత పొందుతారు.

**ఎంపిక విధానం:** ప్రారంభిక సంగీత ప్రదర్శన పరీక్ష వాస్తవ సంగీత పరీక్ష ఫిజికల్ ఫిట్నెస్ టెస్ట్ మెడికల్ పరీక్ష ప్రామాణిక పత్రాల ధ ృవీకరణ

**విజేతలకు లభించే ప్రయోజనాలు:** గౌరవప్రదమైన భారత వైమానిక దళంలో సేవ చేసే అవకాశం ఆకర్షణీయమైన వేతన ప్యాకేజ్ వ ృత్తిపరమైన సంగీత పరిజ్ఞానం పెంపొందించుకునే అవకాశందేశసేవలో పాటుపడే గర్వకారణమైన జీవితం పూర్తి వివరాలకు మరియు రిజిస్ట్రేషన్ కోసం చూడండి: అగ్నిపాత్వయు. సి డి ఏ సి .ఇన్ కావున ఆసక్తిగల అభ్యర్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఉపాధి కల్పనాధికారి కోరుచున్నారు.

## కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

**పల్లె వెలుగు వెల్దండ మండలం** పోచమ్మ తండా పంచాయతీ కీ చెందిన వడ్త్యాతావత్ సుక్లి %ఎ/శీ% దీప్ల నాయక్ కూ %ఎఎతీట% క్రి%శీ%ద మంజూరు అయిన 16,500/- వేల రూపాయల చెక్కును ఈ రోజూ ఎమ్మెల్యే గారి నివాసం లో బాధిత కుటుంబ సభ్యులకూ అందజేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దుబ్బాతండా శ్రీను నాయక్, సురేందర్ రెడ్డి,జగన్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు



## ప్రజలకు అందుబాటులో ఉండనున్న మంత్రి పయ్యావుల కేశవ్



**అనంతపురం జిల్లా మే 3 పల్లె వెలుగు ప్రతినిధి** ఆర్థికశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ ఈనెల 4,5,6,7 తేదీలలో అనంతపురం జిల్లాలో అందుబాటులో ఉండనున్నట్లు మంత్రి క్యాంప్ కార్యాలయం తెలిపింది. ఈనెల 8వ తేదీన క్యాబినెట్ సమావేశం ఉన్నందున 7వ తేదీ అమరావతికి మంత్రి బయలుదేరి వెళ్లనున్నట్లు మంత్రి కార్యాలయం తెలిపింది. ఏమైనా సమస్యలు ఉంటే మంత్రి ద ృష్టికి తీసుకెళ్లి, సమస్యను పరిష్కరించుకోవచ్చున్నారు.

# పీజీర్ ఎస్ దరఖాస్తుల పరిష్కార విధానంపై నేరుగా దరఖాస్తుదారులకు కలెక్టర్ ఫోన్

### ధరఖాస్తుదారుని సంతృప్తి పై కలెక్టర్ ఆరా దరఖాస్తులపై క్షేత్రస్థాయిలో పరిశీలించాల్సిందే: అధికారులకు కలెక్టర్ వెట్రిసెల్వి ఆదేశం

ఏలూరు, చీఫ్ బ్యూరో మే, 3 పల్లె వెలుగు: ప్రజా సమస్యలకు నాణ్యమైన పరిష్కారంపై జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి ప్రత్యేక ద ృష్టి కేంద్రీకరించారు. ఫిర్యాదుదారులకు సంత ృప్తికరమైన పరిష్కారం అందించాలన్న రాష్ట్ర ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీర్ ఎస్) ద్వారా తమ సమస్యలను తెలియజేసుకున్న దరఖాస్తులలో సమస్యలు పరిష్కారం అయిన ప్రజలకు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి శనివారం సాయంత్రం తాను స్వయంగా ఫోన్ చేసి వారి అభిప్రాయాలను తెలుసుకున్నారునూజివీడు మండలం బొర్వాంచ గ్రామానికి చెందిన గ్రామస్తులు రీసర్వే లో తన భూమి విస్తీర?ం తగ్గిందని ఒకరు, తనకు పట్టాదార్ పాస్ పుస్తకం జారీ చేయలేదని మరొకరు వినతులు సమర్పించగా, సదరు దరఖాస్తులను పరిశీలించిన అధికారులు సమస్యలను పరిష్కరించారు. సదరు పరిష్కార విధానంపై ధరఖాస్తుదారులను జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి నేరుగా ఫోన్ చేసి మీ వద్దకు వచ్చి సమస్యను గురించి తెలుసుకున్నారా.. దరఖాస్తుదారుల పట్ల అధికారుల ప్రవర్తన, మాటతీరు, తదితర అంశాలను ఫిర్యాదుదారులు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.

అదేవిధంగా కలిదిండి మండలం కోరుకొల్లు, మండవల్లి మండలం గన్నవరం గ్రామాలకు చెందిన గ్రామస్థులు తమ గ్రామాలలో పారిశుధ్యం సక్రమంగా లేదని, చెత్తను తొలగించడం లేదని పీజీర్ఎస్ లో ఫిర్యాదు చేయగా, అధికారులు వాటిని పరిష్కరించారు. వీటిపై సదరు దరఖాస్తుదారులకు కలెక్టర్ వెట్రిసెల్వి నేరుగా ఫోన్ చేసి, పరిష్కార విధానం, వారి సంత ృప్తిని అడిగి తెలుసుకున్నారు.

ఇదే విధంగా పలువురు దరఖాస్తుదారులకు ఫోన్ చేసి వారి దరఖాస్తుల పరిష్కార విధానంపై సంత ృప్తి చెందారా.. అధికారుల ప్రవర్తన, తదితర అంశాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పీజీర్ ఎస్ దరఖాస్తుల పరిష్కారంలో అధికారులందరూ తప్పనిసరిగా క్షేత్రస్థాయిలో పర్యటించి



పరిశీలించాలని, ధరఖాస్తుదారుని కలిసి వారి సమస్యలను తెలుసుకుని అర్హత కలిగిన అంశాలలో నాణ్యమైన రీతిలో సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు.

# నీట్ పరీక్ష కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి..





### నీట్-2025 పరీక్షలకు హాజరయ్యే అభ్యర్థులకు శుభాకాంక్షలు తెలిపిన జిల్లా కలెక్టర్,.
### ఏలూరు జిల్లాలో 5 పరీక్షా కేంద్రాల్లో పరీక్షకు హాజరు కానున్న1200 మంది అభ్యర్థులు..
### పరీక్షా కేంద్రంలోకి అడ్మిట్ కార్డు మాత్రమే అనుమతించబడుతుంది..

ఏలూరు చీఫ్ బ్యూరో ,మే,3: పల్లె వెలుగు ఈనెల 4వ తేదీ ఆదివారం నీట్ (నీట్) పరీక్షలకు పకడ్బందీ ఏర్పాట్లు చేసినట్లు జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తెలిపారు. శనివారం నీట్ పరీక్షా కేంద్రమైన ఏలూరు లోని కస్తూరిభా మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల, కోటదిబ్బ లోని పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి తనిఖీ చేశారు. పరీక్ష కేంద్రాలలో అభ్యర్థుల ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఏర్పాట్లను పరిశీలనచేసి సంబంధిత అధికారులకు తగిన సూచనలు, సలహాలు అందజేశారు. ఈనెల 4వ తేదీ నిర్వహించే నీట్ పరీక్షకు 1200 మంది విద్యార్థులు హాజరవుతున్న నేపద్యంలో అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. పరీక్ష మే 4వ తేదీ మధ్యాహ్నం 2.00 గంటల నుంచి 5.00 గంటల వరకు జరుగుతుందన్నారు. ఉదయం 11.00 గంటల నుంచి విద్యార్థులను పరీక్షా కేంద్రంలోకి అనుమతిస్తారని పేర్కొన్నారు. పరీక్షను పకడ్బందీగా నిర్వహించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రానికి ఎలక్ట్రానిక్ గాడ్జెట్లు (సెల్ ఫోన్, స్మార్ట్ వాచ్, బ్లూటూత్, ఇతర ఎలక్ట్రానిక్ పరికరాలు) వాడకం పూర్తిగా నిషిద్ధమన్నారు. దివ్యాంగ విద్యార్థులకు పరీక్షా కేంద్రంలో వీల్ చైర్లు, సహాయకులను ఏర్పాటు చేయాలన్నారు. పరీక్షా కేంద్రం పరిధిలో సెక్షన్-163బి సెక్షన్ అమల్లో ఉంటుందన్నారు. అభ్యర్థులు పరీక్షా కేంద్రాలకు అనవసర వస్తువులు తీసుకురావద్దని సూచించారు. అడ్మిట్ కార్డు తప్ప ఇతర ఎలాంటి వస్తువులను కేంద్రాల్లోకి అనుమతించరాదన్నారు. వీరి వెంట తహాశీల్దార్లు వి. శేషగిరి, శ్రీనివాసరావు తదితరులు ఉన్నారు.

**పరీక్షా కేంద్రాల వివరాలు..**

ప్రభుత్వం జూనియర్ కళాశాల, కోటదిబ్బ, సబ్జైల్ ఎదురుగా, ఏలూరు-1 (సీటింగ్ -240)లి కస్తూరిభా మున్సిపల్ బాలికల ఉన్నత పాఠశాల, కోటదిబ్బ, ఏలూరు-1 (సీటింగ్-360)సుబ్బమ్మదేవి మున్సిపల్ హైస్కూల్, ఆర్.ఆర్.పేట, ఏలూరు-2 (సీటింగ్-240) కేంద్రీయ విద్యాలయ, గోపన్నపాలెం, దెందులూరు మండలం (సీటింగ్ - 240)ప్రభుత్వం ఉన్నత పాఠశాల, గోపన్న పాలెం, దెందులూరు మండలం, (సీటింగ్-120)

# బాధిత కుటుంబానికి ఎల్ఓసి అందజేసిన రాష్ట మంత్రి కొలుసు పార్థసారథి

### కేవలం 24 గంటల వ్యవధిలోలి మెరుగైన వైద్యం కోసం రూ.2 లక్షల ఎల్ వో సి మంజూరు

నూజివీడు, చీఫ్ బ్యూరో మే 3: పల్లె వెలుగు :రాష్ట్రంలో ఏ ఒక్క పేదవాడు మెరుగైన వైద్యానికి దూరం కాకూడదనీ రాష్ట్ర గ ృహనిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్థసారథి అన్నారు.శనివారం ఆగిరిపల్లి మండలం ఆగిరపలి గ్రామానికి చెందిన పి.నాగరాజు అనారోగ్యంతో బాధపడుతున్నారని వారి మెరుగైన చికిత్స కోసం కొంత ఆర్థికసహాయం కోసం కుటుంబసభ్యులు మంత్రి కొలుసు పార్థసారధి గారి ద ృష్టికి తీసుకురాగా కేవలం 24 గంటల్లో శనివారం చికిత్స నిమిత్తం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి రూ,2లక్షల రూపాయల ఎల్ వో సి మంజూరు పత్రాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు.అపత్కాలంలో నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించడంలో సిఎంఆర్ఎఫ్ అండగా నిలుస్తుందని మంత్రి పార్థసారథి స్పష్టం చేశారు. ఈ సందరరేగా ఎల్ఓసిని మంజూరు చేయించిన రాష్ట్ర మంత్రి కొలుసు పార్థసారథికి బాధిత కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కేవలం 24 గంటల్లో ఆర్థిక సహాయం అందడంతో బాధిత కుటుంబం సమయానికి దేవుడిలా మంత్రివర్యులు



అదుకొన్నారని తమ క ృతజ్ఞతను తెలిపారు.

# ప్రభుత్వ ఉద్యోగులకు యోగా ప్రాణామం మెడిటేషన్ ఎంతో అవసరం



### జిల్లా జాయింట్ కలెక్టర్ టి రాహుల్ కుమార్ రెడ్డి

భీమవరం చీఫ్ బ్యూరో : మే 3, పల్లె వెలుగు ఉద్యోగులు మానసిక ఒత్తిడిని అధిగమించి విధులను మరింత ఉత్సాహంగా నిర్వహించేందుకు యోగ అభ్యసనం ఎంతో ఉపయోగపడుతుందని జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి అన్నారు. శనివారం భీమవరం కాస్మోపాలిటీ క్లబ్ ఆడిటోరియంలో ఈషా ఫౌండేషన్, భీమవరం వారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉద్యోగులకు యోగ, ప్రాణాయం, మెడిటేషన్ పై ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందరరేగా జిల్లా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ విధి నిర్వహణలో ఉద్యోగులు ఎంతో ఒత్తిడికి గురి అవుతుంటారని, ఒత్తిడి నుండి ఉపశమనం పొందేందుకు యోగా చక్కటి మార్గం అన్నారు. ఆరోగ్యవంతమైన ఆహారం స్వీకరించలేకపోవడం, సరైన వ్యాయామం లేకపోవడం, ఒత్తిడిని కలిగి ఉండటంతో షుగరు, బిపి, తదితర వ్యాధులతో ఎక్కువ మంది ఇబ్బంది పడుతున్నారని, వీటిని జయించాలంటే తేలికగా ఇంటి వద్దనే యోగా అభ్యసనం చేస్తే అన్నింటికీ పరిష్కారం లభిస్తుందన్నారు.సద్గురు వాసుదేవ్ చే స్థాపించబడిన, లాభాపేక్షలేని, ఆధ్యాత్మిక సంస్థ ఇషా ఫౌండేషన్ అన్నారు. అన్ని ప్రాంతాల్లో ఈశా యోగా కేంద్రాలను నిర్వచించి ఎంతోమందికి మానసిక, శారీరక ఆరోగ్యమును పెంపొందించారన్నారు. ఇది యోగా మరియు ధ్యాన కార్యక్రమాలను అందిస్తుందని, ఇది వ్యక్తిగత అభివ ృద్ధి మరియు ఆధ్యాత్మిక నైపుణ్యాలను పెంపొందించడానికి సహాయపడుతుందన్నారు. ఇది గ్రామీణ పాఠశాలలకు ఉన్నత విద్యను అందిస్తుంది, వారి విద్య మరియు అభివ ృద్ధిని మెరుగుపరుస్తుందన్నారు. ప్రజల శ్రేయస్సు, ఆరోగ్యం మరియు ఆధ్యాత్మిక నైపుణ్యాలను పెంపొందించడం ఈ సంస్థ ప్రధాన లక్ష్యం అన్నారు. యోగా వలన శారీరక శ్రమ, ఒత్తిడి నుంచి ఉపశమనం కలిగి లంబార్ ప్రాంతాన్ని ఉత్తేజితం చేస్తుందని, వెన్నెముకతో పాటు కండరాలను కూడా బలోపేతం చేస్తుందన్నారు. హైదరాబాద్ కి చెందిన ఏషాంగ్ రవి చంద్రారెడ్డి ఉద్యోగులను ఉద్దేశించి యోగా వల్ల లభించే ప్రయోజనాల గురించి తెలియజేస్తూ, నేడు ప్రభుత్వ అధికారులు, సిబ్బంది విధి నిర్వహణలో అధిక ఒత్తిడికి వల్ల అనేక శారీరక, మానసిక అనారోగ్యానికి గురవుతున్నారని, అందువల్ల ప్రతి ఒక్కరు కొంత సమయాన్ని యోగ, మెడిటేషనకు కేటాయిస్తే శారీరిక, మానసిక ఆరోగ్యంతో, సంతోషంతో జీవితం కొనసాగించవచ్చు అన్నారు. ఈ సందరరేగా వివిధ యోగాసనాలు వేసే విధానాలను, ప్రాణాయం,నాడి శుద్ధి ప్రక్రియ విధానాలను డిజిటల్ స్క్రీన్ ద్వారా తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి మొగిలి వెంకటేశ్వర్లు, డీఈవో ఈ నారాయణ, డిపిఓ బి అరుణశ్రీ, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.మంగపతి రావు, భీమవరం మున్సిపల్ కమిషనర్ కే.రామచంద్రారెడ్డి వివిధ శాఖల జిల్లా అధికారులు, వివిధ శాఖల ఉద్యోగులు, భీమవరం ఇషా కోఆర్డినేటర్ మరియు గైనకాలజిస్ట్ డాక్టర్ డి.విజయ, ఇషా వాలంటీర్లు, తదితరులు పాల్గొన్నారు



# జిల్లాలో వర్షపాతం వివరాలు ఇవే



అనంతపురం జిల్లా మే 3 పల్లె వెలుగు ప్రతినిధి అనంతపురం జిల్లా వ్యాప్తంగా గత 24 గంటల్లో నమోదైన వర్షపాతం వివరాలు. శింగనమల 42.6, సెట్టూరు 24.2, వజ్రకరూరు 17.2, రాప్తాడు 16.2, బుక్కరాయసముద్రం 14.2, బొమ్మనహల్ 13.2, హీరేహాల్ 10.0, కనేకల్ 10.0, ఉరవకొండ 10.0, పెద్దపప్పూరు 9.8, గుమ్మఘట్ట 8.2, నార్పల 5.2, తాడిపత్రి 3.4, పెద్దవడుగూరు 3.0, విడపనకల్ 2.4, గుంతకల్ 2.2, గుత్తిలో 1.4 మి. మీ మేర వర్షం పడినట్లు వాతావరణ కేంద్రం అధికారులు శనివారం తెలిపారు.

## అమరావతి పునర్నిర్మాణ సభలో పాల్గొన్న ఎంపీ అంబిక



అనంతపురం జిల్లా మే 3 పల్లె వెలుగు, అనంతపురం పార్లమెంట్ ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ శుక్రవారం అమరావతి పునర్ నిర్మాణ సభలో పాల్గొన్నారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ఆంధ్రుల కలల రాజధాని అమరావతికి మళ్లీ ప్రాణం పోసిన గొప్ప సంఘటనకు నేడు చరిత్ర సాక్షిగా మారిందని, ఎన్నో త్యాగాలు, కలల వెనుక నిలిచిన మన అమరావతి మళ్లీ నిలబడే రోజు వచ్చిందంటే అది ప్రతి ఆంధ్రుడి గుండెకు హత్తుకునే విషయము అని, రాజధాని పునర్నిర్మాణం మాత్రమే కాదని, ఆత్మగౌరవం అన్నారు.

# కలెక్టర్ జి రాజకుమారి చే బహుమతి స్వీకరించిన వైపిపిఎం విద్యార్థులు

### ప్రధానోపాధ్యాయు ఉపాధ్యాయులను అభినందించిన కలెక్టర్ జి రాజకుమారి



ఆళ్లగడ్డ ప్రతినిధిమే 3 నంది పత్రిక ఈ ఏడాది జరిగిన పదవ తరగతి పరీక్ష ఫలితాలలో అత్యుత్తమ ప్రతిభను కనపరిచిన ఆళ్లగడ్డ పట్టణ వైపిపిఎం పాఠశాలకు చెందిన ఇద్దరు విద్యార్థులు నంద్యాల జిల్లా కలెక్టర్ జి రాజకుమారి చే బహుమతి స్వీకరించినట్లు వైపిపిఎం ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పి. వీర రాఘవయ్య తెలిపారు. శనివారం నాడు నంద్యాలలోని కలెక్టరేట్ హాల్లో జరిగిన ప్రతిభావంతుల అభినందన కార్యక్రమంలో ప్రభుత్వ యాజమాన్య విభాగంలో వైపిపీఎం పాఠశాలకు చెందిన ఎస్ అలీ అబ్బాస్, ద్వితీయ స్థానాన్ని, ఎస్ షహనాజ్ త ృతీయ స్థానాన్ని పొంది, కలెక్టర్ జి రాజకుమారి చేతుల మీదుగా బహుమతి అందుకున్నారు. ఈ సందరరేగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల్లో ఉత్తీర?త సాధిస్తే వచ్చే ఆనందం అధికంగా ఉంటుందని అందుకు విద్యార్థులు సహకరించాలన్నారు. ఈ సందరరేగా జిల్లా శాఖ అధికారి పి జనార్దన్ రెడ్డి , ఉప విద్యాశాఖ అధికారులు శంకర్ ప్రసాద్,ఎస్ వెంకటరామిరెడ్డి లు విద్యార్థులను అభినందించి ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంజీవ ఖాజా మొహిద్దిన్, పాల్గొన్నారు

## హైకోర్టు జడ్జీలను మర్యాద పూర్వకంగా కలిసిన జిల్లా కలెక్టర్, ఎస్పీ

కడప చీఫ్ బ్యూరో మే 3 పల్లె వెలుగు వైఎస్ఆర్ కడప జిల్లా కోర్టు ఆవరణలో శని, ఆదివారాల్లో జరుగుతున్న జ్యుడిసియల్ వర్క్ షాప్, జ్యుడిసియల్ కానారేన్స్ కార్యక్రమాలకు ముఖ్య అతిథులుగా విచ్చేసిన.రాష్ట్ర హైకోర్టు జడ్జీలు నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, బి.వి.ఎల్.ఎన్. చక్రవర్తి లను శనివారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ డా. శ్రీధర్ చెరుకూరి, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లు మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. వారితో పాటు కడప జిల్లా అడ్మినిస్ట్రేటీవ్ జడ్జి డా. సి. యామిని, జిల్లా జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ లు హైకోర్టు జడ్జీలను కలిశారు.



## కౌలు రైతులను గుర్తించి పంట సాగు ధ్రువీకరణ పత్రాలు ఇవ్వండి

### ఎడిఎ ఆంజనేయులు

కొత్తపల్లి పల్లె వెలుగు : గ్రామాలలో కౌలు రైతులను గుర్తించి పంట సాగు ధ్రువీకరణ పత్రాలను ఇవ్వాలని వ్యవసాయ సహాయ సంచాలకులు ఆంజనేయులు సూచించారు శనివారం మండల వ్యవసాయాధికారి కార్యాలయం నందు ఆత్మకూరు వ్యవసాయ సహాయ సంచలకుల వారి ఆధ్వర్యంలో మండలంలోని రైతు సేవా కేంద్రం సిబ్బందితో సమీక్షా సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సందరరేగా మండలంలోని వ్యవసాయ సిబ్బంది అందరు కలిసి ఆయా గ్రామాలకు కేటాయించిన మట్టి నమూనాలను తొరగా పూర్తి చేయాలని తెలిపారు అలాగే వేసవిలో బోర్లు, బావుల క్రిందుగా మినుము,పెసర, పిల్లి పెసర వంటి పప్పు జాతి పంటల సాగు ప్రాముఖ్యత రైతులకు వివరించి వాటి సాగును పెంచాలని అన్నారు .గ్రామాలలో కంది పంటను ప్రభుత్వ మద్దతు ధర కొరకు ఇంకా రిజిస్టర్ చేయని రైతులను నిరీ?త సమయంలో రిజిస్టర్ చేయాలని తెలిపారు రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య కొరకు రిజిస్టర్ కాని రైతులను గుర్తించి వారి రిజిస్ట్రేషన్ తొరగా పూర్తి చేయాలని సూచించారు కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి మహేష్, మండల రైతు సేవా కేంద్రం సిబ్బంది పాల్గొన్నారు.



# అర్హులైన అందరికీ టీడీఆర్ బాండ్లు పంపిణీ చేస్తున్నాం.

## 38 మందికి టిడిఆర్ బాండ్లు అందజేసిన కమిషనర్ ఎన్.మౌర్య

**తిరుపతి చీఫ్ బ్యూరో మే 3 పల్లె వెలుగు** నగరంలో మాస్టర్ ప్లాన్ రోడ్లలో భూములు కోల్పోయిన వారిలో అర్హులైన వారికి టీడీఆర్ బాండ్లు పంపిణీ చేస్తున్నామని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య అన్నారు. నగరపాలక సంస్థ కార్యాలయంలో జరుగుతున్న టిడిఆర్ మేళాలో అర్హత పొందిన 38 మందికి శనివారం సాయంత్రం టిడిఆర్ బాండ్లను కమిషనర్ అందజేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలో మాస్టర్ ప్లాన్ రోడ్లలో భూములు కోల్పోయిన ప్రతి ఒక్కరిని ఆన్లైన్ చేసి అర్హులైన వారికి టీడీఆర్ బాండ్లు ఇచ్చేందుకు మేళా నిర్వహిస్తున్నామని అన్నారు. 556 మందికి టిడిఆర్ బాండ్లు ఇవ్వాల్సి ఉండగా 239 మంది అర్హులను గుర్తించి టిడిఆర్ బాండ్ల కమిటీ ఆమోదం తెలిపిందని అన్నారు. ఇందులో మొదట 27 మందికి, శనివారం 38 మందికి మొత్తం 65 మందికి టిడిఆర్ బాండ్లు అందజేశామని అన్నారు. 174 మంది నగరపాలక సంస్థ కు గిఫ్ట్ డీడ్ ఇవ్వగానే, వారికి టీడీఆర్ బాండ్లు ఇస్తామని అన్నారు. సోమవారం కమిటీ సమావేశమై 85 మంది దరఖాస్తులను పరిశీలించి అనుమతులు మంజూరు చేయనున్నామని తెలిపారు. కాగా 172 మందికి షార్ట్ ఫాల్ ఇచ్చామని, ఇంకా 60 మందిని తమ ప్లానింగ్ సెక్రటరీ గుర్తించే పనిలో ఉన్నారని తెలిపారు. భూములు కోల్పోయిన వారు టిడిఆర్ మేళాకు వచ్చి తమ పత్రాలు అందించి ఆన్లైన్ చేసుకోవాలని కమిషనర్ తెలిపారు. టిడిఆర్ బాండ్లు పంపిణీలో డిసిపి మహా పాత్ర, ఏసీపి లు బాలాజి, మూర్తి, తదితరులు ఉన్నారు.




# ఆర్థిక సంఘం నిధులకు సంబంధించిన పనులను త్వరగా పూర్తి చేయండి

## జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి



**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 3 పల్లె వెలుగు :** 15వ ఆర్థిక సంఘం ద్వారా విడుదలైన టైడ్ మరియు అన్ టైడ్ నిధులకు సంబంధించిన పనులను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని జిల్లా పరిషత్ సీఈవో నాసర రెడ్డి ఆదేశించారు. శనివారం నాడు జిల్లా పరిషత్ సీఈవో ఆళ్లగడ్డ ఎంపీడీవో కార్యాలయాని సందర్శించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మహబూబ్ ఖాన్ తో సీఈవో మాట్లాడుతూ మండల పరిషత్ సాధారణ నిధులు 23 శాతం పనులకు, స్త్రీ మరియు శిశు సంక్షేమం కు 15 శాతము, 12 శాతం తాగునీరు, 15 శాతం కార్యాలయ నిర్వహణకు మాత్రమే ఖర్చు చేయాలన్నారు. సామాజిక భద్రత పింఛన్లు ప్రతినెల పంపిణీ చేయగా మిగిలిన మొత్తాన్ని సంబంధించిన పద్దుకు జమచేసి చలానా వివరాలు సంబంధించిన డిపార్ట్మెంట్ వారికి తెలపాలన్నారు. మండలంలో ఎక్కడైనా చేతిపంపులు పనిచేయకపోతే వాటిని సకాలంలో మరమ్మతులు చేయించి గ్రామాలలో నీటి సమస్య లేకుండా చూసుకోవాలన్నారు. కార్యాలయంలో గతంలో పెండింగ్లో ఉన్న ఆడిట్ పేరాలను ఏమైనా పెండింగ్ ఉంటే వాటిని తగ్గించుకోవాలన్నారు. కార్యాలయంలో ఏమన్నా కోర్టు కేసులు ఉన్న యెడల సాధ్యమైనంత వరకు పెండింగ్ లేకుండా చూసుకోవాలన్నారు. ఆయన వెంట జిల్లా అధికారులు పాల్గొన్నారు

# వేసవిలో గ్రామాలలో త్రాగునీటి విద్యుత్తు సమస్యలు తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవాలి







## ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి మండల అభివృద్ధి మా ధ్యేయం :ఎంపీపీ గజ్జల రాఘవేంద్రారెడ్డి

**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 3 పల్లె వెలుగు** మండలంలోని గ్రామాల అభివ ృద్ధికి నిరంతరం క ృషి చేస్తున్నామని ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి అన్నారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో శనివారం ఎంపిపి గజ్జల రాఘవేంద్ర రెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం జరిగింది.. ఈ సందర్భంగా అధికారులు ఆ జెండాలోని అంశాలను చదివి వినిపించారు.. వ్యవసాయ అధికారి కిషోర్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల మార్కెట్ యార్డ్ లో జొన్న కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. 300 మంది రైతులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. ఇంకా ఎవరైనా రైతులు జొన్న అమ్ముకోకుండా ఉంటే సంబంధిత సచివాలయాలలో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. అలాగే కౌలుదారులు కౌలు కార్డుల కోసం పొలం యజమానితో కౌలుకు ఇస్తున్నానని ధ్రువీకరించి ఇస్తే కౌలు కార్డులు ఇస్తామన్నారు. గత సంవత్సరం 650 మందికి కౌలు కార్డులు ఇచ్చామని ఈ సంవత్సరం 850 వరకు కౌలు కార్డులు ఇచ్చేందుకు టార్గెట్ పెట్టుకున్నామన్నారు. విద్యుత్ ఏయి వెంకట క ృష?య్య మాట్లాడుతూ మండలంలో ప్రజలకు మెరుగైన విద్యుత్ సౌకర్యం కల్పించేందుకు క ృషి చేస్తున్నామన్నారు. పిఎం సూర్య ఘర్ పథకాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకంపై గ్రామాల్లోని సర్పంచులకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎంఈఓ శోభా వివేకావతి మాట్లాడుతూ ఇటీవల విడుదలైన పదవ తరగతి ఫలితాల్లో నియోజకవర్గ స్థాయిలో మంచి ఫలితాలు సాధించామన్నారు. తమ విద్యార్థులు 597,596 మార్కులు సాధించి రాష్ట్రస్థాయిలో మూడో స్థాయిలో నిలిచారన్నారు. ఎంపీడీవో మహబూబ్ ఖాన్ మాట్లాడుతూ పీఎం సూర్య ఘర్ పథకాన్ని మండలంలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. స్వరా?ంధ్ర-2047 విజన్ కి సంబంధించి గ్రామాల అభివ ృద్ధికి ప్రభుత్వం ముందుకు సాగుతుందన్నారు. అందులో భాగంగా నియోజకవర్గ కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలోనే ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేసి కమిటీని ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఆ కమిటీలో చైర్మన్గా ఎమ్మెల్యే, కన్వీనర్ గా ఎంపీడీవో, అలాగే సభ్యులుగా నియోజవర్గంలోని ఎంపీడీవోలు, తాసిల్దారులు, కమిషనర్ ఉంటారన్నారు. మండలంలోని గ్రామాల అభివ ృద్ధికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలన్నారు. ఎంపీపీ గజ్జల రాఘవేంద్ర రెడ్డి మాట్లాడుతూ గ్రామాల అభివ ృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు. గ్రామాలలో త్రాగునీటి సమస్య తలెత్తకుండా పగడ్బందీ చర్యలు తీసుకోవాలన్నారు. కొన్ని గ్రామాలలో కార్యదర్శులు సర్పంచులు ,ఎంపీటీసీలకు చెప్పకుండా నిర?యాలు తీసుకుంటున్నారన్నారు.

అలాంటివి పునరావ ృత్త%శీ% కాకుండా అందరూ కలిసికట్టుగా పనిచేసి గ్రామ అభివ ృద్ధికి క ృషి చేయాలన్నారు. ఎంపీడీవో, ఈఓఆర్డి, కార్యదర్శులు గ్రామాలలో సమస్యలు లేకుండా పనులు జరిగేటట్లు చూడాలన్నారు. కాగా మండలంలోని చింతకొమ్మదిన్నె గ్రామ సర్పంచ్ రామచంద్రారెడ్డి తమ గ్రామంలో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయాలని ఎంపీడీవో మహబూబ్ ఖాన్ ను కోరారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ జోత్స్న రత్నకుమారి , మండల ఉపాధ్యక్షులు దాదాపీర్, పంచాయతీరాజ్ ఏఈ కమాల్ సాహెబ్, హౌసింగ్ ఏఈ అహ్మద్ భాష, అంగన్వాడి సూపర్వైజర్ పద్మావతి, ఉపాధి ఏపీవో వెంకటరమణ, వెలుగు అధికారి గోపాల్, అర్బన్ వైద్యులు నరసింహ తో పాటు సర్పంచులు, కార్యదర్శులు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని బైకు ఢీకొని ఇద్దరి గాయాలు



**కొత్తపల్లి పల్లె వెలుగు :** ఎదురువస్తున్న ఓ బైకును మరో గుర్తుతెలియని బైకు డీకొట్టడంతో ఇద్దరి యువకులకు రక్తగాయాలు అయిన ఘటన శనివారం రాత్రి చోటుచేసుకుంది. వివరాల్లోకి వెలితే మండలంలోని ఎర్రమఠం గ్రామ పంచాయతీ మజారా గ్రామమైన పాతమాడుగుల గ్రామానికి చెందిన నాగరాజు, వెంకటనారాయణ, విజేయుడు. సుమంత్ అనే యువకులు నలుగురు ఒకే బైకుపై కొత్తపల్లి మండల కేంద్రానికి సొంతపనులపై వెల్లారు. పనులు ముగించుకొని గ్రామానికి తిరిగి వస్తున్నారు. ఈ క్రమంలో పెద్దగుమ్మడాపురం గ్రామం బస్సెల్టర్ సమీపంలోని ఈ చెట్ల మలుపు వద్ద ఎర్రమఠం వైపునుంచి వస్తున్న గుర్తుతెలియని ఓ బైకు డికొట్టింది. దీంతో వారు అందరూ క్రింద పడిపోయారు. ఇందులో నాగరాజుకు మంచేతి కాలు తోడభాగంలో విరిగిందని, వెంకటనారాయణకు కాళ్లు, చేతులకు రక్తగాయాలు అయ్యాయి. మిగిలిన ఇద్దరికి స్వల్పగాయాలు అయ్యాయి. వారు తెరుకొని 108కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. ఇంతలో ఓ ఆటోలో వెలుతుండగా 1 108 వాహనం సింగరాజు పల్లె గ్రామంవద్ద భాధితులను అందులో ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు చికిత్స నిమిత్తం తరలించి వైద్యం అందిస్తున్న 108 సిబ్బంది రాజశేఖర్ చెప్పారు.



# అకాల వర్షాలకు దెబ్బ తిన్న అరటి తోటలను పరిశీలించిన చమర్తి

## నష్టపోయిన రైతులందరికీ పరిహారం అందిస్తాం,,,

**సిద్దవటం పల్లె వెలుగు మే 3** మండలంలో పర్యటిస్తూ అకాల గాలి వర్షాలకు దెబ్బతిన్న పంట పొలాలకు నష్టపరిహారం అందించి రైతుల పక్షాన కూటమి ప్రభుత్వం నిలబడుతుందనీ రాజంపేట పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు చమర్తి జగన్ మోహన్ రాజు తెలియజేశారు. శనివారం మధ్యాహ్నం మండుటెండలో పర్యటిస్తూ భాకరాపేట దగ్గర దెబ్బతిన్న అరటి తోటలను అధికారులతో కలిసి ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నష్టపోయిన ప్రతి రైతును ఆదుకునే బాధ్యత ప్రభుత్వానిది రైతులకు అందించే నష్టపరిహారం ప్రభుత్వాదేశాల ప్రకారం అందుతుందని, అలాగే ఇన్సూరెన్స్ కూడా త్వరితగతిన వచ్చేలా చర్యలు తీసుకుంటామని అలాగే ప్రతి రైతు చేతికొచ్చిన బిడ్డను కోల్పోతే తల్లిదండ్రులకు ఎంత బాధ కలుగుతుందో చేతికి వచ్చిన పంట నేలపాలైతే రైతుకు అంతే బాధ కలుగుతుందని, అటువంటి రైతు బాధ తెలిసిన ప్రభుత్వం రాష్ట్రంలో ఉమ్మడి ఎన్ డి ఏప్రభుత్వంలో రైతులను ఆదుకుంటామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు మోహన్ రెడ్డి, భాకరాపేట సర్పంచ్ ప్రతాప్ నాయుడు, టిడిపి సీనియర్ నాయకులు కాడే శ్రీనివాసులు నాయుడు, ఉప సర్పంచ్ ప్రతినిధి నాగం నరసింహారెడ్డి, క్లస్టర్ ఇంచార్జ్ దశరథ నాయుడు, కరెంట్ రమణ, పుత్త బాబు, వెంకటరమణ, రామానాయుడు, నరసింహనాయుడు, నగేష్, అగ్రికల్చర్ ఏవో రమేష్ రెడ్డి, సందీప్, రామాంజనేయులు, ముఖ్య నాయకులు గ్రామ సచివాలయ అధికారులు ముఖ్యంగా రైతులు పలువురు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ప్లాస్టిక్ నివారణ పై అవగాహన కార్యక్రమం

## ఈవో పి ఆర్ డి మెహతాబ్ యాస్మిన్

**సిద్దవటం పల్లె వెలుగు మేప్3** మండల కేంద్రమైన సిద్దవటం హౌసింగ్ కాలనీ వద్ద ఉపాధి హామీ కూలీలకుశనివారం ప్లాస్టిక్ నివారణపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మండల కేంద్రమైన సిద్ధవటంలో మండల విస్తరణ అధికారి మెహతాబ్ యాస్మిన్ మాట్లాడుతూ ప్లాస్టిక్ నివారణ కొరకై ప్లాస్టిక్ కవర్స్ వాడకుండా లూజ్ బ్యాగులు ప్రతి ఒక్కరూ వాడాలని చెత్త సేకరణలో భాగంగా ప్రతిరోజు వచ్చే గ్రీన్ అంబాసిడర్ లో తడి పొడి చెత్త, వేరువేరుగా చేసి హరిత రాయబారులకు అందజేయాలని మండల విస్తరణ అధికారి మెహతాబ్ యాస్మిన్ అన్నారు ఉపాధి హామీ కూలీల పనుల్లో భాగంగా అధిక ఉష్ో?గ్రత పట్ల జాగ్రత్త వహించి పనులు చేసుకోవాలని ఆమె కూలీలకు చూయించారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ పంచాయతీ కార్యదర్శి రాజేష్ ఫీల్డ్ అసిస్టెంట్ భారతి ఉపాధి హామీ కూలీలు పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారం కోసం గ్రామాల్లో పర్యటన

## ఎంపీడీవో ఫణి రాజకుమారి

**సిద్ధవటం పల్లె వెలుగు మే 3** మండలంలోని పెద్దపల్లి గ్రామపంచాయతీ మలినేని పట్నం గ్రామంలో శనివారం ప్రజల సమస్యల పరిష్కారం కొరకై మండల అభివ ృద్ధి అధికారి ఫణి రాజ కుమారి పర్యటించారు ఈ సందర్భంగా ఎంపీడీవో ఫణి రాజకుమారి శనివారం ఆమె మాట్లా డు తూ ప్రజల సమస్యలపై క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మలినేని పట్నంలో ప్రజల సమస్యల పరి ష్కారం కోసం పర్యటిస్తున్నామని విద్యుత్ నీటి సమస్య మరియు రాష్ట్ర ప్రభుత్వం అందించే పథ కాలు పెన్షన్ వంటి కార్యక్రమంలో పై ప్రజలను అడిగి వివరాలు సేకరించామని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో పెద్దపల్లి గ్రామపంచాయతీ సెక్రటరీ రాజేష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు

# మా శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీస్ లో ఒకటైన పుష్కల్ ఆగ్రోటెక్







**జహీరాబాద్ పల్లె వెలుగు మే 3** లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్ ను సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ టౌన్ నందు ఈ రోజు 03 .05 .2025 ప్రారంబిస్తునందుకు మిక్కిలి సంతోషమును తెలియపరుస్తూనము. మా శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీ స్ గత 29 సం"రాలు గా నాణ్యమైన సేంద్రియ , జీవన ఎరువులు మరియు ఆగ్రో కెమికల్స్ లాంటి అదుతేమైన ఉత్పత్తులను రైతులకు అందిస్తూ, రైతుల యొక్క పురోగతికి మరియు ఆర్థిక అభివ ృద్ధికి ఎంతో క ృషి చేస్తూ రైతన్నల మన్నలను పొందుతున్న ఏకైక సంస్థ మా శివశక్తి గ్రూప్ ఈ రోజు జహీరాబాద్ టౌన్ నందు పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్ ను ప్రారంభించుటకు ముఖ్య ఉద్దేశం ఏమనగా ఈ ప్రాంత రైతులకు నూతన వ్యవసాయం పై ఎంతో శ్రద్ధ ఉందని కొత్త ప్రయోగాలకు ఇక్కడి రైతులు ముందు ఉంటారని ఈ ప్రాంత రైతులు చాల అభ్యుదయంగాను మరియు నూతన టెక్నాలజీ అవలంభించుటలో ముందు ఉంటారని ఈ పరిసరాల గ్రామాలలో హార్టికల్చర్ మరియు అగ్రికల్చర్ బాగా అభివ ృద్ధి ఉందని అలాగే మా సంస్థ కూడా నూతన టెక్నాలజీ, నాణ్యమైన నూతన వ్యవసాయం ఉత్పత్తులను రైతులకు అందిస్తానమని శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీస్ చైర్మన్ నందిగం శ్రీనివాసరావు తెలియచేసారు మా పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్ నందు నాణ్యమైన ఉత్పత్తుల తో పాటు రైతులకు కావలసిన ఆగ్రో కెమికల్స్, సేంద్రియ , జీవన ఎరువులు అందించటమే కాకుండా రైతులకు కావలసిన పంటల విషయాలను, పంటలను ఆశించే చీడ పీడలను అరికటుటకకు కావలసిన విషయాలను తెలుపుటకు మా అవుట్ లెట్ నందు ఆఫీసర్స్ ను మరియు రైతుల పంటలను క్షేత్ర స్థాయిలలో పరిశీలించి తగు నివారణ చర్యిలను తెలుపుటకు ఫీల్డ్ ఆఫీసుర్లును రైతులకు అందుబాటలో ఉంచుతామని పుష్కల ఆగ్రోటెక్ లిమిటెడ్ జనరల్ మేనేజర్ కే శివ సాగర్ బాబు తెలిపారు అలాగే మా శివశక్తి గ్రూప్ అఫ్ కంపెనీస్ నుండి తెలంగాణ రాష్ట్రములో మొట్టమొదటిగా మా పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్ ను జహీరాబాద్ లో ఏర్పాటు చేయుట ఎంత సంతోషముగా ఉందని అలాగే మా పుస్కల్ అగ్రిటెక్ సిబ్బంది రైతులు అందుబాటులో ఉండి రైతులకు పంటలపై అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తారని స్టోర్ మేనేజర్ శ్రీ డి చంద్ర ఓబులయ్య తెలిపారు ఈ పుష్కల్ ఆగ్రోటెక్ లిమిటెడ్ రిటైల్ అవుట్ లెట్ ప్రారంభోత్సవ కార్యక్రమములో కంపెనీ డిప్యూటీ జనరల్ మేనేజర్ శ్రీ జే రాజేష్ కుమార్ కంపెనీ సిబ్బంది మరియు రైతులు పాల్గొని ఈ కార్యక్రమం విజయవంతం చేశారు.



# మద్యం సేవించి వాహనాలు నడపరాదు

## పట్టణ సీఐ యుగంధర్



**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 3 పల్లె వెలుగు** కర్నూల్ రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ ఉత్తర్వుల మేరకు నంద్యాల ఎస్పీ అదిరాజ్ సింగ్ రాణా ఆదేశాలతో ఆళ్లగడ్డ డి.ఎస్.పి ప్రమోద్ ఆధ్వర్యంలో ఆళ్లగడ్డ పట్టణ సీఐ యుగంధర్ ఎస్సై నగీనా నాగిరెడ్డి పల్లెలో ప్రజలతో సమావేశం నిర్వహించి సైబర్ క్రైమ్ గురించి శక్తి యాప్స్ గురించి అలాగేద్విచక్ర వాహనం నడిపే తప్పుడు తప్పనిసరి హెల్మెట్ ధరించాలని ద్విచక్ర వాహనం నడిపేటప్పుడు తప్పనిసరిగా అతివేగంగా అజాగ్రత్తగా వాహనాలు నడపరాదు, సరుకులు రవాణా చేయు వాహనాలలో ప్రయాణికులను చేరవేయరాదని.సెలోసే మాట్లాడుతూ డ్రైవింగ్ చేయరాదు.మద్యం సేవించి వాహనాలు నడుపరాదని ఆటోలలో పరిమితికి మించి ప్రయాణం చేయడం, డ్రైవర్ కు ఇరు ప్రక్కన ప్రయాణికులను కూర్చోబెట్టుకుని ఆటో డ్రైవ్ చేయడం ప్రమాదకరం.రహదారి ప్రమాదాలు ఎక్కువగా మానవ తప్పిదములు జరగటం వలన మరణాలు అంగవైకల్యాలు సంభవిస్తున్నాయి కావున ప్రతి ఒక్కరూ వేగం వద్దు ప్రాణం వద్దు అనే విషయాన్ని గ్రహించి సురక్షితంగా గమ్యం చేరాలని పట్టణ సీఐ యుగంధర్ వివరించి తగిన సూచనలు సలహాలు తెలిపారు ఈ కార్యక్రమంలో నాగిరెడ్డిపల్లె ప్రజలు నాయకులు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో అగ్ని వీర్ వాయు (మ్యూజిషియన్ ట్రేడ్) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్

**ములుగు జిల్లా బ్యూరో : మే 3 ( పల్లె వెలుగు)** ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో మ్యూజిషియన్ ఉద్యోగ అవకాశాలు %-- 2025 భారత ప్రభుత్వ రక్షణ శాఖకు చెందిన ఇండియన్ ఎయిర్ ఫోర్స్ లో అగ్ని వీర్ వాయు (మ్యూజిషియన్ ట్రేడ్) పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది.

?? రిక్రూట్‌మెంట్ ర్యాలీ తేదీలు: 10వ జూన్ నుంచి 18వ జూన్ 2025 వరకు స్థలం: 2 ఏ ఎస్ సి సి/ఓ రేస్ కోర్స్ క్యాంపు, ఎయిర్ ఫోర్స్ స్టేషన్ న్యూ ఢిల్లీ (న్యూ ఢిల్లీ) మరియు 7 %ూూజ%, నంబర్ . 1 క్యూబ్బోన్ రోడ్, బెంగళూరు (కరా?టక) రిజిస్ట్రేషన్ గడువు 11 మే, 2025న రాత్రి 11 గంటలకు ముగుస్తుంది. ?? అర్హతలు: 17.5 సంవత్సరాలు నుంచి 21 సంవత్సరాల మధ్య వయస్సు ఉన్న అవివాహిత అభ్యర్థులు (జననం తేదీ: 02 జనవరి 2005 %--% 02 జులై 2008 మధ్య). కనీసం 10వ తరగతి ఉత్తీర?త ఉండాలి. ఏదైనా సంగీత వాద్యంపై ప్రావీణ్యత ఉండాలి %--% వీణ, వయలిన్, ఫ్లూట్, డ్రమ్స్, గిటార్, ట్రంపెట్, టేబుల్ తదితరాలలో. మ్యూజిక్ సర్టిఫికెట్ (గమనిక: ఏబీజీమ్, ట్రయినిటీ, %=ావీ% ఆర్ ఎస్ ఎం లేదా తత్సమానమైన గుర్తింపు పొందిన సంస్థల నుంచి) ఉన్నవారు ప్రాధాన్యత పొందుతారు. ?? ఎంపిక విధానం: ప్రారంభిక సంగీత ప్రదర్శన పరీక్ష వాస్తవ సంగీత పరీక్ష ఫిజికల్ ఫిట్‌నెస్ టెస్ట్


మెడికల్ పరీక్ష ప్రామాణిక పత్రాల ధ ృవీకరణ ?? విజేతలకు లభించే ప్రయోజనాలు: గౌరవప్రదమైన భారత వైమానిక దళంలో సేవ చేసే అవకాశం ఆకర్షణీయమైన వేతన ప్యాకేజ్ వ ృత్తిపరమైన సంగీత పరిజ్ఞానం పెంపొందించుకునే అవకాశం దేశసేవలో పాటుపడే గర్వకారణమైన జీవితం

?? పూర్తి వివరాలకు మరియు రిజిస్ట్రేషన్ కోసం చూడండి: %ష్ట్రజూం%:// అగ్నిపాత్వయు. సి డి ఏ సి .ఇన్



కావున ఆసక్తిగల అభ్యర్థులు ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా కలెక్టర్ మరియు జిల్లా ఉపాధి కల్పనాధికారి కోరుచున్నారు.

## నంద్యాల జిల్లా కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ



**ఆళ్లగడ్డ ప్రతినిధి మే 3 పల్లె వెలుగు** నంద్యాల జిల్లా కలెక్టర్ రాజకుమారిని నంద్యాల కలెక్టర్ కార్యాలయంలో శనివారం నాడు ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమా అఖిల ప్రియ ఆళ్లగడ్డ నియోజకవర్గం లోని పలు సమస్యలపై ముఖ్యంగా రైతుల సమస్యలపై కలెక్టర్తో చర్చించారు. అనంతరం వివిధ అంశాలు కలెక్టర్ ద ృష్టికి తెచ్చారు కలెక్టర్ సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తెలిపారు.

## ఇందిరమ్మ' లబ్ధిదారుల జాబితాపై పొంగులేటి కీలక ప్రకటన



**ములుగు జిల్లా బ్యూరో: మే 3( పల్లె వెలుగు** రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల జాబితా వెల్లడిపై రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి కీలక ప్రకటన చేశారు. త్వరలోనే లబ్ధిదారుల జాబితాను వెల్లడిస్తామన్నారు. హౌసింగ్ కార్పొరేషన్ లో అవుట్ సోర్సింగ్ లో నియామకమైన 350 మంది అసిస్టెంట్ ఇంజనీర్లు నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ (న్యాక్) లో ఆరు రోజుల పాటు శిక్షణ పొందారు. శనివారం నాడు హైదరాబాద్ లోని న్యాక్‌లో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి శిక్షణ పొందిన ఇంజనీర్లకు సర్టిఫికెట్లను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ, దేశంలో పేదలకు ఇంత పెద్ద ఎత్తున రూ. 5 లక్షలతో సంవత్సరానికి నాలుగున్నర లక్షల ఇండ్లు నిర్మిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణా మాత్రమేనని అన్నారు. పేదలు ఆత్మగౌరవంతో బతకాలన్న సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో తెలంగాణ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. ఈ ఏడాది 22 వేల కోట్ల రూపాయిలతో 4.50 లక్షల ఇందిరమ్మ ఇండ్లు నిర్మించబోతున్నామన్నారు. ఇందుకు సంబంధించి మరికొద్దిరోజుల్లో లబ్దిదారుల ఎంపిక ప్రక్రియ పూర్తిచేస్తామన్నారు. ఇప్పటికే పైలట్ గ్రామాల్లో ఇండ్ల నిర్మాణాలు చురుగ్గా సాగుతున్నాయన్నారు. ప్రభుత్వ ఆలోచనలకు అనుగుణంగా అవినీతికి ఆస్కారం లేకుండా నిజాయితీ నిబద్దతతో పనిచేసి పేదవాడి చిరకాల కోరిక నెరవేరుస్తున్న ఇందిరమ్మ ఇండ్ల పథకంలో భాగస్వాములు కావాలని అసిస్టెంట్ ఇంజనీర్లకు మంత్రి ఈ సందర్భంగా విజ్ఞప్తి చేశారు. ఎంపికైన 350 మంది ఇంజనీర్లలో 45 శాతం మహిళలే ఉండడం సంతోషించదగ్గ విషయమన్నారు. ఎన్ని ఒత్తిళ్లు వచ్చినా కూడా మెరిట్ పద్దతిలోనే ఎంపిక చేశామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం కొద్దిరోజుల్లోనే నాలుగు లక్షల మంది జాబితా ఫైనల్ చేయబోతున్నామని, విధుల్లో చేరిన వెంటనే అసిస్టెంట్ ఇంజనీర్లు ఈ జాబితాలపై ద ృష్టి సారించాలని సూచించారు. ఎలాంటి ప్రలోభాలు, వత్తిళ్లకు గురికాకుండా అర్హులకే ఇందిరమ్మ ఇండ్లు లభించేలా క్షేత్రస్థాయిలో పనిచేయాలన్నారు. ఇందిరమ్మ ఇండ్ల చెల్లింపుల్లో ఎలాంటి మధ్యవర్తులు ప్రమేయానికి ఆస్కారం లేకుండా ఉండేలా అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగిస్తున్నామని తెలిపారు. వివిధ దశల్లో నిర్మాణం పూర్తి చేసుకున్నలబ్గిదారులకు ప్రతిసోమవారం చెల్లింపులు చేస్తున్నామన్నారు. నిర్మాణ రంగంలో తనకు ఉన్న అనుభవంతో తక్కువ ఖర్చు, నాణ్యతతో ఇండ్లను నిర్మించడానికి అధికారులకు పలు సూచనలు చేశానన్నారు. యువ ఇంజనీర్లు కూడా ఈ అంశాలపై ప్రధానంగా ద ృష్టి సారించి లబ్దిదారులకు అవగాహన కల్పించాలన్నారు. కాగా స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖలో 21 మందికి ప్రభుత్వం పదోన్నతులు కల్పించింది. గ్రేడ్ -2లో పనిచేస్తున్న10 మంది సబ్ రిజిస్ట్రార్లను గ్రేడ్-1కి, సీనియర్ సహాయకులు పనిచేస్తున్న 11 మందికి గ్రేడ్-2 పదోన్నతులు కల్పించారు. వీరికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పదోన్నతి సర్టిఫికేట్లను అందజేశారు.




## దానం ఇష్టంగా ఇవ్వాలి!

### -నిత్య కర్మల్లో దానం ఒకటి.



**మంత్రాలయం మే03 పల్లె వెలుగు (ప్రతినిధి)** ఇచ్చి పుచ్చుకోవడాలు లోక సహజం. కానీ దానం అలాంటిది కాదు. దానం అనే పదానికి 'మనసూర్తిగా ఇచ్చేది' అని నిర్వచించాయి పురాణాలు. ఎవరికైనా దానం చేసేటప్పుడు మిక్కిలి శ్రద్ధతో చేయాలి. దానంగా ఇస్తున్న వస్తువు మీద మమకారాన్ని దాత పూర్తిగా వదులుకోవాలి. తన సమర్థత, సంపదల స్థాయిని, స్వీకరించేవారి అర్హతలను ద ృష్టిలో ఉంచుకోవాలి. ఈరెండూ లేకపోతే అపాత్రదానం అంటారు. అర్హత కలిగినవారికే దానమివ్వాలి. దానానికి మోతాదు గానీ పరిమాణం గానీ 'ఇంత ఉండాలి' అనే నియమం లేదు. ఎదుటివారి అవసరాలు తీర్చడమే దానం ముఖ్య ఉద్దేశ్యం. ఉదాహరణకు దాహంతో అలమటించే వారికి గుక్కెడు నీళ్లు ఇస్తే ప్రయోజనం ఉంటుంది. అంతేగానీ ధనం విలువైంది కదా అని దాన్నిచ్చి దాహం తీర్చుకోవడానికి వినియోగించుకోమనడం దానం అనిపించుకోదు. ఒకవేళ వ్యక్తి స్వయంగా హీనదశలో ఉన్నట్లయితే తాను భుజించడానికి లభించిన దానిలో నుంచి అర్ధ గ్రాసం అంటే పిడికిట్లో సగమైనా దానంగా ఇవ్వాలి నాకున్నది ఇచ్చేస్తే రేపటికి ఎట్లా? అనే ఆలోచన లేకుండా దానం చేయాలని శాస్త్రాలు చెబుతున్నాయి. శాస్త్రప్రకారం దానం రెండు రకాలు. మొదటిది పూర్తం. రెండోది ఇష్టం ఒక వ్యక్తి దానం అతడు మరణించాక కూడా అనేక తరాలకి ఉపయోగపడే అట్లయితే. దాన్ని పూర్తం అంటారు. అంటే బావులు, చెరువులు లాంటివి తవ్వించడం, ఆరామాలు నిర్మించడం, భోజన సత్రాలు కట్టించడం, విద్య- వైద్య సదుపాయాలు కలిగించడం, రహదారికి ఇరువైపులా చెట్లు నాటించడం. లాంటివి తరతరాలకి ఉపయోగ పడతాయి. కాబట్టి ఇలాంటి వాటిని 'పూర్తం' అంటారు. రెండోది ఇష్టం. వ్యక్తి ఇష్టపూర్వకంగా వేరొకరికి ఇచ్చే ద్రవ్యం, వస్త్రాలు, అతిథి సత్కారాలు దీనికిందకి వస్తాయి. దానమివ్వని వాడు ధన్యుండుకాడయా అన్న హితవచన అంతరార్థాన్ని అందరూ అర్థం చేసుకోవాలి. ఆచరించాలి. అలాగని తమకు పనికిరాని వాటిని, ఇతరుల అవసరాలు తీర్చని వస్తువులను ఇవ్వడం దానం అనిపించుకోదు. అవసరం, అదను దాటిపోయాక ఇచ్చినా అది దానం కాదు. చేసిన దానం గురించి ఎవరికీ చెప్పాల్సిన పనిలేదు. అందుకే పెద్దలు కుడి చేత్తో చేసిన దానం పుణ్యాన్ని, గ్రహీతలకు సంత ృప్తి కలగ చేస్తాయి.

## భార్యాభర్తల అనుబంధం గురించి కొన్ని అమ ృత వాక్యాలు మీకోసం...!

**మంత్రాలయం మే03 పల్లె వెలుగు (ప్రతినిధి)** నీకెంత అద ృష్టం కలసి వచ్చినా నువ్వెంత కష్టం చేసే వాడివే అయినా నీ భార్య సహకారం లేనిదే నువ్వే రంగంలోనూ రాణించలేవు. తనభర్త ఆదాయం, ఖర్చులను గమనిస్తూ తనకు సంబంధించిన ఖర్చులను తగ్గించుకునే భార్య నిజంగా ఓవరమే. అర్థం చేసుకునే భార్య దొరికితే అడుక్కు తినేవాడు కూడా హాయిగా జీవిస్తాడు. అహంకారి భార్య దొరికితే అంబానీ అయినా సన్యాసంలో కలవాల్సిందే. ప్రతి భర్త తన భార్యను. మరో తల్లి రూపంగా భావిస్తే, ప్రతి భార్య తన భర్తను. మొదటి బిడ్డగా పరిగణిస్తుంది. ఇదే మధురమైన బంధం. ఇప్పటికీ ఎప్పటికీ భార్యకు సేవ చేయడం అంటే బానిసగా బ్రతుకుతున్నామని కాదు అర్థం బంధాన్ని గౌరవిస్తూ ఉన్నామని అర్థం. సంసారం అంటే కలసి ఉండడమే కాదు. కష్టాలే వచ్చినా కన్నీరే ఏరులై పారినా ఒకరిని ఒకరు అర్థం చేసుకోని కడవరకూ తోడూ వీడకుండా ఉండడం. ఒక మంచి భర్త భార్య కన్నీరు తుడుస్తాడు ఏమో కానీ అర్థం చేసుకునే భర్త ఆకన్నీటికి కారణాలు తెలుసుకుని మళ్లీ తన భార్య కళ్లలో కన్నీరు రాకుండా చూసుకుంటాడు. భార్యాభర్తల సంబంధం శాశ్వతం. కొంతమంది మధ్యలో వస్తారు. మధ్యలోనే పోతారు. భార్యకి భర్త శాశ్వతం. భర్తకు భార్య శాశ్వతం. ఇంటి వ్యవహారాలు చక్కగా నిర్వహించగలిగే ప్రతి గ ృహిణీ. గొప్పవిద్యావంతు రాలి కిందే లెక్క. అమ్మ లేకుంటే మనకు జన్మ లేదు. భార్య లేకుంటే ఆజన్మకు అర్థం లేదు. మోజు తీరగానే మూలనేసేది కాదు మూడు ముళ్ల బంధం ముసలితనంలో కూడా మనసెరిగి ఉండేది 'మాంగల్య బంధం' బంధాలు శాశ్వతంగా తెగిపోకుండా ఉండాలి అంటే ఎదుటివారు తప్పు చేస్తే క్షమించాలి. మనం తప్పు చేస్తే క్షమించమని అడగాలి. మూరు?రాలైన మహిళ తన భర్తను బానిసను చేసి ఆ బానిసకు యజమానిగా ఉంటుంది. కానీ, తెలివైన మహిళ తన భర్తను రాజును చేసి ఆరాజుకు తను రాణిగా ఉంటుంది. కుటుంబంలో ఎన్ని కీచులాటలున్నా సమాజంలో భర్త పరువు నిలబెట్టాల్సిన బాధ్యత భార్యది. భార్యను చులకనగా చూడకుండా గౌరవించవలసిన ధర్మం భర్తది. నీ సంతోషం నేను కాకపోయినా నా చిరునవ్వు మాత్రం నువ్వే. నీ ఆలోచన నేను



కాకపోయినా నా ప్రతి ్జపకం నువ్వే. ప్రేమ అనేది చాలా విలువైనది. దాన్ని 'వివాహం' అనే అద్దాల బీరువాలో పెట్టుకుంటేనే అది రాణిస్తుంది. స ృష్టి తీర్చిదిద్దిన అతి గొప్ప కళాఖండం కుటుంబం. గొడవ పడకుండా ఉండే బంధం కన్నా. ఎంత గొడవ పడినా విడిపోకుండా ఉండేబంధం దొరకడం ఒక గొప్పవరం. పెళ్లి అనేది అందమైన పూలవనం లాంటిది. ఆవనంలో మనం నాటే చెట్లు అందమైన పువ్వులనిస్తాయి. వివాహ వార్షికోత్సవమంటే ప్రేమ, విశ్వాసం, భాగస్వామ్యం, సహనం, ఓర్పు ల సంగమాన్ని పండుగ చేసుకోవడమే. నేలకు జారిన తారకలై ముత్యాలతలంబ్రాలు

ఇద్దరి తలపును ముద్దగ తడిపెను తుంటరి జలకాలు!!సప్తపది ఏడు అడుగులు

మొదటి అడుగు-అన్న వ ృద్ధికి
రెండవ అడుగు-బలవ ృద్ధికి
మూడవ అడుగు-ధన వ ృద్ధికి
నాల్గవ అడుగు-సుఖవ ృద్ధికి
ఐదవ అడుగు-ప్రజాపాలనకి

ఆరవ అడుగు-దాంపత్య జీవితానికి ఏడవ అడుగు - సంతాన సమ ృద్ధికి కోరుకున్న ఇంతి. నేడు నీసతి. నేడు పట్టుకున్న ఆమె చేయి విడవకు ఎన్నటికీ. వివాహాన్ని సుఖమయం చేసుకోవడానికి మీరెంత పొందికగా ఉన్నారనేది కాదు. పొందిక లేని విషయాలను మీరెలా సర్దుకుంటున్నారనేది ముఖ్యం. కలిమి లేములతో...

కలసిన మనసులతో...

కలివిడిగా మసలుకో...

కలకాలం సుఖసంతోషాలు పంచుకో. బంధం అన్నది అందమైన పుస్తకం లాంటిది. పొరపాటు అనేది అందులో ఒక పేజీ మాత్రమే. ఆఒక్క పొరపాటు జరిగితే సవరించాలి కానీ. మొత్తం పుస్తకాన్ని చించి వేయకూడదు. మగవాడు గాలి పటం (అందని ఎత్తులకు ఎదగడం తెలుసు, కానీ తనను తాను నియంత్రించు కోవడం తెలీదు) ఆడది దారం, అతడికి ఆధారం (ఆమెకు వెన్నంటి ప్రోత్సహించడం తెలుసు, కానీ ప్రతిభను పదిమందికి ప్రదర్శించడం తెలీదు)

విడివిడిగా దేనికీ విలువ లేదు
ఒకటైతే ఇద్దరికీ తిరుగులేదు.
భర్తకి భార్య బలం కావాలి
బలహీనత కాకూడదు
భార్యకి భర్త భరోసా కావాలి

భారం కాకూడదు భార్యాభర్తల బంధంఅన్యోన్యం కావాలి అయోమయం కాకూడదు. మనసులోని ప్రేమని, బాధని కళ్లలో చూసి చెప్పకుండానే గుర్తించగలిగిన వ్యక్తి భాగస్వామిగా దొరికితే అంతకుమించిన అద ృష్టం మరొకటి ఉండదు. అందాన్ని చూసి పెళ్లి చేసుకోవడం అంటే


ఇంటికి వేసిన రంగులు చూసి ఇల్లు కొనుక్కోవడమే.

పెళ్లి అంటే ఈడూ-జోడూ, తోడూనీడా.. కష్టం.. సుఖం గురించి కాదు. ఇద్దరూ ఐక్యమైపోయి తమని ఉద్ధరించుకొనే ఒక మంచి అవకాశం. ప్రతీ అమ్మాయికి చదువుకున్న భర్త రావడం సహజం. కానీ తన మనసు చదివిన భర్త రావడం

అద ృష్టం.

## కోడిగుడ్డు సంపూర్ణ ఆహారం

**మంత్రాలయం మే03 పల్లె వెలుగు (ప్రతినిధి)** ప్రతిరోజు ఒక గుడ్డు తినడం వల్ల శరీరానికి అవసరమయ్యే చాలా పోషకాలు ఒకేసారి అందుతాయి. అందుకే రోజుకో గుడ్డు తినమని సిఫారసు చేస్తున్నాయి అధ్యయనాలు. నలభై ఏళ్లు వయసు దాటిన చాలా మంది గుడ్డులో కొలెస్ట్రాల్ ఉంటుందని చెబుతూ తినడం మానేస్తూ ఉన్నారు. కానీ ఆరోగ్యకరమైన జీవితానికి సమతుల్య ఆహారం చాలా అవసరం. అందుకు కోడిగుడ్డు తినడం కూడా ముఖ్యం. మారిన జీవన శైలి పరిస్థితుల కారణంగా ఇప్పటి రోజుల్లో ఎన్నో అనారోగ్య సమస్యలు వస్తున్నాయి. ఎటువంటి సమస్యలు రాకుండా జాగ్రత్త పడాలంటే తీసుకునే ఆహారం విషయంలో చాలా జాగ్రత్తగా ఉండాలి. 40 ఏళ్ల వయసు దాటినవారు కొన్నిఆహారాలను తీసుకుంటే ఎన్నో అనారోగ్య సమస్యల నుంచి బయట పడవచ్చు. ముఖ్యంగా గుడ్డు తింటే ఎన్నో పోషకాలు మన శరీరానికి అంది ఎన్నో ఆరోగ్య సమస్యల నుంచి బయట పడవచ్చు. 40 సంవత్సరాలు దాటిన తర్వాత ఎముకలు బలహీనంతో పాటు కండరాల నొప్పులు వంటివి కూడా వస్తూ ఉంటాయి. గుడ్డు తినటం వలన శరీరానికి అవసరమైన ప్రోటీన్స్, విటమిన్లు,కాల్షియం అంది అలసట,నీరసం వంటివి కూడా ఉండవని పోషకాహార నిపుణులు చెప్పుతున్నారు. గుడ్డును ఉడికించి తింటేనే మంచిది. ఒక ఉడికించిన గుడ్డులో పోషకాల విషయానికి వచ్చే సరికి 6.3 గ్రాముల ప్రోటీన్, 77 కేలరీలు, 212 మిల్లీగ్రాముల కొలెస్ట్రాల్, 0.6 గ్రాముల కార్బోహైడ్రేట్లు, 5.3 గ్రాముల ఆరోగ్యకరమైన కొవ్వులు, విటమిన్-%ూ%, విటమిన్-%దీ%2, విటమిన్-%దీ%5, ఫాస్పరస్ మరియు సెలీనియం వంటివి ఉంటాయి. అయితే రోజుకి ఎన్ని గుడ్లు తినాలి. అనే విషయానికి వచ్చేసరికి రోజుకి ఒక గుడ్డు తింటే సరిపోతుంది. గుడ్డు త్వరగా జీర?ం కావడమే కాకుండా శక్తినిస్తుంది. అలాగే కొవ్వు శాతం కూడా తక్కువ ఉంటుంది. కాబట్టి 40 సంవత్సరాలు దాటిన వారు తప్పనిసరిగా ప్రతి రోజు ఉడికించిన గుడ్డు తింటే మంచిది. గమనిక: ఈకథనంలో పేర్కొన్న అంశాలు, సూచనలు కేవలం మీకు అవగాహన కల్పించడం కోసమేనని గమనించగలరు. వీటిని వైద్య సలహాగా భావించకూడదు.



## టైంపాస్ మీటింగ్‌లు వద్దు.. అధ్యక్షుడిని త్వరగా ఎన్నుకోండి

**అధిష్ఠా'నానికి రాజాసింగ్ విజ్ఞప్తి**

**తెలంగాణ బీజేపీ అధ్యక్షుడిని వెంటనే నియమించాలని రాజాసింగ్ విజ్ఞప్తి**

**పార్టీ సమావేశాలను 'టైం పాస్'గా అభివర?న, విసుగు వ్యక్తం**

**జాతీయ అధ్యక్షుడి ఎన్నిక తర్వాతే రాష్ట్ర చీఫ్ నియామకంపై స్పష్టత**

**జాతీయ అధ్యక్షుడి ఎంపికపై అధిష్ఠా'నంలో ఇంకా కొనసాగుతున్న మంతనాలు**

**ఆర్ఎస్ఎస్‌తోనూ సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం**

తెలంగాణ బీజేపీలో నాయకత్వ మార్పు అంశం మరోమారి చర్చనీయాంశమైంది. పార్టీ సీనియర్ నేత, గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ చేసిన తాజా వ్యాఖ్యలు దీనికి కారణమయ్యాయి. రాష్ట్ర పార్టీ అధ్యక్షుడి నియామకాన్ని వేగవంతం చేయాలని ఆయన బీజేపీ అధిష్ఠా'నానికి కీలక విజ్ఞప్తి చేశారు. ఇవాళ మీడియాతో మాట్లాడిన రాజాసింగ్, పార్టీలో ప్రస్తుతం జరుగుతున్న సమావేశాల తీరుపై తన అసంత ృప్తిని బహిరంగంగా వెలిబుచ్చారు. ఈ సమావేశాలను ఆయన 'టైం పాస్ మీటింగ్స్'గా అభివరి?ంచారు. ఇలాంటి సమావేశాలతో తాను అలసిపోయానని, ఆదివారం కూడా మరో 'టైం పాస్' సమావేశం ఏర్పాటు చేశారని విమర్శించారు. రాష్ట్ర పార్టీకి పూర్తిస్థాయి అధ్యక్షుడిని వీలైనంత త్వరగా నియమించాలని ఆయన పార్టీ అధిష్ఠా'నాన్ని కోరారు. అయితే, తెలంగాణ బీజేపీ అధ్యక్షుడి నియామక ప్రక్రియకు మరికొంత సమయం పట్టే సూచనలు కనిపిస్తున్నాయి. పార్టీ జాతీయ అధ్యక్షుడి ఎన్నిక ప్రక్రియ పూర్తయిన తర్వాతే రాష్ట్ర అధ్యక్షుడి ఎంపికపై స్పష్టత వచ్చే అవకాశం ఉందని పార్టీ వర్గాలు చెబుతున్నాయి. ముందుగా జాతీయ అధ్యక్షుడి ఎన్నికను పూర్తి చేసి, ఆ తర్వాత పార్టీ, ప్రభుత్వ వ్యవహారాలపై ద ృష్టి సారించాలని అధినాయకత్వం భావిస్తున్నట్లు సమాచారం.



# ఆస్ట్రేలియా ప్రధానిగా మరోసారి అల్బనీస్.. శుభాకాంక్షలు తెలిపిన మోదీ

**ఆస్ట్రేలియా ప్రధానిగా ఆంథోనీ ఆల్బనీస్ రెండోసారి ఎన్నిక**

**సార్వత్రిక ఎన్నికల్లో లేబర్ పార్టీకి స్పష్టమైన మెజారిటీ**

**2004 తర్వాత వరుసగా గెలిచిన తొలి ప్రధానిగా రికార్డు**

**ప్రతిపక్ష నేత పీటర్ డట్టన్ ఓటమి అంగీకారం**

**ఆల్బనీస్‌కు భారత ప్రధాని మోదీ అభినందనలు**

ఆస్ట్రేలియా రాజకీయాల్లో ఆంథోనీ ఆల్బనీస్ మరోసారి తన ఆధిపత్యాన్ని నిరూపించుకున్నారు. శనివారం జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఆయన నేతృత్వంలోని లేబర్ పార్టీ స్పష్టమైన ఆధిక్యతతో విజయం సాధించింది. దీంతో ఆంథోనీ ఆల్బనీస్ వరుసగా రెండోసారి ఆస్ట్రేలియా ప్రధానిగా బాధ్యతలు చేపట్టనున్నారు. ఈ విజయంతో, 2004 సంవత్సరం తర్వాత వరుసగా రెండో పర్యాయం అధికారం చేపట్టిన తొలి ప్రధానిగా ఆంథోనీ ఆల్బనీస్ ఒక అరుదైన రికార్డును నెలకొల్పారు. ఆయన రాబోయే మూడేళ్ల పాటు దేశ ప్రధానిగా బాధ్యతలు నిర్వర్తించనున్నారు. ఇదే సమయంలో, ఎన్నికల ఫలితాల అనంతరం ప్రతిపక్ష నేత పీటర్ డట్టన్ తమ ఓటమిని అంగీకరించారు. ఈ ఎన్నికల్లో తాము ఆశించిన స్థాయిలో రాణించలేకపోయామని, ఆ విషయం ఫలితాల్లో స్పష్టంగా కనిపించిందని ఆయన వ్యాఖ్యానించారు.

ఆస్ట్రేలియా ప్రతినిధుల సభలోని మొత్తం 150 స్థానాలకు శనివారం పోలింగ్ జరిగింది. ఓట్ల లెక్కింపు ప్రక్రియ కొనసాగుతుండగానే, లేబర్ పార్టీ ఇప్పటికే 86 స్థానాలను కైవసం చేసుకుని, ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 76 స్థానాల మెజారిటీ మార్కును సునాయాసంగా అధిగమించింది. దేశాన్ని పట్టిపీడిస్తున్న ద్రవ్యోల్బణం, ఇంధన విధానాలపై ప్రజల్లో ఉన్న అసంతృప్తి, గృహాల కొరత, పెరుగుతున్న వడ్డీ రేట్లు వంటి కీలక సమస్యలు ఈ ఎన్నికల ఫలితాలను ప్రభావితం చేసినట్లు రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. 2022 నుంచి ప్రధానిగా వ్యవహరిస్తున్న ఆల్బనీస్, ఈ గెలుపు అనంతరం మాట్లాడుతూ, "ప్రపంచవ్యాప్తంగా అనిశ్చిత పరిస్థితులు నెలకొన్న ఈ తరుణంలో, ఆస్ట్రేలియన్లు ఆశావాదాన్ని, దృఢ సంకల్పాన్ని ఎంచుకున్నారు" అని వ్యాఖ్యానించారు.



**ప్రధాని మోదీ అభినందనలు** ఆంథోనీ ఆల్బనీస్ విజయం పట్ల భారత ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలియజేశారు. ఈ మేరకు ఆయన 'ఎక్స్'లో ఒక సందేశం పోస్ట్ చేశారు. "ఆస్ట్రేలియా ప్రధానిగా మరోసారి ఎన్నికైన మీకు అభినందనలు. ఈ అఖండ విజయం మీ నాయకత్వంపై ఆస్ట్రేలియా ప్రజల విశ్వాసానికి నిదర్శనం. భారత్-ఆస్ట్రేలియా సమగ్ర వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని మరింత బలోపేతం చేసేందుకు, ఇండో-పసిఫిక్ ప్రాంతంలో శాంతి, సుస్థిరతల కోసం కలిసి పనిచేసేందుకు ఎదురుచూస్తున్నాను" అని ప్రధాని మోదీ తన సందేశంలో పేర్కొన్నారు.

## ఓవైపు ఎండలు, మరోవైపు పిడుగులు... ఏపీ వాతావరణ పరిస్థితులపై ఆసక్తికర అప్ డేట్



ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వాతావరణ పరిస్థితులపై రాష్ట్ర విపత్తు నిర్వహణ సంస్థ డైరెక్టర్ రోణంకి కూర్మనాథ్ స్పందించారు. ఒకవైపు అధిక ఉషో?గ్రతలు నమోదవుతుండగా, మరోవైపు పిడుగులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొన్నారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. సోమవారం, మంగళవారం రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో పిడుగులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని కూర్మనాథ్ వివరించారు. అదే సమయంలో, రాబోయే రెండు రోజులు రాష్ట్రంలో ఉషో?గ్రతలు కూడా అధికంగా నమోదయ్యే సూచనలు ఉన్నాయని, కొన్ని చోట్ల 41.5 డిగ్రీల నుంచి 43 డిగ్రీల సెల్సియస్ వరకు ఉషో?గ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని ఆయన అంచనా వేశారు. ఆదివారం నాడు శ్రీకాకుళం, విజయనగరం, పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, విశాఖపట్నం, అనకాపల్లి, కాకినాడ, కోనసీమ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఏలూరు, కృషా?, ఎన్టీఆర్, గుంటూరు, పల్నాడు, ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో అక్కడక్కడా తేలికపాటి జల్లులు పడే అవకాశం ఉందని ఆయన సూచించారు. నేటి ఉషో?గ్రతల వివరాలను వెల్లడిస్తూ, తిరుపతి జిల్లా మంగనెల్లూరులో అత్యధికంగా 42.8 డిగ్రీల సెల్సియస్, ప్రకాశం జిల్లా బొట్లగూడూరులో 41.5 డిగ్రీలు, పల్నాడు జిల్లా క్రోసూరులో 41 డిగ్రీల అధిక ఉషో?గ్రతలు నమోదయ్యాయని కూర్మనాథ్ తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఎండ తీవ్రత నుంచి, అలాగే పిడుగుల బారి నుంచి రక్షణ చర్యలు తీసుకోవాలని విపత్తు నిర్వహణ సంస్థ సూచించింది.

# నేను భారతీయుడిని కాదని చెప్పిన క్షణం బాధపడ్డా జమ్ముకశ్మీర్ పోలీసు అధికారి

**జమ్ముకశ్మీర్ పోలీసు అధికారి ఇష్తికర్ అలీ, 8 మంది తోబుట్టువులకు పాక్ బహిష్కరణ నోటీసులు**

**27 ఏళ్లుగా పోలీస్ శాఖలో సేవలు అందిస్తున్న ఇష్తికర్ అలీ**

**మేనమామతో ఉన్న భూ వివాదం కారణంగానే కుట్ర జరిగిందని అలీ ఆరోపణ**

**జమ్ముకశ్మీర్-లడక్ హైకోర్టు జోక్యం... బహిష్కరణపై స్టే**

భారతదేశానికి, జమ్ముకశ్మీర్ పోలీసు శాఖకు సేవ చేయడానికే తాను జన్మించానని, తన శరీరంపై ఉన్న గాయాలే దానికి నిదర్శనమని 27 ఏళ్లుగా సేవలందిస్తున్న ఓ పోలీసు అధికారి అన్నారు. తనను, తన తోబుట్టువులను పాకిస్థాన్‌కు పంపించేందుకు కుట్ర జరుగుతోందని ఆయన ఆరోపించారు. కాగా, జమ్ముకశ్మీర్-లడక్ హైకోర్టు సకాలంలో జోక్యం చేసుకోవడంతో ఆ కుటుంబం పాకిస్థాన్‌కు వెళ్లే వారి జాబితా నుంచి తప్పించుకుంది. పూంచ్ జిల్లాలోని నియంత్రణ రేఖ సమీపంలో ఉన్న మెన్‌ధార్ సబ్-డివిజన్‌లోని సల్వా గ్రామానికి చెందిన 45 ఏళ్ల ఇష్తికర్ అలీ గత 27 ఏళ్లుగా జమ్ముకశ్మీర్ పోలీసు శాఖలో పనిచేస్తున్నారు. అనేక ప్రశంసలు, పురస్కారాలు అందుకున్నారు. అయితే, గత వారం అలీతో పాటు ఆయన ఎనిమిది మంది తోబుట్టువులు - మహ్మద్ షఫీక్ (60), నష్రూన్ అఖ్తర్ (56), అక్సీర్ అఖ్తర్ (54), మహ్మద్ షకూర్ (52), నసీమ్ అఖ్తర్ (50), జుల్‌కేూర్ అలీ (49), కోసెర్ పర్వీన్ (47), షాజియా తబస్సుమ్ (42)లకు భారత్ విడిచి వెళ్లాలంటూ నోటీసులు అందాయి. పీవోకే నుంచి వచ్చినట్లు భావిస్తున్న మరికొందరితో పాటు వీరిని కూడా పంజాబ్‌కు తరలించి, అక్కడి నుంచి పాకిస్థాన్‌కు పంపేందుకు అధికారులు సిద్ధమయ్యారు. దీనిపై ఇష్తికర్ అలీ కుటుంబం హైకోర్టును ఆశ్రయించింది. వారి పిటిషన్‌పై విచారణ జరిపిన జస్టిస్ రాహుల్ భారతి, పిటిషనర్లను జమ్ముకశ్మీర్ కేంద్రపాలిత ప్రాంతం విడిచి వెళ్లమని బలవంతం చేయవద్దని ఆదేశిస్తూ బహిష్కరణపై స్టే విధించారు. ఈ ఆదేశం ప్రతివాదుల అభ్యంతరాలకు లోబడి ఉంటుందని పేర్కొన్నారు. పిటిషనర్ల ఆస్తి వివరాలపై అఫిడవిట్ దాఖలు చేయాలని పూంచ్ డిప్యూటీ కమిషనర్‌ను ఆదేశిస్తూ, తదుపరి విచారణను మే 20కి వాయిదా వేశారు. ఈ బహిష్కరణ నోటీసు వెనుక తన మేనమామతో ఉన్న భూవివాదమే కారణమని ఇష్తికర్ అలీ ఆరోపిస్తున్నారు. "మాకు దాదాపు ఐదు హెక్టార్ల భూమి ఉంది. మరో రెండు హెక్టార్లను మా మేనమామ అక్రమంగా ఆక్రమించుకున్నారు. మా భూమిని తిరిగి ఇవ్వకూడదనే ఉద్దేశంతోనే వారు ఈ కుట్ర పన్నారు" అని అలీ పేర్కొన్నారు. అధికారిక వర్గాల సమాచారం ప్రకారం, అలీ తల్లిదండ్రులు ఫఖుర్ దిన్, ఫాతిమా బీ 1965 యుద్ధ సమయంలో పీవోకేకు వెళ్లి, అక్కడి ట్రాల్‌ఖల్ శరణార్థి శిబిరంలో కొన్నేళ్లు గడిపి, 1983లో తమ పిల్లలతో సహా తిరిగి సల్వా గ్రామానికి వచ్చారు. 1997-2000 మధ్యకాలంలో జమ్ముకశ్మీర్ ప్రభుత్వం వారిని శాశ్వత నివాసితులుగా గుర్తించింది. అయితే, వారి పౌరసత్వ దరఖాస్తు మాత్రం కేంద్ర ప్రభుత్వం వద్ద ఇంకా పెండింగ్‌లో ఉంది. "మా తల్లిదండ్రులు, పూర్వీకులంతా ఈ గ్రామంలోనే ఖననం చేయబడ్డారు. మా కుటుంబానికి ఇక్కడ శతాబ్దాల చరిత్ర ఉంది. మా కుటుంబంలో సైన్యంలో పనిచేస్తున్న వారితో సహా 200 మందికి పైగా సభ్యులున్నారు. ఇలాంటి సమయంలో ఈ నోటీసు రావడం మాకు దిగ్భ్రాంతి కలిగించింది" అని అలీ తెలిపారు. ప్రస్తుతం ఆయన మాతా వైషో? దేవి పుణ్యక్షేత్రానికి బేస్ క్యాంప్ అయిన కత్రాలో విధులు నిర్వహిస్తున్నారు. ఆయనకు భార్య, ముగ్గురు పిల్లలు ఉన్నారు. "నేను ఈ దేశానికి చెందిన వాడిని కాదని చెప్పడం జీవితంలో అత్యంత బాధాకరమైన క్షణం. నేను పాకిస్థాన్‌కు చెందినవాడిని కాదు, అక్కడ నాకెవరూ లేరు. నేను భారతీయుడిని, ఇదే నా దేశం. పోలీసు శాఖను నా ప్రాణం కంటే ఎక్కువగా ప్రేమిస్తున్నాను. దేశం కోసం ప్రాణత్యాగం చేయడానికైనా సిద్ధం" అని అలీ ఉద్వేగంగా అన్నారు. పీవోకేకు చెందిన వాళ్లమనే కారణంగా తనను శత్రు దేశానికి అప్పగించరని భావిస్తున్నామని, ప్రధాని నరేంద్ర మోదీ, హోం మంత్రి అమిత్ షా నాయకత్వంపై తనకు పూర్తి విశ్వాసం ఉందని ఆయన అన్నారు. క్లిష్ట సమయంలో తమకు అండగా నిలిచిన న్యాయవాదుల బృందానికి, సామాజిక కార్యకర్త సఫీర్ చౌదరికి అలీ కృతజ్ఞతలు తెలిపారు.

## పాకిస్థాన్ మహిళతో రహస్య వివాహం.. సీఆర్పీఎఫ్ జవాన్‌పై వేటు



పాకిస్థానీ మహిళను వివాహం చేసుకున్న విషయాన్ని గోప్యంగా ఉంచడంతో పాటు, ఆమె వీసా గడువు ముగిసిన తర్వాత కూడా దేశంలో ఉండేందుకు సహకరించినందుకు సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ (సీఆర్పీఎఫ్)కు చెందిన ఓ జవాన్‌ను విధుల నుంచి తొలగించారు. ఇటీవల జరిగిన పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో ఈ వ్యవహారం వెలుగు చూడటం ప్రాధాన్యత సంతరించుకుంది. సీఆర్పీఎఫ్ 41వ బెటాలియన్‌లో పనిచేస్తున్న మునీర్ అహ్మద్ అనే జవాన్, గత ఏడాది మే నెలలో వీడియో కాల్ ద్వారా పాకిస్థాన్‌కు చెందిన ఒక మహిళను వివాహం చేసుకున్నట్లు అధికారులు గుర్తించారు. అనంతరం ఆ మహిళ వీసాపై భారతదేశానికి చేరుకుంది. అయితే, కీలకమైన ఈ వివాహ సమాచారాన్ని మునీర్ అహ్మద్ తన ఉన్నతాధికారులకు తెలియజేయకుండా రహస్యంగా ఉంచారు. ఇటీవల పహల్గామ్ ప్రాంతంలో ఉగ్రవాదుల దాడి జరిగిన విషయం తెలిసిందే. ఈ ఘటన తర్వాత, దేశంలో నివసిస్తున్న పాకిస్థాన్ జాతీయులు తమ స్వదేశానికి తిరిగి వెళ్లాలని భారత ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆదేశాల అమలు ప్రక్రియలో భాగంగా అధికారులు ఆరా తీయగా మునీర్ అహ్మద్ భార్య విషయం బయటపడింది. అంతేకాకుండా, ఆమె వీసా గడువు ఇప్పటికే ముగిసిపోయిందని, అయినప్పటికీ ఆమె ఇక్కడే నివసిస్తోందని అధికారులు నిర్ధారించుకున్నారు. ఈ పరిణామాల నేపథ్యంలో, సీఆర్పీఎఫ్ ఉన్నతాధికారులు మునీర్ అహ్మద్ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించారు. నిబంధనలను ఉల్లంఘించడంతో పాటు, జాతీయ భద్రతకు సంబంధించిన సున్నితమైన అంశంలో బాధ్యతారాహిత్యంగా ప్రవర్తించారని నిర్ధారించి, అతడిని తక్షణమే సర్వీసు నుంచి తొలగిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. "పాకిస్థానీ జాతీయురాలితో వివాహ విషయాన్ని దాచిపెట్టడం, వీసా గడువు ముగిసిన మహిళకు ఆశ్రయం కల్పించడం వంటివి తీవ్రమైన నిబంధనల ఉల్లంఘన కిందకు వస్తాయి. జాతీయ భద్రతకు భంగం కలిగించే అవకాశం ఉన్నందున ఈ కఠిన చర్యలు తీసుకున్నాం" అని సీఆర్పీఎఫ్ ప్రతినిధి ఒకరు మీడియాకు వెల్లడించారు.

## అధికారిపై చేయి చేసుకున్న కార్పొరేటర్... జీహెచ్ఎంసీ కమిషనర్ హెచ్చరిక!

**జీహెచ్ఎంసీ అధికారిపై చేయి చేసుకున్నట్లు కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్‌పై ఆరోపణలు**

**విధులకు ఆటంకం, దాడి అభియోగాలపై అబిడ్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు**

**బీఎన్ఎస్ యాక్ట్ 132, 352 సెక్షన్ల నమోదు**

**అధికారులపై దాడులు సహించబోమన్న జీహెచ్ఎంసీ కమిషనర్ కర?న్**

**ఘటనపై అధికారుల నుంచి వివరాలు సేకరణ**

గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) అధికారిపై దాడికి పాల్పడ్డారన్న ఆరోపణలపై బీజేపీ కార్పొరేటర్ రాకేశ్ జైస్వాల్‌పై కేసు నమోదైంది. నగరంలోని అబిడ్స్ పోలీస్ స్టేషన్‌లో ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు. జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ విభాగానికి చెందిన సెక్షన్ అధికారి తన విధి నిర్వహణలో ఉండగా, కార్పొరేటర్ ఆయనపై దాడి చేశారని ఫిర్యాదు అందింది. ఫిర్యాదు ఆధారంగా పోలీసులు కేసు నమోదు చేశారు. ప్రభుత్వ ఉద్యోగి విధులకు ఆటంకం కలిగించడం (బీఎన్ఎస్ సెక్షన్ 132), దాడికి పాల్పడటం (బీఎన్ఎస్ సెక్షన్ 352) వంటి అభియోగాల కింద కేసు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. ఈ సంఘటనపై జీహెచ్ఎంసీ కమిషనర్ కర?న్ తీవ్రంగా స్పందించారు. విధి నిర్వహణలో ఉన్న అధికారులపై దాడులకు పాల్పడితే ఎట్టి పరిస్థితుల్లోనూ సహించేది లేదని స్పష్టం చేశారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలను కమిషనర్ సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. కార్పొరేటర్‌పై కేసు నమోదు చేసిన విషయాన్ని అబిడ్స్ పోలీసులు జీహెచ్ఎంసీ కమిషనర్‌కు తెలియజేశారు.




## ఒక్కసారిగా మారిన వాతావరణం.. హైదరాబాద్‌లో పలు ప్రాంతాల్లో వర్షం

**చర్లపల్లి, ఉప్పల్, కుషాయిగూడ ప్రాంతాల్లో వర్షం**

**ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం**

**తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షం**



హైదరాబాద్ నగరంలో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. మధ్యాహ్నం వరకు ఉండ తీవ్రంగా ఉండగా... సాయంత్రానికి చల్లబడింది. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు జిల్లాల్లో వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. హైదరాబాద్‌తో పాటు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. చర్లపల్లి, ఉప్పల్, కుషాయిగూడ, ఎల్బీనగర్ సహా పలు ప్రాంతాల్లో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిశాయి. ఈరోజు తెలంగాణలోని పలు ప్రాంతాల్లో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. ఆదిలాబాద్, నిర్మల్, వికారాబాద్, సంగారెడ్డి, కామారెడ్డి, రంగారెడ్డి, సిరిసిల్లలో ఈదురుగాలులతో కూడిన వర్షం కురిసే అవకాశం ఉందని తెలిపింది. హైదరాబాద్ నగరంలో భారీ వర్షం కురిసే అవకాశం ఉన్నందున నగరవాసులు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.

## రైతుల పట్ల జగన్ కు ఎప్పుడూ చిత్తశుద్ధి లేదు: మంత్రి నాదెండ్ల విమర్శలు




ఆంధ్రప్రదేశ్ రైతుల పట్ల జగన్ కు ఎప్పుడూ చిత్తశుద్ధి లేదని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో పేరుకుపోయిన బకాయిలను తమ ఎన్డీయే ప్రభుత్వం ప్రాధాన్యతగా తీసుకుని చెల్లించిందని సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. రైతుల సంక్షేమానికి, వారికి సకాలంలో చెల్లింపులు జరపడానికి తమ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని ఆయన స్పష్టం చేశారు. గత ప్రభుత్వం రైతులకు చెల్లించాల్సిన సుమారు రూ.1,674 కోట్ల బకాయిలను తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత చెల్లించిందని మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. రైతులకు ఆర్థికంగా అండగా నిలవడమే తమ ప్రభుత్వ లక్ష్యమని ఆయన పేర్కొన్నారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా 5.65 లక్షల మంది రైతుల నుంచి 35.94 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసిందని వివరించారు. ఇందుకు గాను రూ.8,277.59 కోట్లను కేవలం 24 గంటల వ్యవధిలోనే నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసినట్లు ఆయన వెల్లడించారు. అదేవిధంగా, ప్రస్తుత రబీ సీజన్‌లో కూడా ధాన్యం సేకరణ వేగంగా జరుగుతోందని మంత్రి తెలిపారు. ఇప్పటివరకు 1,16,627 మంది రైతుల నుంచి 12.38 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని, దీనికి సంబంధించిన రూ. 2,722.81 కోట్లను కూడా 24 గంటల్లోనే రైతుల ఖాతాలకు బదిలీ చేశామని ఆయన వివరించారు. రైతుల కష్టానికి తక్షణమే ప్రతిఫలం అందించాలనే ఉద్దేశ్యంతో ఈ సత్వర చెల్లింపుల విధానాన్ని అమలు చేస్తున్నట్లు పేర్కొన్నారు. రైతులకు అన్ని విధాలా మద్దతుగా నిలవడం, వారి ఉన్నతికి కృషి చేయడమే ఎన్డీయే కూటమి ప్రభుత్వ ప్రధాన అజెండా అని నాదెండ్ల మనోహర్ పునరుద్ఘాటించారు. గత ప్రభుత్వ వైఫల్యాలను సరిదిద్దుతూ, అన్నదాతలకు అండగా నిలుస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ఈ మేరకు పలు గ్రాఫ్ లను కూడా మంత్రి నాదెండ్ల సోషల్ మీడియాలో పంచుకున్నారు.

## పహల్గామ్ ఉగ్రదాడి తర్వాత.. ప్రధాని మోదీతో మొదటిసారి ఒమర్ అబ్దుల్లా భేటీ

జమ్ముకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా దేశ రాజధాని ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో సమావేశమయ్యారు. ప్రధానమంత్రి అధికారిక నివాసంలో వీరిద్దరి మధ్య భేటీ జరిగిందని అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ సమావేశం సుమారు 30 నిమిషాల పాటు కొనసాగింది. ఇటీవల జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రవాద దాడితో సహా పలు కీలక అంశాలపై ప్రధానమంత్రి మోదీ, ఒమర్ అబ్దుల్లా చర్చించినట్లు అధికారులు తెలిపారు. ముఖ్యంగా పర్యాటకులే లక్ష్యంగా జరిగిన ఈ దాడి ఘటన అనంతరం నెలకొన్న పరిస్థితులు, భద్రతాపరమైన అంశాలు వీరి మధ్య చర్చకు వచ్చినట్లు సమాచారం.

# అసలు నిర్మాణమే జరగని అమరావతికి పునర్ నిర్మాణం ఏంటి?

## కూటమి ప్రభుత్వంపై శైలజానాథ్ ఫైర్
## అప్పులన్నీ తెచ్చి అమరావతికే ఖర్చు చేస్తున్నారని విమర్శలు
## తద్వారా ప్రాంతీయ అసమానతలు పెంచుతున్నారని వ్యాఖ్యలు

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమంటే కేవలం అమరావతి మాత్రమే కాదని, తరతరాలుగా వెనుకబాటుకు గురైన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల ప్రజల ఆకాంక్షలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని వైసీపీ నేత సాకే శైలజానాథ్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అప్పులను కేవలం అమరావతి నిర్మాణానికే ధారపోయడం ద్వారా ప్రాంతీయ అసమానతలను మరింత పెంచుతున్నారని ఆయన మండిపడ్డారు. అసలు నిర్మాణమే జరుపుకోని అమరావతికి పునర్ నిర్మాణం ఏంటని ప్రశ్నించారు. గతంలో గ్రాఫిక్స్‌తో ఊదరగొట్టిన చంద్రబాబు ప్రభుత్వం, ఐదేళ్లలో తాత్కాలిక భవనాలు తప్ప రాజధానిలో ఒక్క శాశ్వత నిర్మాణం చేపట్టలేదని శైలజానాథ్ ఎద్దేవా చేశారు. రైతుల నుంచి బలవంతంగా లాక్కున్న 34 వేల ఎకరాలను బీడుగా మార్చి, ఇప్పుడు మళ్లీ 44 వేల ఎకరాలు సేకరిస్తామని, రైతులు ఇవ్వకపోతే 'కష్టంగానైనా' తీసుకుంటామని మంత్రి నారాయణ బెదిరించడం దారుణమని అన్నారు. "ఒకపక్క బస్టాండ్ కట్టడానికి డబ్బుల్లేవంటారు.. గన్నవరం అంతర్జాతీయ విమానాశ్రయం పక్కనే ఉండగా, మళ్లీ అమరావతిలో ఎయిర్‌పోర్ట్ ఎందుకు?" అని ఆయన ప్రశ్నించారు."దేశంలో జాతీయ రహదారి కిలోమీటరు నిర్మాణానికి సగటున రూ. 20 కోట్లు ఖర్చవుతుంటే, అమరావతిలో మాత్రం కిలోమీటర్‌కు ఏకంగా రూ. 59 కోట్లు ఎలా ఖర్చవుతుంది? ఈ డబ్బంతా ఎవరి జేబుల్లోకి పోతోంది?" అని శైలజానాథ్ నిలదీశారు. ఈ పనులకు టెండర్లు పిలవకుండా, కావాల్సిన వారికి నామినేషన్ పద్ధతిలో కట్టబెట్టడం వెనుక భారీగా కమీషన్ల బాగోతం నడుస్తోందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. అమరావతి ముంపు ప్రాంతమని, అందుకే రూ. 1100 కోట్లతో వరద నివారణ పనులు చేపట్టకపోతే రుణాలు ఇవ్వమని బ్యాంకులు చెప్పిన విషయాన్ని ఆయన గుర్తుచేశారు. అంటే,




తెలిసీ ముంపు ప్రాంతంలో రాజధాని కట్టడానికి వేల కోట్లు తగలేస్తున్నారని విమర్శించారు.వెనుకబడిన రాయలసీమ, ఉత్తరాంధ్ర ప్రాంతాల అభివ ృద్ధిని గాలికొదిలేసి, తెచ్చిన అప్పులన్నీ అమరావతికే ఖర్చు చేయడం వెనుక ఉన్న ఆంతర్యమేమిటో ప్రభుత్వం ప్రజలకు సమాధానం చెప్పాలని శైలజానాథ్ డిమాండ్ చేశారు. తాము చేసిన ఆరోపణల్లో నిజం లేకపోతే, ప్రభుత్వం ఆధారాలతో సహా బయటపెట్టాలని ఆయన సవాల్ విసిరారు.

# మంగపేట మండలం లో ఘనంగా బిఆర్ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పుట్టినరోజు వేడుకలు





**ములుగు జిల్లా బ్యూరో: మే 3( పల్లె వెలుగు** మంగపేట మండలంలో కాకులమర్రి లక్ష్మణ్ బాబు పుట్టినరోజు సందర్బంగా మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ ఆధ్వర్యంలో శివాలయం లో ప్రత్యేక పూజలు చేసి అనంతరం కస్తూరిబాయి వ ృద్ధాశ్రయంలో కేక్ కట్ చేసి పండ్లు స్వీట్ పంపిణీ చేసి అన్నదాన కార్యక్రమం నిర్వహించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కుడుముల లక్ష్మి నారాయణ,జిల్లా నాయకులు కాకులమర్రి ప్రదీప్ రావు, తాటి క ృష?, పిఏసిఎస్ చైర్మన్ తోట రమేష్, మండల ప్రధాన కార్యదర్శి గుండేటి రాజుయాదవ్ ,మండల సీనియర్ నాయకులు చిట్టిమల్ల సమ్మయ్య,వాలీబాబా, తడూరి రఘు ,మల్లూర్ దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందం, మేడారం మాజీ ట్రస్ట్ బోర్డ్ డైరెక్టర్ చిలకమర్రి రాజేందర్, పూజారి శ్రీనివాస్ , పిఏసిఎస్ వైస్ చైర్మన్ కాడబోయిన నరేందర్, జిల్లా యూత్ ప్రధాన కార్యదర్శి బడిశా నాగరమేష్, పిఏసిఎస్ డైరెక్టర్ సిద్ధంశెట్టి లక్ష్మణ్ రావు ,జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి, మండల నాయకురాలు పార్వతి, అన్ని గ్రామ కమిటీ అధ్యక్షులు, పార్టీ సీనియర్ నాయకులు యూత్ నాయకులు సోషల్ మీడియా వారియర్స్, వివిధ హొదాలో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు ,



# ప్రపంచంలో అత్యంత విలువైన కంపెనీగా మైక్రోసాఫ్ట్

టెక్నాలజీ ప్రపంచంలో సుదీర్ఘ కాలంగా అగ్రస్థానంలో కొనసాగుతున్న ఆపిల్‌ను వెనక్కి నెట్టి, సాఫ్ట్‌వేర్ దిగ్గజం మైక్రోసాఫ్ట్ ప్రపంచంలోనే అత్యంత విలువైన కంపెనీగా అవతరించింది. క్లౌడ్ కంప్యూటింగ్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) రంగాలలో కనబరుస్తున్న అసాధారణ వ ృద్ధి మైక్రోసాఫ్ట్‌కు ఈ ఘనతను సాధించిపెట్టింది. శుక్రవారం నాడు అమెరికా స్టాక్ మార్కెట్లు ముగిసే సమయానికి మైక్రోసాఫ్ట్ మార్కెట్ క్యాపిటలైజేషన్ (మార్కెట్ విలువ) 3.235 ట్రిలియన్ డాలర్లకు చేరుకుంది. ఇదే సమయంలో, ఐఫోన్ తయారీదారు ఆపిల్ మార్కెట్ విలువ 3.07 ట్రిలియన్ డాలర్ల వద్ద ముగిసింది. దీంతో టెక్ ప్రపంచంలో మైక్రోసాఫ్ట్ అగ్రపీఠాన్ని కైవసం చేసుకుంది. ఈ జాబితాలో ప్రముఖ చిప్ తయారీ సంస్థ ఎన్విడియా 2.76 ట్రిలియన్ డాలర్ల మార్కెట్ విలువతో మూడో స్థానంలో నిలిచినట్లు 'ది ఇనార్మేషన్' న్యూస్‌లెటర్ నివేదించింది.గత గురువారం విడుదలైన మార్చి త్రైమాసిక ఆర్థిక ఫలితాలు విశ్లేషకుల అంచనాలను మించిపోవడంతో మైక్రోసాఫ్ట్ షేర్లు భారీగా పెరిగాయి. తమ క్లౌడ్ సేవలు, ఏఐ ఉత్పత్తులకు డిమాండ్ స్థిరంగా కొనసాగుతోందని కంపెనీ సీఈఓ పెట్టుబడిదారుల సమావేశంలో హైలైట్ చేశారు. ముఖ్యంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, క్లౌడ్ కంప్యూటింగ్‌పై మైక్రోసాఫ్ట్ వ్యూహాత్మకంగా ద ృష్టి సారించడంపై పెట్టుబడిదారులలో విశ్వాసం పెరుగుతోందని ఈ ఏడాది కంపెనీ షేర్ల పనితీరు సూచిస్తోంది. 2015 అక్టోబర్‌లో కూడా అజూర్ క్లౌడ్ వ్యాపారం ఆదాయం రెట్టింపు కావడంతో మైక్రోసాఫ్ట్ షేర్లు 10 శాతం పెరిగిన విషయాన్ని ఇన్వెస్టోపీడియా గుర్తుచేసింది.మరోవైపు, ఆపిల్ కూడా తొలి త్రైమాసికంలో ఐఫోన్ అమ్మకాల జోరుతో అంచనాలను మించిన ఫలితాలను ప్రకటించింది. అయినప్పటికీ, వాణిజ్య సుంకాల (టారిఫ్‌లు) రూపంలో కంపెనీ ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటోంది. ఆపిల్ తన సప్లై చెయిన్ లో దిగుమతి చేసుకున్న భాగాలపై ఎక్కువగా ఆధారపడటమే ఇందుకు కారణం. ఈ సుంకాల ప్రభావం కారణంగా, ఈ ఏడాది ప్రారంభం నుంచి ఆపిల్ షేర్ ధర సుమారు 18 శాతం క్షీణించింది. ఇది ప్రధాన టెక్నాలజీ కంపెనీలలో అతిపెద్ద క్షీణతలలో ఒకటి కావడం గమనార్హం. ప్రస్తుత పరిస్థితులు మారకపోతే, ఈ త్రైమాసికంలో సుంకాల కారణంగా అదనంగా 900 మిలియన్ డాలర్ల భారం పడవచ్చని యాపిల్ సీఈఓ టిమ్ కుక్ సూచించారు. డౌ జోన్స్ మార్కెట్ డేటా ప్రకారం, ఈ సంవత్సరం ప్రారంభంలో ఏ కంపెనీ మార్కెట్ విలువలోనైనా ఆపిల్ క్షీణతే అతిపెద్దది. టెస్లా కూడా ఈ ఏడాది భారీగా (29%) షేర్ల పతనాన్ని చవిచూసింది. మొత్తంగా, క్లౌడ్, ఏఐ రంగాల్లో మైక్రోసాఫ్ట్ దూకుడు, మరోవైపు ఆపిల్ ఎదుర్కొంటున్న వాణిజ్య సవాళ్లు ఈ మార్కెట్ విలువ మార్పునకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి.

# అలాంటి నిర్మాణాలను పేల్చేస్తామంటూ పాక్ రక్షణ మంత్రి హెచ్చరిక


సింధూ నదీ జలాల ఒప్పందం విషయంలో భారత్, పాకిస్థాన్ మధ్య మాటల యుద్ధం ముదురుతోంది. సింధూ నదీ జలాలను భారత్ మళ్లించేందుకు ఎలాంటి నిర్మాణాలు చేపట్టినా వాటిని ధ్వంసం చేస్తామని పాకిస్థాన్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ హెచ్చరించారు. ఓ మీడియా సంస్థతో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. పాకిస్థాన్ వాటా నీటిని మళ్లించేందుకు భారత్ చేసే ఏ ప్రయత్నమైనా తమ దేశంపై దాడిగా పరిగణిస్తామని ఆయన అన్నారు. "ఒకవేళ భారత్ అలాంటి నిర్మాణ ప్రయత్నం చేస్తే, పాకిస్థాన్ ఆ నిర్మాణాన్ని నాశనం చేస్తుంది" అని ఆసిఫ్ పేర్కొన్నారు. ఇటీవల పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడి నేపథ్యంలో ఇరు దేశాల మధ్య ఉద్రిక్తతలు పెరిగాయి. ఈ దాడి తర్వాత, దశాబ్దాల నాటి సింధూ జలాల ఒప్పందం అమలును భారత్ పక్కన పెట్టే ఆలోచనలో ఉంది. భారత్ ఒకవేళ ఒప్పందాన్ని నిలిపివేస్తే, అది పాకిస్థాన్ వ్యవసాయ ఆధారిత ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రతికూల ప్రభావం చూపుతుందని, దీర్ఘకాలికంగా నష్టం వాటిల్లుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ నేపథ్యంలో పాక్ రక్షణ మంత్రి చేసిన తాజా వ్యాఖ్యలు ప్రాధాన్యత సంతరించుకున్నాయి. ఖ్వాజా ఆసిఫ్ వ్యాఖ్యలపై బీజేపీ తీవ్రంగా స్పందించింది. ఆ పార్టీ జాతీయ అధికార ప్రతినిధి షానవాజ్ హుస్సేన్ మాట్లాడుతూ, ఇలాంటి బెదిరింపులు పాకిస్థానీయులలో ఉన్న భయాన్ని సూచిస్తున్నాయని అన్నారు. "ఖ్వాజా ఆసిఫ్ భయంతో వణికిపోతున్నారు. ఆయన పాకిస్థాన్ రక్షణ మంత్రి అయినప్పటికీ, నియంత్రణ ఆయన చేతుల్లో లేదు. ఆయన కేవలం 'ప్రకటనల మంత్రి', నిరంతరం బెదిరింపులు చేస్తున్నారు. పాకిస్థానీయుల భయం స్పష్టంగా కనిపిస్తోంది. వారికి రాత్రుళ్లు నిద్ర పట్టడంలేదు" అని అన్నారు. సింధూ



జలాల ఒప్పందంపై పాకిస్థాన్ నేతలు గతంలో కూడా పలు సందరాల్లో తీవ్ర వ్యాఖ్యలు చేశారు. పాక్ మాజీ విదేశాంగ మంత్రి, పాకిస్థాన్ పీపుల్స్ పార్టీ అధినేత బిలావల్ భుట్టో జర్దారీ గతంలో మాట్లాడుతూ, సింధూ నదిలో నీరు పారకపోతే రక్తం పారుతుందంటూ రెచ్చగొట్టే వ్యాఖ్యలు చేశారు. సింధూ నది, దాని నాగరికతకు తామే నిజమైన సంరక్షకులమని ఆయన పేర్కొన్నారు.

## పొలిటికల్ ఎంట్రీపై నటుడు అజిత్ ఆసక్తికర వ్యాఖ్యలు

కోలీవుడ్ నటుడు అజిత్ కుమార్ రాజకీయాల్లోకి రావడంపై తాజాగా ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. సినిమా ఇండస్ట్రీలోకి వచ్చి 33 ఏళ్లు పూర్తి చేసుకున్న సందరరేగా తాజాగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ సందరరేగా రాజకీయాల్లోకి వస్తున్న సినీ నటీనటులందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. అయితే, వ్యక్తిగతంగా తనకు రాజకీయాల్లోకి వచ్చే ఉద్దేశం లేదని అజిత్ స్పష్టం చేశారు. పాలిటిక్స్ అంటే తనకు ఆసక్తి లేదని తెలియజేశారు. ఇక, రాజకీయాల్లో మార్పు తీసుకురాగలమనే విశ్వాసంతో అడుగులు వేస్తున్న వారందరూ విజయం సాధించాలని ఈ సందరరేగా ఆయన ఆకాంక్షించారు. ఈ సందరరేగా ఇటీవల కొత్త రాజకీయ పార్టీ స్థాపించి, రాజకీయాల్లోకి వచ్చిన తన




మిత్రుడు, దళపతి విజయ్ పొలిటికల్ ఎంట్రీని సాహసోపేతమైన నిర?యంగా అజిత్ పేర్కొన్నారు. కాగా, 140 కోట్ల జనాభా కలిగిన ఇండియాలో వివిధ మతాలు, జాతులు, భాషలు కలిగిన ప్రజలు సామరస్యంగా జీవించడం గొప్ప విషయమని అజిత్ కొనియాడారు. ఇంతటి వైవిధ్యాన్ని కలిగి ఉన్న దేశాన్ని ఏకతాటిపై నడిపించడం కేవలం రాజకీయ నాయకులకే సాధ్యమవుతుందన్నారు. ఇటీవలే అజిత్‌కు కేంద్ర ప్రభుత్వం పద్మభూషణ్ అవార్డుతో సత్కరించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా తాను రాష్ట్రపతి భవన్‌ను సందర్శించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అక్కడి భద్రతా ఏర్పాట్లు తనను ఆశ్చర్యానికి గురి చేశాయని ఆయన వెల్లడించారు. దేశ నాయకులు తమ జీవితాలను ఎలా గడుపుతున్నారో అప్పుడే తనకు అర్థమైందని అజిత్ చెప్పారు. ఒక దేశాన్ని లేదా రాష్ట్రాన్ని బాధ్యతగా నడిపించడం చాలా కష్టమైన పని అని తాను అప్పుడు గ్రహించానన్నారు. అందుకే నటుడు విజయ్ పాలిటిక్స్‌లోకి రావడం సాహసోపేతమైన నిర?యమని ఆయన చెప్పుకొచ్చారు.

# నెలకు రూ.60 వేల జీతం... జాబ్ నోటిఫికేషన్ విడుదల చేసిన ఏపీ ప్రభుత్వం

**ఆంధ్రప్రదేశ్ ప్రణాళికా శాఖలో 175 యంగ్ ప్రొఫెషనల్స్ పోస్టులు**
**కాంట్రాక్టు పద్ధతిలో ఏడాది కాలానికి నియామకం**
**ఎంబీఏ లేదా పీజీ ఉత్తీర?త అర్హత**
**ఎంపికైన వారికి నెలకు రూ.60,000 వేతనం**
**నియోజకవర్గాల విజన్ ప్లాన్, %ూ%4 కార్యక్రమ సమన్వయానికి నియామకాలు**

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిరుద్యోగులకు శుభవార్త చెప్పింది. రాష్ట్ర ప్రణాళికా శాఖలో ఖాళీగా ఉన్న 175 యంగ్ ప్రొఫెషనల్స్ పోస్టులను కాంట్రాక్టు ప్రాతిపదికన భర్తీ చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేసింది. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాలకు సంబంధించిన విజన్ యాక్షన్ ప్లాన్ రూపకల్పన, ప్రభుత్వ %ూ%4 కార్యక్రమాల సమన్వయం కోసం ఈ నియామకాలు చేపట్టనున్నట్లు ప్రభుత్వం పేర్కొంది.కొత్తగా ఏర్పడిన కూటమి ప్రభుత్వం ఈ పోస్టుల భర్తీకి చర్యలు చేపట్టింది. ప్రస్తుతం ఈ యంగ్ ప్రొఫెషనల్స్ నియామకాలు ఏడాది కాలానికి ఒప్పంద పద్ధతిలో జరుగుతాయి. అభ్యర్థుల పనితీరు, అవసరాల ఆధారంగా ఈ కాంట్రాక్టు కాలాన్ని భవిష్యత్తులో పొడిగించే అవకాశం ఉందని తెలుస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి నియోజకవర్గానికి ఒకరు చొప్పున ఈ యంగ్ ప్రొఫెషనల్స్ పనిచేయాల్సి ఉంటుంది. ఈ ఉద్యోగాలకు దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు ఎంబీఏ లేదా ఏదైనా పోస్ట్ గ్రాడ్యుయేట్ (పీజీ) డిగ్రీని కలిగి ఉండాలి. ఎంపికైన అభ్యర్థులకు నెలకు రూ. 60,000 చొప్పున వేతనం చెల్లించనున్నట్లు ప్రభుత్వం నోటిఫికేషన్‌లో స్పష్టం చేసింది. వయోపరిమితి విషయానికొస్తే, 2025 మే 1వ తేదీ నాటికి అభ్యర్థి వయసు 40 ఏళ్లు మించకూడదని పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థుల నుంచి ఆన్‌లైన్ విధానంలో మే 13వ తేదీ వరకు దరఖాస్తులను స్వీకరిస్తారు. అభ్యర్థుల ఎంపిక ప్రక్రియలో భాగంగా విద్యార్హతలు, రాత పరీక్ష, ఇంటర్వ్యూలను ప్రామాణికంగా తీసుకుంటారని ప్రభుత్వం తెలిపింది. ఈ పోస్టులకు సంబంధించిన విద్యార్హతలు, ఎంపిక విధానం, వేతనం తదితర పూర్తి వివరాల కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన

## పాకిస్థాన్‌కు మరో షాక్.. అన్ని రకాల మెయిల్స్, పార్సిళ్ల మార్పిడి నిలిపేసిన భారత్

ఇటీవల కశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడికి ప్రతిస్పందనగా, భారత ప్రభుత్వం పాకిస్థాన్‌పై పలు కీలక ఆంక్షలు విధించింది. ఇందులో భాగంగా, పాకిస్థాన్ నుంచి భారత్‌కు వచ్చే అన్ని రకాల మెయిల్స్, పార్సిళ్ల మార్పిడిని తక్షణమే నిలిపివేస్తున్నట్లు కేంద్రం ప్రకటించింది. వాయు మార్గం (విమానాల ద్వారా) లేదా ఉపరితల మార్గం (రోడ్డు, రైలు ద్వారా) ద్వారా వచ్చినా ఈ నిషేధం వర్తిస్తుందని స్పష్టం చేసింది.ఇప్పటికే పాకిస్థాన్ నుంచి ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ జరిగే అన్ని రకాల దిగుమతులపై భారత్ నిషేధం విధించిన విషయం తెలిసిందే. తాజాగా తీసుకున్న మెయిల్స్, పార్సిళ్ల నిలిపివేత నిర?యం ఈ ఆంక్షల పరంపరలో మరొకటి. అంతేకాకుండా, ఇరు దేశాల మధ్య సముద్ర మార్గ రవాణాను కూడా భారత్ మూసివేసింది. పాకిస్థాన్ జెండాతో ప్రయాణించే ఏ నౌక అయినా భారత ఓడరేవుల్లోకి ప్రవేశించకుండా నిషేధం విధించారు. అదే సమయంలో, భారతీయ నౌకలు కూడా పాకిస్థాన్ ఓడరేవులకు వెళ్లకూడదని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. ఈ ఆంక్షలన్నీ తక్షణమే అమల్లోకి వస్తాయని అధికారులు తెలిపారు. కాగా, పాకిస్థాన్ విమానాలు భారత గగనతలంపై ప్రయాణించకుండా ఇప్పటికే నిషేధం అమలులో ఉంది. వీటితో పాటు, పాకిస్థాన్‌కు ఎలక్ట్రానిక్స్, ఈ-కామర్స్ వస్తువుల ఎగుమతిని కూడా పరిమితం చేసే దిశగా భారత్ ఆలోచన చేస్తున్నట్లు సమాచారం. వీటిపై కూడా ఆంక్షలు విధించే అవకాశం ఉంది.

## తెలంగాణలో 33 జిల్లాలకు గాను 32 జిల్లాల మీదుగా జాతీయ రహదారులు వెళుతున్నాయి: కిషన్ రెడ్డి

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం గత పదేళ్లలో తెలంగాణలో జాతీయ రహదారుల నిర్మాణం వేగవంతం చేసిందని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రహదారుల అభివ ృద్ధికి తమ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గత దశాబ్ద కాలంలో తెలంగాణలో జాతీయ రహదారులను అభివ ృద్ధి చేస్తున్నట్లు పేర్కొన్నారు. 2014 నాటికి తెలంగాణలో కేవలం 2,500 కిలోమీటర్ల మేర జాతీయ రహదారులు ఉండగా, ప్రస్తుతం వాటి పొడవు 5,200 కిలోమీటర్లకు చేరుకుందని వెల్లడించారు. రాష్ట్రంలోని మొత్తం 33 జిల్లాలకు గాను, 32 జిల్లాల మీదుగా ఇప్పుడు జాతీయ రహదారులు వెళుతున్నాయని తెలిపారు. రహదారుల అభివ ృద్ధి జరిగితేనే రాష్ట్రానికి పెట్టుబడులు వస్తాయని, అనుసంధానం అత్యంత కీలకమని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందరరేగా వాజ్‌పేయి హయాంలోని ఎన్డీయే ప్రభుత్వం ప్రవేశపెట్టిన 'స్వర? చతురుజి' పథకాన్ని కిషన్ రెడ్డి గుర్తుచేశారు. అయితే, 2004లో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్ల నిర్మాణంపై లక్షల కోట్ల రూపాయల ఖర్చు ఎందుకంటూ విమర్శించి, ఆ ప్రాజెక్టును ముందుకు తీసుకెళ్లలేదని ఆరోపించారు. ప్రస్తుత మోదీ ప్రభుత్వం రహదారుల అనుసంధానం కోసం అధిక నిధులు కేటాయిస్తోందని, పెట్టుబడులు ఆకర్షించే అవకాశం ఉన్న అన్ని ప్రాంతాలకు రోడ్డు మార్గాలను నిర్మిస్తున్నామని అన్నారు. తెలంగాణలో రింగ్ రోడ్ల అభివ ృద్ధి పనులు కూడా జరుగుతున్నాయని కిషన్ రెడ్డి తెలిపారు. హైదరాబాద్-శ్రీశైలం మధ్య ప్రయాణ సమయాన్ని తగ్గించేందుకు రోడ్డు విస్తరణ పనులు చేపడుతున్నామని, అలాగే హైదరాబాద్-విజయవాడ మధ్య ఆరు లైన్ల రహదారి నిర్మాణానికి ప్రయత్నాలు చేస్తున్నామని ఆయన వివరించారు.

## పహల్గామ్ ఉగ్రదాడి గురించి అమెరికాకు తెలుసు.. నివేదిక ఉంది: కేఏ పాల్

పహల్గామ్ ఉగ్రదాడి గురించి అమెరికాకు తెలుసని ప్రజాశాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఉగ్రదాడికి సంబంధించిన పూర్తి సమాచారం అమెరికా ఇంటెలిజెన్స్ వద్ద ఉందని అన్నారు. పహల్గామ్‌లో దాడులు ఎవరు చేశారు, ఎందుకు చేశారు, వారి వెనుక ఎవరున్నారనే విషయాలు అమెరికా నివేదికలో ఉన్నాయని వ్యాఖ్యానించారు. ఈ దాడి ఎవరు, ఎవరి కోసం చేశారనే వివరాలు కూడా నివేదికలో ఉన్నాయని తెలిపారు. వాషింగ్టన్ పోస్ట్ జర్నలిస్టును టర్కీలోని సౌదీ ఎంబసీలోనే ముక్కలు ముక్కలు చేశారని, అది చేయించింది ఎవరు, చేసింది ఎవరో కూడా అందరికీ తెలుసని అన్నారు. ఈ దురెటనను ప్రపంచమంతా ఖండించిందని, కానీ ట్రంప్ మాత్రం మిలియన్ల డాలర్లు తీసుకొని సౌదీని కాపాడారని ఆరోపించారు. రాజకీయాల్లో డబ్బుతో ఎవరినైనా కొనేసే కుట్రలు చేస్తున్నారని, ఆ చట్టాన్ని కూడా డబ్బుతో కొనేస్తున్నారని విమర్శించారు. రష్యా-ఉక్రెయిన్ యుద్ధం గురించి మాట్లాడుతూ, రష్యా ఆక్రమించిన 20 శాతం ఉక్రెయిన్ ప్రాంతాన్ని రష్యాకు ఇచ్చేయాలని ట్రంప్ మాట్లాడుతున్నారని, దీనిని తాను తీవ్రంగా ఖండిస్తున్నానని అన్నారు. ట్రంప్ ప్రకారం చైనా ఆక్రమించిన భారత భూభాగాన్ని చైనాకు ఇచ్చేయాలా అని ప్రశ్నించారు. ఆ విషయానికి వస్తే చైనా ఆక్రమించిన హాంకాంగ్, పాకిస్థాన్, శ్రీలంక, బంగ్లాదేశ్, నేపాల్ ప్రాంతాలను కూడా ఆ దేశానికే ఇచ్చేయాలా అని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.



# తెలంగాణలో వర్షాలే వర్షాలు



హైదరాబాద్, మే 3: తెలంగాణలో వాతావరణం ఒక్కోసారి ఒక్కోలా మారిపోతుంది. అప్పటి వరకు వేడి గాలులు, ఎండవేడిమితో అల్లాడిపోతున్న ప్రజలకు సాయంత్రం కాగానే చల్లటి వాతావరణం ఉపశమనాన్ని ఇస్తోంది. అంతేకాకుండా ఉన్నట్టుండి వర్షాలు కూడా పడుతున్నాయి. ఉదయం ఎండగా ఉంటూ.. సాయంత్రం వేళల్లో ఆహ్లాదకరమైన వాతావరణంతో ప్రజలకు ఊరట కలిగిస్తోంది. ఇదిలా ఉండగా.. తెలంగాణలో వర్షాలపై వాతావరణ శాఖ కీలక అప్డేట్ ఇచ్చింది. రాష్ట్రాన్ని భారీ వర్షాలు ముంచెత్తనున్నట్లు పేర్కొంది. ఏయే జిల్లాలో వర్షాలు పడనున్నాయో వెల్లడించింది. రాష్ట్రంలో రానున్న మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది. రేపటి నుంచి మూడు వర్షాలు పడనున్నాయి. బంగాళాఖాతంలో ఉత్తర, దక్షిణ ద్రోణి ప్రభావంతో ఈ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ వెల్లడించింది. ఉదయం పూట ఎండలు దంచికొట్టినప్పటికీ సాయంత్రం వేళల్లో వర్షాలు పడే అవకాశం ఉంది. గంటకు 40 నుంచి 50 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయని.. ఈదురుగాలులతో కూడిన వర్షం పడనున్నట్లు వెదర్ రిపోర్ట్ చెబుతోంది. రాష్ట్రంలో ఏయే జిల్లాలో వర్షాలు పడతాయనే విషయాన్ని కూడా వాతావరణ వాఖ ప్రకటించింది. రెండో పెళ్లి కనార్మే చేసిన జాను లిరి.. అతడి ఫొటో షేర్ చేసి మరీ.. ముఖ్యంగా ఖమ్మం, మహబూబాబాద్ నల్లగొండ, వరంగల్, జనగాం, సూర్యాపేట, కొత్తగూడెం, ములుగు జిల్లాల్లో వర్షాలు పడే అవకాశం ఎక్కువగా ఉంది. వర్షాల నేపథ్యంలో ప్రజలు అప్రమత్తమంగా ఉండగాలని వాతావరణ శాఖ అధికారులు సూచిస్తున్నారు. మరోవైపు అకాల వర్షాలకు రైతులు అల్లాడిపోతున్నారు. ఇటీవల రాష్ట్రంలోని పలు జిల్లాల్లో వర్షం కురవగా.. పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. ఆరుగాలం శ్రమించి పండించిన పంట చేతికి రాకముందే వర్షానికి దెబ్బతినడంతో రైతులు బాధ వర?ణాతీతమనే చెప్పుకోవాలి. ఈదురుగాలలు, ఉరుములు, మెరుపులతో పాటు వడగళ్ల వర్షంతో పంటలకు అపారనష్టం వాటిల్లింది.

## 25 ఏళ్ల వరకు నో డ్రైవింగ్ లైసెన్స్.. మైనర్లు దొరికారంటే జరిగేది ఇదే..



హైదరాబాద్: భారతదేశంలో 18 ఏళ్ల కంటే తక్కువ వయస్సు ఉన్న వ్యక్తులు వాహనం నడపడం చట్టవిరుద్ధం. మైనర్లు డ్రైవింగ్ చేస్తూ చిక్కితే కఠిన చర్యలు తప్పవని పోలీసు అధికారులు హెచ్చరిస్తున్నారు. మైనర్లు డ్రైవింగ్ చేస్తే దొరికితే తల్లిదండ్రులు లేదా వాహన యజమానులకు ఏడాది పాటు లైసెన్స్ సీజ్ చేయడంతో పాటు భారీగా జరిమానా, జైలు శిక్ష కూడా ఉంటుందని పోలీసులు పేర్కొన్నారు. అంతేకాకుండా 25 ఏళ్ల వయసు వచ్చే వరకు మైనర్ డ్రైవింగ్ లైసెన్స్ పొందడానికి అవకాశం ఉండదు. 1988 మోటారు వాహనాల చట్టం ప్రకారం,18 ఏళ్ల కంటే తక్కువ వయస్సు గలవారు వాహనం నడపడం కరెక్ట్ కాదు. మైనర్ డ్రైవింగ్ చేస్తే వాహనం రిజిస్ట్రేషన్ కూడా రద్దు చేయవచ్చు. రోడ్డు ప్రమాదాలను నివారించడానికి అధికారులు ఈ కఠిన చర్యలు తీసుకుంటున్నారు. కాబట్టి, మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా, మైనర్ల డ్రైవింగ్‌ను ప్రోత్సహించకుండా తల్లిదండ్రులు బాధ్యత వహించాలని పోలీసులు సూచిస్తున్నారు.

## నాణ్యమైన విధ్య వైద్యం అందిచడమే నాలక్ష్యం



నియోజికవర్గ ప్రజలకు మంచి నాణ్యమైన వైద్యంతో పాటు విధ్యార్థులకు నాణ్యమైన కార్పోరేట్ స్థాయి విధ్యను ఉచితంగా అందించడమే తన లక్ష్యం అని మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అన్నారు. శనివారం పట్టణంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న ప్రభుత్వ ఆసుపత్రి భవనంతో పాటు ప్రభుత్వ కళాశాల భవనాల నిర్మాణం పనులను జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్‌తో కలిసి పరిశీలించారు. ఈసందర‌రేగా ఎమ్మెల్యే మా ట్లాడుతూ ప్రభుత్వం కూడా విధ్యా, వైద్య రంగంపై ప్రత్యేక దృష్టితో ముందుకు సాగుతుందన్నారు. మన లక్షెట్టిపేట పట్టణంలో రానున్న రోజుల్లో విద్య వైద్యం విషయంలో రాష్ట్రంలోనే రోల్ మోడల్‌గా మన జిల్లా ఉండాలనే లక్ష్యంతో అధికా రులు, నాయకుల పర్యవేక్షణలో పనులు ఎప్పటికప్పుడు పరిశీలించి సంభందిత అధికారులతో చర్చిస్తున్నామన్నారు. ప్రభుత్వ కళాశాల, పాఠశాల భవన నిర్మాణం పనులు ప్రారంభించి సంవత్సరం కూడా పూర్తి కాలేదని కేవలం పది నెలల్లోనే పనులు చివరి దశకు చేరకున్నాయంటే ఇది రాష్ట్రంలోనే రికార్డు అన్నారు. వచ్చె నెల 12వ తారీకున ఆసుపత్రి భవనంతో పాటు కళాశాల, పాఠశాల భవనాలు కూడా ప్రారంభించేందుకు సిద్దం చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట ఆసుపత్రి సూపరిండెంట్ ఆకుల శ్రీనివాస్, మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ ఆరీఫ్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ చెల్ల నాగభూషణం, నాయకులు పూర?చందర్‌రావు, బొప్పు సుమన్, గడ్డం త్రిమూర్తి, గడ్డం శ్రీనివాస్, చింత అశోక్‌కుమార్, నలిమెల రాజుతో పాటు సంభందిత అధికారులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పోలేపల్లి గ్రామ పంచాయతీలో త్రిసభ్య కమిటీ విచారణ

పోలేపల్లి గ్రామపంచాయతీలో జరిగిన అవినీతి, అక్ర మాలపై కలెక్టర్ ఏర్పాటు చేసిన త్రిసభ్య క మిటీ శనివారం మరో పర్యాయం విచారణ చే పట్టింది. డీఆర్డీఏ నర్సింహులు, పీఆర్ ఈఈ నరేందర్‌రెడ్డి, జడ్చర్ల ఎంపీడీవో విజయ్‌కుమా ర్‌ల త్రిసభ్య కమిటీ సభ్యులు పోలేపల్లి గ్రామ పంచాయతీలో 2019-20 నుంచి 2023-24వ ఆర్థిక సంవత్సరం వరకు జరిగిన అవినీతి, అ క్రమాలపై మాజీ సర్పంచ్ చేతనరెడ్డి, బదిలీ పై వెళ్లిన గ్రామపంచాయతీ కార్యదర్శి శివప్ర సాద్‌లతో విచారణ నిర్వహించారు. ఐదు సం వత్సరాలలో రూ. కోటీ 73లక్షలు అవినీతి, అ క్రమాలు జరిగాయంటూ గత సంవత్సరం సె ప్టెంబరులో అప్పటి డీఎల్‌పీవో పండరీనాథ్ విచారణ చేపట్టి, పూర్తి నివేదికను కలెక్టర్‌కు అప్పగించారు. ఆ అంశంపై తాజాగా పూర్తి విచారణ చేపట్టి నివేదికను అందచేయాలం టూ త్రిసభ్య కమిటీని కలెక్టర్ ఏర్పాటు చేశా రు. కలెక్టర్ ఆదేశాల మేరకు పోలేపల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో గత నెల 16న చేపట్టిన విచారణలో మాజీ సర్పంచ్ హాజరు కాకపోవడంతో తాజాగా మరొక పర్యాయం వి చారణ చేపట్టారు. ఈ విచారణలో మాజీ స ర్పంచ్ చేతనరెడ్డితో పాటు ఆమె భర్త రాం చంద్రారెడ్డి సైతం హాజరయ్యారు. ఎక్స్‌కవేటర్ లతో పనులు నిర్వహించినట్లుగా ఎంబీ రికా ర్డు లేకుండానే డబ్బులను డ్రా చేసినట్లు, అ లాగే సీసీ కెమెరాలకు సైతం లక్షల రూపా యలు వెచ్చించినట్లు మాజీ సర్పంచ్, గ్రామ పంచాయతీ కార్యదర్శిలపై అభియోగాలు వ చ్చాయి. రూ.5వేలకు పైగా చేపట్టిన పనులకు ఎంబీ రికార్డు చేసి, చేపట్టిన వారికి చెక్కుల ను ఇవ్వాల్సి ఉండగా, అందుకు భిన్నంగా వ్య వహరించినట్లుగా అభియోగాలు పొక్కాయి. విచారణలో తాము ఎలాంటి అవినీతి, అక్ర మాలకు పాల్పడలేదంటూ మాజీ సర్పంచ్ చే తనరెడ్డి, ఆమె భర్త రాంచంద్రారెడ్డిలు విచార ణ కమిటీ సభ్యులకు వివరించారు.

## సమ్మర్ క్యాంప్‌లను సద్వినియోగం చేసుకోండి



వేసవి సెలవుల్లో విజ్ఞానంతో పాటు వినోదాన్ని పొందు తూ పాఠ్య పాఠ్యేతర అంశాలను నేర్చుకునే అవకాశం సమ్మర్ క్యాంప్‌ల ద్వారా లభిస్తుందని, ఈ అవకాశాన్ని ప్రతీ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. నస్పూర్ పట్టణంలోని కస్తూరా్బే బాలికల విద్యాల యంలో శనివారం జిల్లా స్థాయి బాలికల సమ్మర్ క్యాంప్‌ను జ్యోతి ప్రజ్వళన చేసి కలెక్టర్ ప్రారంభించారు. ఈ క్యాంప్‌లో స్పోకెన్ ఇంగ్లీష్, స్పీడ్ మ్యాథ్ ్స, డ్యాన్స్, మ్యూజిక్, యోగ, మెడిటేషన్, కంప్యూటర్, కోడింగ్, పెయిం టింగ్స్ మొదలైన అంశాలు ఈ సమ్మర్ క్యాంప్‌లో శిక్షణ ఇవ్వనున్నారు. ఈ సందర‌రేగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఒక విద్యార్థి ఈ శిక్షణలో పాల్గొనే అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు. ఇక్కడ నేర్చుకున్న వివిధ అం శాలు జీవితంలో ఎదగడానికి ఉపకరిస్తాయన్నారు. జిల్లాలోని 18 కేజీబీవీల నుంచి దాదాపు 200 మంది విద్యా ర్థినులు శిక్షణకు రావడానికి కృషి చేసిన స్పెషల్ ఆఫీసర్లను, టీచర్‌లను కలెక్టర్ అభినందించారు. ఈ క్యాంప్ పది హేను రోజులపాటు సక్రమంగా నడిపించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యా శా ఖ కోఆర్డినేటర్లు చౌదరి యశోదర, సత్యనారాయణమూర్తి, నస్పూర్ మండల విద్యాధికారి దామోదర్ రావు, క్యాంప్ కోఆర్డినేటర్ నస్పూర్ స్పెషల్ ఆఫీసర్ మౌనిక, అసిస్టెంట్ క్యాంప్ కోఆర్డినేటర్ స్వర?లత, జిల్లాలోని వివిధ కేజీబీవీల స్పెషల్ ఆఫీసర్లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోయింది



మహబూబ్‌నగర్ సిటీ : కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఏ హామీలు కూడా పూర్తి స్థాయిలో అమలు కావడం లేదని మహబూబ్‌నగర్ బీజేపీ ఎంపీ డీకే అరుణ అన్నారు. ఇవాళ(శనివారం) మహబూబ్‌నగర్ జిల్లా బీజేపీ పార్టీ కార్యాలయంలో ఎంపీ డీకే అరుణ మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర‌రేగా ఎంపీ డీకే అరుణ మీడియాతో మాట్లాడారు. ప్రజల ఆకాంక్ష మేరకు బీజేపీ ప్రభుత్వం పనిచేస్తుందని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన కులగణన తప్పుడు కులగణన అని విమర్శించారు. కేవలం ఎన్నికల కోసమే కులగణన అనే మాట మాట్లాడారని చెప్పారు. ప్రజల విశ్వాసాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కోల్పోయిందని ఎంపీ డీకే అరుణ విమర్శించారు. మొట్టమొదటి కులగణన 1931లో జరిగిందని ఎంపీ డీకే అరుణ గుర్తుచేశారు. ముస్లింలని బీసీ జాబితాలో చేర్చడం అంటే నిజమైన బీసీలను మోసం చేయడమేనని అన్నారు. 2026లో డీ లిమిటెషన్‌కి వెళ్తున్నామని అన్నారు. బీసీలు, ఓసీలకు నిజమైన న్యాయం చేసేది కేవలం ప్రధానమంత్రి నరేంద్రమోదీ మాత్రమేనని చెప్పారు. జనగణనతో పాటు కులగణన చేయడం ప్రధానమంత్రి నరేంద్రమోదీకి ఒక గొప్ప సంకల్పమని అన్నారు. పార్టీలకు సంబంధం లేకుండా ప్రతి ఒక పేద కుటుంబానికి డబుల్ బెడ్ రూమ్ ఇళ్లు ఇవ్వాలని కోరారు. ఎమ్మెల్యేలతో పాటుగా ఎంపీలకు కూడా డబుల్ బెడ్ రూమ్ ఇళ్లలో కోటాను కల్పించాలని.. ఈ విషయంపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి లేఖ రాస్తానని ఎంపీ డీకే అరుణ వెల్లడించారు.

## ఏటీఎంలో డబ్బులు డ్రా చేస్తున్నారా.. ఇది తెలుసుకోండి

డబ్బులు డ్రా చేసే వారినే లక్ష్యంగా చేసుకుని కొత్త రకం మోసానికి తెరలేపారు కొందరు దుండగులు. డబ్బు డ్రా చేసేందుకు వచ్చిన వ్యక్తులకు మాయ మాటలు చెప్పి డబ్బులు రాకుండా చేయడం.. ఆపై వారు వెళ్లిపోగానే ఆ డబ్బును ఈ కేటుగాళ్లు తీసేసుకోవడం చకచకగా జరిగిపోయేవి. ఇలా ఒకటి కాదు రెండు దాదాపు 12 సార్లు ఇదే విధంగా వినియోగదారులను మోసం చేసి డబ్బును కాజేశారు. అయితే తాము డబ్బును విత్ డ్రా చేయన్నప్పటికీ తమ అకౌంట్‌లో నుంచి డబ్బులు కట్ అయినట్లు మెసేజ్‌లు రావడంతో వినియోగదారులు అవాక్కయ్యారు. ఈ విషయాన్ని పోలీసులకు తెలపడంతో ఆ దుండగుల భరతం పట్టారు పోలీసులు. ఇంతకు ఏం జరిగిందో ఈ స్టోరీలో చదవండి. బ్యాంకు సెలవు రోజును ఎంచుకుని భద్రతా సిబ్బంది లేని ఏటీఎంలను లక్ష్యంగా చేసుకుని కొత్త తరహా దొంగతనాలకు తెరలేపిన అంతర్రాష్ట్ర దొంగలను తిరుమలగిరి పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఏటీఎంల వద్ద వీరు ఏ విధంగా దొంగతనం చేశారనే వివరాలను తిరుమలగిరి ఏసీపీ రమేష్ ఏబీఎన్-ఆంధ్రజ్యోతికి తెలియజేశారు.

## మరో పాక్ మంత్రి ఎక్స్ ఖాతాను బ్లాక్ చేసిన భారత్

పహల్గామ్ ఉగ్రదాడి నేపథ్యంలో భారత్, పాకిస్థాన్ మధ్య ఉద్రిక్తతలు తీవ్రస్థాయికి చేరుకుంటున్నాయి. ఈ క్రమంలో పాకిస్థాన్ సమాచార, ప్రసార శాఖ మంత్రి అత్తావుల్లా తరార్‌కు చెందిన ఎక్స్ (గతంలో ట్విట్టర్) ఖాతాను భారత్ లో నిలిపివేశారు. తరార్ ప్రొఫైల్‌ను భారత్‌లో యాక్సెస్ చేయడానికి ప్రయత్నించినప్పుడు, "చట్టపరమైన అభ్యర్థన మేరకు ఏ%ఝుతీఝుతీూఖబశ్రీశ్రీఖష్ట్ర% ఖాతా భారతదేశంలో నిలిపివేయబడింది" అనే సందేశం కనిపిస్తోంది.రానున్న 36 గంటల్లో భారత్ తమపై సైనిక చర్యకు పాల్పడే అవకాశం ఉందని, దీనికి సంబంధించి తమ వద్ద కచ్చితమైన నిఘా సమాచారం ఉందని తరార్ ఆరోపణలు చేసిన కొద్ది రోజులకే ఈ పరిణామం చోటుచేసుకోవడం గమనార్హం. అంతేకాకుండా, భారత్ తీర్పు చెప్పే న్యాయమూర్తిగా, విచారించే జ్యూరీగా, శిక్ష విధించే అధికారిగా వ్యవహరిస్తోందంటూ ఆయన తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఇటీవల కాలంలో పాకిస్థాన్ మంత్రుల సోషల్ మీడియా ఖాతాలను భారత్ బ్లాక్ చేస్తోంది. కొద్ది రోజుల క్రితమే పాక్ రక్షణ మంత్రి ఖ్వాజా ఆసిఫ్ ఎక్స్ ఖాతాను కూడా భారత్‌లో నిలిపివేశారు. అమెరికా, పాశ్చాత్య దేశాల ఒత్తిడి మేరకు గతంలో తమ దేశం ఉగ్రవాద గ్రూపులకు శిక్షణ ఇచ్చిందని, అది ఒక పొరపాటు అని ఆసిఫ్ ఒక ఇంటర్వ్యూలో అంగీకరించినట్లు వార్తలు వచ్చిన నేపథ్యంలో ఆయన ఖాతాను బ్లాక్ చేశారు. పహల్గామ్ దాడి తర్వాత రెచ్చగొట్టే, తప్పుదోవ పట్టించే కంటెంట్‌ను వ్యాప్తి చేస్తున్నాయనే ఆరోపణలపై 16 పాకిస్థానీ యూట్యూబ్ ఛానెళ్లను కూడా భారత్ నిషేధించింది. ఈ ఛానెళ్లకు మొత్తంగా 6.3 కోట్లకు పైగా సబ్‌స్క్రైబర్లు ఉన్నట్లు తెలిసింది.

## పహల్గామ్ దాడి.. ఉగ్రవాదంపై మోదీ మరోసారి కీలక వ్యాఖ్యలు

ఉగ్రవాదం, దానికి మద్దతునిస్తున్న శక్తులపై అత్యంత కఠినమైన, నిర?యాత్మక చర్యలు తీసుకోవడానికి భారత్ సంపూర?ంగా కట్టుబడి ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పునరుద్ఘాటించారు. ఉగ్రవాదం మానవాళికి పెను ముప్పు అని అభివర?ంచారు. భారత పర్యటనలో ఉన్న అంగోలా అధ్యక్షుడు జువా లోరెన్సోతో ఢిల్లీలో జరిగిన ద్వైపాక్షిక చర్చల అనంతరం ఏర్పాటు చేసిన సంయుక్త మీడియా సమావేశంలో ప్రధాని మోదీ ఈ ప్రకటన చేశారు. ఇటీవల జమ్ముకశ్మీర్‌లోని పహల్గామ్‌లో జరిగిన ఉగ్రదాడి ఘటనను ప్రధాని ఈ సందర‌రేగా ప్రస్తావించారు. సరిహద్దు ఉగ్రవాదంపై భారత్ చేస్తున్న పోరాటానికి అంగోలా ప్రభుత్వం మద్దతు ఇవ్వడం పట్ల మోదీ కృతజ్ఞతలు తెలిపారు. "ఉగ్రవాదం మానవాళికి అతిపెద్ద శత్రువు. దీనిని ఎదుర్కోవడానికి మేం సిద్ధంగా ఉన్నాం. ఉగ్రవాదులు, వారికి అండగా నిలిచే వారిపై కఠినమైన, నిర?యాత్మక చర్యలు తీసుకునేందుకు మేం పూర్తిగా కట్టుబడి ఉన్నాం" అని ప్రధాని మోదీ స్పష్టం చేశారు. భారత్, అంగోలా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు, అంతర్జాతీయ అంశాలపై ఇరువురు నేతలు చర్చలు జరిపారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో ఇరు దేశాల మధ్య సహకారాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని నిర?యించినట్లు వెల్లడించారు.

## యూపీలో దారుణం.. పెళ్లికి కొన్ని రోజుల ముందు యువతిపై యాసిడ్ దాడి!

ఉత్తరప్రదేశ్‌లో దారుణం జరిగింది. తాను ప్రేమించిన అమ్మాయికి వేరే వ్యక్తితో పెళ్లి నిశ్చయం కావడం జీరి?ంచుకోలేకపోయాడో వ్యక్తి. పెళ్లికి కొన్ని రోజుల ముందు ఆమెపై యాసిడ్ దాడికి పాల్పడ్డాడు. 25 ఏళ్ల రీమా (పేరు మార్చబడింది) బ్యాంకు నుంచి ఇంటికి వెళుతుండగా, బైక్ పై వచ్చిన ఇద్దరు వ్యక్తులు ఆమెను ఆపారు. "నువ్వు నాకు దక్కకుంటే.. ఇంకెవ్వరికీ దక్కకూడదు" అని ఆ వ్యక్తులలో ఒకరు ఆమెపై యాసిడ్ పోశారు. ఉత్తరప్రదేశ్‌లోని మౌ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. రీమాను ప్రేమించిన నిందితుడు రామ్ జనమ్ సింగ్ పటేల్.. ఆమె వివాహం మరో వ్యక్తితో ఖాయం కావడాన్ని తట్టుకోలేకపోయాడు. గురువారం ఆమె బ్యాంకు నుంచి ఇంటికి తిరిగి వస్తుండగా, ఆమెపై యాసిడ్ పోశాడు. దాంతో ఆమె ముఖం, భుజం, మెడపై తీవ్ర గాయాలయ్యాయి. ప్రస్తుతం 60 శాతం కాలిన గాయాలతో ఆమె అజంగఢ్‌లోని గ్లోబల్ హాస్పిటల్‌లో చికిత్స పొందుతోంది. రీమాకు మే 27న పెళ్లి కావాల్సి ఉంది. ఆ వివాహాన్ని ఆపే ఉద్దేశంతో అతను ఈ ఘాతుకానికి పాల్పడ్డాడు. దాంతో బాధితురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు రామ్ జనమ్ సింగ్ పటేల్‌తో పాటు మరో ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు. అలాగే ఈ సంఘటనలో ఉపయోగించిన బైక్‌ను స్వాధీనం చేసుకున్నారు. రీమాపై యాసిడ్ దాడి చేసి, గాయపరచడం ద్వారా పెళ్లి ఆపాలని చూసినట్లు నిందితుడు పోలీసులకు తెలిపాడు. ఇందులో భాగంగా ఆమె వీపుపై యాసిడ్ పోయాలని అనుకున్నానని అతను పోలీసులకు చెప్పాడు. కాగా, గత నెలలో ఉత్తరప్రదేశ్‌లోని షాజహాన్‌పూర్ జిల్లాలో ఒక వ్యక్తి తన భార్యపై అనుమానంతో ఆమెతో పాటు ఇద్దరు కుమార్తెలపై యాసిడ్ పోసిన ఘటనను మరువకముందే ఇప్పుడు ఈ ఘటన చోటు చేసుకుంది.

## నౌక, జలాంతర్గామి, హెలికాప్టర్ చిత్రాన్ని షేర్ చేసిన ఇండియన్ నేవీ

భారత నౌకాదళం తమ సత్తాకు నిదర్శనంగా నిలిచే ఒక చిత్రాన్ని 'ఎక్స్' వేదికగా పంచుకుంది. సముద్ర గస్తీలో ఉన్న కీలక యుద్ధ నౌక, జలాంతర్గామి, తేలికపాటి హెలికాప్టర్‌తో కూడిన ఈ ఫొటో ప్రస్తుతం ఆన్‌లైన్‌లో విస్తృతంగా ప్రచారమవుతోంది. ఈ ఫొటోలో ఐఎన్‌ఎస్ కోల్‌కతా అనే విధ్వంసక నౌక, స్కార్పీన్ శ్రేణికి చెందిన జలాంతర్గామి, ధ్రువ్ అడ్వాన్స్‌డ్ లైట్ హెలికాప్టర్ (ఏఎల్ హెచ్) తమ విధుల్లో నిమగ్నమై ఉండటాన్ని చూడవచ్చు. "భారత నేవీ త్రిశూల శక్తి.. సముద్రం పైన.. కింద.. అలల మీదుగా" అని అర్థం వచ్చేలా ఆ ఫొటోకు శీర్షిక ఇచ్చింది. 'ఎనీ టైమ్ ఎనీ వేర్ ఎనీ హౌ' అనే క్యాప్షన్‌ను జత చేసింది. ఇది సముద్ర జలాల్లో నిరంతరాయంగా, ఎలాంటి పరిస్థితుల్లోనైనా కార్యకలాపాలు నిర్వహించగల తమ సామర్థ్యాన్ని సూచిస్తోంది. ఇటీవల కశ్మీర్‌లోని పహల్గామ్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రవాద దాడి నేపథ్యంలో, పాకిస్థాన్‌తో మరోసారి ఉద్రిక్తతలు నెలకొన్న తరుణంలో నౌకాదళం ఈ చిత్రాన్ని పంచుకోవడం ప్రాధాన్యతను సంతరించుకుంది. అయితే, ఫోటోలో కనిపిస్తున్న ధ్రువ్ ఏఎల్ హెచ్ హెలికాప్టర్ల కార్యకలాపాలను కొన్ని నెలల క్రితం తాత్కాలికంగా నిలిపివేశారు. కొన్ని నెలల క్రితం నిలిపివేసిన ఆధునాతన తేలికపాటి హెలికాప్టర్ ధ్రువ్ కార్యకలాపాలను పునరుద్ధరించేందుకు ఇటీవల ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. ఆర్మీ ఎయిర్ ఫోర్స్‌లో వాటికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చినప్పటికీ నౌకాదళంలో ఉన్న ఈ హెలికాప్టర్లకు మాత్రం అనుమతి ఇవ్వలేదని సమాచారం. స్కార్పీన్ తరగతి జలాంతర్గాములు, ఫ్రాన్స్ సహకారంతో నిర్మితమై, అత్యాధునిక స్టెల్త్ పరిజ్ఞానాన్ని కలిగి ఉన్నాయి. ఇవి శత్రు యుద్ధనౌకలు, జలాంతర్గాములను గుర్తించి దాడి చేయడం, నిఘా సమాచారాన్ని సేకరించడం, సముద్ర గరరేలో వ్యూహాత్మకంగా మైన్‌లను అమర్చడం వంటి క్లిష్టమైన కార్యకలాపాలను సమర్థవంతంగా నిర్వహించగలవు. భారత్ నౌకాదళంలో ఐఎన్‌ఎస్ కోల్‌కతా ప్రధాన డిస్ట్రాయర్. ఇది భారత నౌకాదళానికి చెందిన శక్తివంతమైన యుద్ధ నౌకల్లో ఒకటి.

## సీఎం రేవంత్ 42సార్లు ఢిల్లీ వెళ్లి చేసిందేంటి?: హరీశ్‌రావు

**'ఎక్స్' వేదికగా సీఎం రేవంత్‌పై హరీశ్‌రావు విమర్శలు**

**కేంద్రం ఉపాధి పనిదినాల్లో రాష్ట్ర కోటాను సగానికిపైగా తగ్గించిందని ఆగ్రహం**

**ముఖ్యమంత్రి 42 సార్లు ఢిల్లీకి వెళ్లిన ప్రయోజనం లేదని మండిపాటు**

**విషయం తెలిసినా రాష్ట్రంలోని కాంగ్రెస్, బీజేపీ ఎంపీలు మౌనంగా ఉన్నారంటూ ఫైర్**

సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్‌ఎస్ నేత, మాజీ మంత్రి హరీశ్‌రావు మరోసారి తీవ్ర విమర్శలు చేశారు. కేంద్రం ఉపాధి పనిదినాల్లో రాష్ట్ర కోటాను సగానికిపైగా తగ్గించిందని, ముఖ్యమంత్రి 42 సార్లు ఢిల్లీకి వెళ్లి చేసిందేంటి అని హరీశ్‌రావు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా విమర్శించారు. "2024-25లో తెలంగాణకు %వీ+చీ=జు+టా% పనిదినాలను 12.22 కోట్ల నుంచి 6.5 కోట్లకు కేంద్ర ప్రభుత్వం సగానికి తగ్గించింది. ముఖ్యమంత్రి ఢిల్లీకి 42 సార్లు వెళ్లినా ఉపాధి హామీ పనిదినాలు సగానికి తగ్గాయి. విషయం తెలిసినా రాష్ట్రంలోని 8 మంది కాంగ్రెస్ ఎంపీలతో పాటు 8 మంది బీజేపీ ఎంపీలు మౌనంగా ఉన్నారు. ఉపాధి హామీ కూలీల వేతనాలు 4 నెలలుగా పెండింగ్‌లో ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటం, కేంద్ర ప్రభుత్వం సవతి తల్లి వైఖరిని ప్రదర్శిస్తున్న తీరు స్పష్టంగా కనిపిస్తోంది. వెంటనే కేంద్ర ప్రభుత్వం ఉపాధి పనిదినాలను పెంచాలని, బకాయిలను చెల్లించాలని మేము డిమాండ్ చేస్తున్నాం" అని హరీశ్‌రావు ట్వీట్ చేశారు.

printed and published by M.Mahesh babu on behaly of m/s mahesh publications # 13-36A, Nelliveedhi, Nandyal District, Nadyal printed at sai Aishwayam Apartment, Near Bharatha Matha Temple B-Block, Flat no 105, Tekke, Nandyal (Dist) AP pin-code 518501 EDITOR; Mahesh Babu RNI No: APTEL/2012/46499
GST No.37ACDFM5465G1Z1 Phone No 9849499960,9059696959 Email id: pallevelugunews9@gmail.com